VISALAANDHRA Phone 376

ఉదయం

** Regd No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 16, సంచిక 218] విజయవాడ 31—10—1966 సోమవారం [6 పేజీలు 10 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు. 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

వియత్నాంలో అమెరికా విమానాలకు పైలట్ల కొరత

వాషింగ్టన్, అక్టోబరు 31

వియత్నాంలో అమెరికా విమానాలకు పైలట్ల కొరత తీవ్రంగా ఏర్పడింది.

తగినంత మంది పైలట్లుంటే ఉత్తర వియత్నాం మీద యింకా పెద్ద పెట్టున విమాన దాడులు జరపగలిగే వాళ్ళమని అమెరికన్ అధికారులంటున్నారు.

ఆంధ్ర దేశంలో రైళ్ల రాకపోకలు బంద్

ఎక్కడి కక్కడే బళ్ళన్నీ ప్రదర్శకులచే నిలిపివేత

వాల్తేరు వైపు బళ్లన్నీ అధికారులచే రద్దు

విజయవాడ, అక్టోబరు 30

ఆంధ్రరాష్ట్ర సాధనకు 9152 లో అమరజీవి పొట్టి శ్రీరాములు నిరాహారదీక్ష జూనిన నాటి పరిస్థితిపంటిదే తిరిగి నేడు ఆంధ్రదేశంలో ఏర్పడింది. "విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు" అనే నినాదంతో సాగుతున్న బ్రహ్మాండమైన ఉద్యమానికి విద్యార్థులు నాయకత్వం వహిస్తున్నారు. 16 రోజులుగా నిరాహారదీక్ష సాగిస్తున్న శ్రీ అమృతరావు పరిస్థితి రోజురోజుకి ఆందోళనకరంగా పరిణమిస్తున్నది.

ఆంధ్రదేశంలో రైలుబళ్ళు ఎక్కడివక్కడే ఆగిపోతున్నట్టు తాజావార్తలు తెలుపుతున్నాయి. 'ఆంధ్రుల హక్కు'ను కేంద్రప్రభుత్వం అంగీకరించేంత వరకు రైలుబళ్ళను కదలనిచ్చేదిలేదని నిరవధిక సమ్మె సాగిస్తున్న విద్యార్థులు ఎక్కడికక్కడ కంకణధారులౌతున్నారు.

హైదరాబాద్ - విజయవాడలమధ్య రైళ్ళ రాకపోకలకు ప్రదర్శనలు అనేకచోట్ల అవరోధాలు కల్పించారని హైదరాబాద్‌లో ఒక రైల్వే అధికారి ప్రకటించారు.

తునిపట్ట నిన్న మధ్యాహ్నం నుంచి హైదరాబాద్ - పూరి ఎక్స్‌ప్రెస్‌బండి నిలిపివేయబడింది.

మద్రాసు-బొంబాయి బయలుదేరవలసిన రైలుబళ్లను, హైదరాబాద్‌నుంచి కలకత్తా వెళ్లే రైలుబళ్లను రైల్వే అధికారులు రద్దుచేస్తూ ప్రకటించారు. విజయవాడ నుంచి కలకత్తా వైపుకు వెళ్లే రైళ్లన్నింటిని అధికారులు రద్దుచేశారు.

మద్రాసునుంచి ఢిల్లీవెళ్లే జి. టి. నిరాహారీపట్నంపూర్, పూరి, సికింద్రాబాద్‌ల మీదుగా నడుస్తుంది.

వెల వెల బోతున్న విజయవాడ స్టేషన్

రోజూ వచ్చే పోయే రైళ్ళతో కిట కిట లాడుతుండే విజయవాడ రైలుస్టేషన్ నేడు వెల వెల బోతున్నది. రావలసిన రైళ్లు అనేకం ఈ వేళ ఇక్కడకు చేరలేదు.

మద్రాసు-కలకత్తా మెయిల్ తెలిసినంది అయిదు గంటలు ఆలస్యంగా ఇక్కడకు చేరింది. ఈ రైలును కాజీపేట మీదుగా మళ్ళించారు.

విశాఖపట్నానికి, ఏడు మైళ్ళ దూరంలో, గోపాలపట్నం జంక్షన్ వద్ద హౌరా మద్రాసు మెయిల్‌ను ఆపివేశారు. అలాగే యెలమంచిలి వద్ద మద్రాసు హౌరా మెయిల్‌ను ఆపివేశారు.

ఈ మెయిల్‌ను యెలమంచిలివద్ద మూడు గంటలపాటు ఆపి తర్వాత అనకాపల్లికి ప్రయాణం చేయడానికి అనుమతి నిచ్చారు.

విశాఖపట్నానికి మధ్యాహ్నం 1.25 గం॥ లకు రావలసిన యీ బండి సాయంత్రం 6 గంటల వరకూ రాలేదు. 11 గంటల తర్వాత విశాఖపట్నం స్టేషన్‌కు ఒక్క రైలు బండి గూడా రాలేదని తెలుస్తున్నది.

విశాఖపట్నం డివిజన్‌లో రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలిగింపని, నేటి రాత్రి అధికారులు ప్రకటించారు.

గోపాలపట్నంవద్ద విద్యార్థులు ఈ రోజు 11.50 గంటలనుండి రైలుమార్గంపై అనేక వేల మంది కళాశాల విద్యార్థులు బైఠాయింపు జరిపారు.

కొత్తపాలెము వద్ద విద్యార్థులు, ఇంజిపోస్ సామాగ్రి, రైస్‌స్టేయర్స్ సాధనాలను నష్టపరచారని ఆరోపించారు. గోపాలపట్నం వద్ద కాలిన అద్దాలమీదా జనంగొట్టారని ఆరోపిస్తున్నారు.

సింహాచలంవద్ద ఒక గూడ్సుబండికి వున్న 10 వాగన్లు హోస్ పైపులతెంచివేశారని గూడా అధికారులు అంటున్నారు. ఇంకా అనేక రైలుబండ్లు పట్టపగలాంతాలలో అగిపోయాయని అధికారులు చెబుతున్నారు.

భీమవరంలో సర్కార్ ఎక్స్‌ప్రెస్ నిలిపివేత

భీమవరంలో 2 వేలమంది విద్యార్థులు యీ రోజు సాయంత్రం సర్కార్ ఎక్స్‌ప్రెస్‌ను 4½ గంటల నుండి 7½ గంటలవరకు ఆపు చేశారు.

వందలాది విద్యార్థులు భీమవరం చుట్టుపట్ల 15 మైళ్ళవరకు సైకిళ్ళమీద ఊరేగింపుగా వెళ్ళి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణ విషయంలో ఆంధ్రకు జరుగుతున్న అన్యాయంగురించి గ్రామీణ ప్రజలకు వివరిస్తున్నారు.

రాజమండ్రిలో సాయంత్రము పూరి - హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌ను వేయిమంది విద్యార్థులు స్టేషన్ సమీపంలో నిలిపివేశారని తెలుస్తూంది 150నిముషాలపాటు విద్యార్థులు బండిని కదలనీయలేదు.

విజయనగరంలో విద్యాలయా లన్నింటిలోనూ సమ్మె జరిగింది. మూడువేల మందితో పెద్ద ప్రదర్శన జరిగింది.

పరంగల్‌లో యిద్దరు విద్యార్థినులతోసహా మొత్తం 8 మంది కాకతీయ వైద్యకళాశాల విద్యార్థులు 43 గంటల నిరాహారదీక్ష ప్రారంభించారు. రేపు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులుకూడా దీక్ష ప్రారంభిస్తారు.

సింహాచలం వద్ద కలకత్తా మెయిల్ ఆపివేత

కలకత్తా నుండి మద్రాసు వెళుతున్న మెయిల్‌ను సింహాచలం వద్ద విద్యార్థులు నేటి ఉదయంవరకు ఆపివేశారు. విద్యార్థులతోపాటు ఇతరులు అనేకమందికూడా రైలు కట్టపై బైఠాయింపు జరిపారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసే వరకు తాము ఒక్క రైలును కూడా కదలనీయబోమని ప్రదర్శనలు కంకణదారులై వున్నారు.

కర్నూలుపట్ట రైళ్లనిలిపివేత

కర్నూలులో నిరవధిక సమ్మె చేస్తున్న కాలేజీ, హైస్కూలు విద్యార్థులు బెంగుళూరు సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌ను మూడుగంటలకు పైగాను, కర్నూల్ సికింద్రాబాద్ పాసింజరును నాలుగుగంటలకుపైగానూ నిలిపివేశారు.

రైళ్ళు రద్దు

మద్రాసు నుంచి నేడు బయలుదేరవలసిన మద్రాసు హౌరా జనతా ఎక్స్‌ప్రెస్, మద్రాసు హౌరా ఎక్స్‌ప్రెస్‌ను రైల్వే అధికారులు నేడు రద్దు చేశారు.

పాలకొల్లు గోపాలపట్నంవద్ద ప్రదర్శనలు రైలుబండ్లను నిలిపివేస్తున్నయన ఈ వర్తమానం సరియైనదేనని హౌరా వివరిస్తున్నది.

రాత్రి కళాశాలలో విజయవాడ సమ్మె

నేటి సాయంత్రం ప్రభుత్వ రాత్రి కళాశాలలో చదువుకున్న విద్యార్థులు సుమారు

(మిగతా 5 వ పేజీలో)



విజయవాడలో సమ్మె చేసిన విద్యార్థుల ప్రదర్శన

'ఢిల్లీలోని ఆంధ్ర మంత్రులు తక్షణంరాజీనామా చేయాలి'

విశాఖజిల్లా మహిళా సంస్థల అభ్యర్థన

విశాఖపట్నం, అక్టోబరు 30

కేంద్ర ప్రభుత్వంలోని ఆంధ్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు తమ పదవులకు వెంటనే రాజీనామా యివ్వాలని విశాఖపట్నం జిల్లాకు చెందిన 8 మహిళాసంస్థలు నేడు విజ్ఞప్తి చేశాయి.

కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు అనేకవిధాలఅన్యాయం చేస్తున్నదని ఆ మహిళాసంస్థలు [illegible] సభలో తీర్మానించాయి.

అనంతపురం అఖిలపక్షసభ తీర్మానం

కేంద్ర ప్రభుత్వంలోని ఆంధ్ర మంత్రులంతా విశాఖ ఉక్కుఫ్యాక్టరీసమస్యపై తక్షణం రాజీనామా ఇవ్వాలని అనంతపురంలో జరిగిన అఖిల ప్రతిపక్ష సభ తీర్మానించింది.

"ఢిల్లీ విస్పష్ట ప్రకటన చేస్తేనే నా దీక్షా విరమణ" : శ్రీ అమృతరావు స్పష్టీకరణ

విశాఖపట్నం, అక్టోబరు 30

కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కుఫ్యాక్టరీ సమస్యపై ఉప సంఘాన్ని నియమించినదృష్ట్యా నిరాహారదీక్షను విరమించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చేసిన విజ్ఞప్తికి శ్రీ అమృతరావు నేడు సమాధానం యిస్తూ కేంద్ర మంత్రివర్గ ఉప సంఘం విశాఖలోనే ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పుతామని నిర్వివాదంగా ప్రకటిస్తేనే నిరాహారదీక్ష విరమిస్తామని తెలియజేశారు.

"విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని 1963 లోను, 1965 లోను నిర్వివాదమైన సిఫారసులు జరిగాయి. అందుచేత కేంద్రప్రభుత్వం వేరే ఉప సంఘం నియమించవలసిన అవసరం యప్పుడు ఎంతమాత్రంలేదు విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుచేస్తామని ప్రకటన యిస్తేనే అమృతరావు దీక్షాశిబిరాన్ని రక్షించగలము లేకపోతే పరిస్థితి కుదుటపడదు" అని విశాఖలో ఏర్పడిన అఖిలపక్ష కార్యాచరణ సమితి నేడు ప్రధాని ఇందిరకు తంతి పంపారు.

శ్రీ అమృతరావు నిరాహారదీక్షకు 15 రోజులుగా సాగుతున్నది. ఆయన ఆరోగ్యం మరింత క్షీణిస్తున్నది. ఆయనకు సానుభూతిగా నిన్న నిరాహార దీక్ష ప్రారంభించిన యిద్దరు విద్యార్థులు దీక్షకు విరమణ చేశారు. వారిస్థానే ఇద్దరు నిరాహార దీక్ష ప్రారంభించారు. ఇంకా ఇద్దరు రెడీగా వున్నారు. మిగతావారు ఒకరోజు నిరాహార దీక్ష జరుపుతారు. కేంద్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని యేర్పాటుచేసినదృష్ట్యా, దీక్షను విరమించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ అమృతరావును 20 న తంతివార్తాను. శ్రీ అమృతరావు వెంటనే ఈ క్రింది విధంగా తిరిగి తంతినిచ్చారు.

"నా ఆరోగ్యం పట్ల మీరు ఆందోళన

(మిగతా 5 వ పేజీలో)

భీమవరంలో 5 గురు విద్యార్థుల నిరశనదీక్ష

భీమవరం, అక్టోబరు 30

విశాఖలో ఉక్కు కర్మాగారం సాధన కై శ్రీ అమృతరావు నిరాహారదీక్షకు సానుభూతిగా పశ్చిమ గోదావరిజిల్లా భీమవరం తాలూకా అభీసుముందు నేటి ఉదయం ఐదుగురువిద్యార్థులునిరాహారదీక్షప్రారంభించారు.

నిరాహారవ్రతస్థులు శ్రీయుతులు పి. దేవరాజు, డి. వి. రామారావు, జి. నారాయణరావు, డి. భాస్కరరావు, యం. రామారావు ఉన్నారు. వీరితోపాటు మరో యిద్దరు ఉన్నారు. వీరికోసం మరో యిద్దరు సిద్ధంగా ఉన్నారు.

ఈ సందర్భంలో ఉదయం 5 వందల మంది విద్యార్థులు ఊరేగింపు జరిపారు. రేపు పట్టణంలో పూర్తి హర్తాళ్‌కు సన్నాహాలు జరుగుతున్నాయి.

పట్టణ కాంగ్రెసు కమిటీ, పట్టణంలోని వివిధ ప్రజాసంస్థలు, మున్సిపల్ కౌన్సిల్ భారత ప్రధానికి, హోంమంత్రికి, ముఖ్యమంత్రికి తమకు పంపుమా విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించాలని డిమాండ్ చేశారు.

పట్టణంలో హర్తాళ్‌ను జయప్రదం చేయడానికి వర్తకులతోసహా సమ్మెలూ తమ సంసిద్ధతను ప్రకటించారు.

గుంటూర్లో రైళ్లనిలుపుదల

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, అక్టోబరు 30

విశాఖలో ఉక్కుఫ్యాక్టరీని నిర్మించాలని డిమాండుచేస్తూ, అమృతరావు నిరాహారదీక్షను బలపరుస్తూ 15 వందల మందికిపైగా విద్యార్థులు నేటి ఉదయం 10 గంటల ప్రాంతంలో గుంటూరు రైల్వేస్టేషన్ బుకింగ్ సిగ్నల్‌వద్ద రైళ్ళను నిలిపివేశారు.

గుంతకల్ పాసింజరు బండిని రెండు గంటలపాటు నిలిపిన పిమ్మట 150 మందికి పైగా సాయుధ పోలీసులు రంగంలోకి వచ్చి రైలును రైల్వేస్టేషనుకు తీసుకు వచ్చారు.

విద్యార్థి ప్రదర్శకులు రైలు బోగీలపైనా, ఇంజను పైనా ఎక్కి విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించాలనీ, ఉక్కు ఫ్యాక్టరీని నాశనంలేని రాష్ట్ర ప్రభుత్వం రాజీనామా యివ్వాలని నినాదాలు చేశారు.

శ్రీ అమృతరావు నిరాహారదీక్షను బలపరుస్తూ గుంటూరు శ్రీ పొట్టి శ్రీరాములు నగరలో నిన్న జరిగిన సభలో శ్రీ కడలి వెంకటకృష్ణమూర్తి అధ్యక్షతన సాగిస్తున్నారు. [illegible] శ్రీ శేషయ్య, అనే అమర [illegible] చేయాలని [illegible] చేస్తున్నారు.

కాపలా విద్యార్థి హర్తాళ్‌కు

నూజివీడు, అక్టోబరు 30

ఉక్కుఫ్యాక్టరీ సాధనకై నూజివీడు కాలేజీ విద్యార్థులు నిన్నటినుంచి నిరవధిక సమ్మెను ప్రారంభించారు. పట్టణంలో హర్తాళ్ జరపాలని నిర్ణయించారు. నిరాహారదీక్ష కార్యక్రమాన్నికూడా విద్యార్థులు చేపట్టబోతున్నారు.

నిన్న సమ్మె చేసిన విద్యార్థులంతా పెద్ద ఊరేగింపు జరిపారు. వారు ఆర్. డి. వో. కార్యాలయానికి వెళ్ళి, వినతిపత్రం సమర్పించారు.

రైళ్ళరాకపోకలు రద్దు

రైల్వే అధికారుల ప్రకటన

కలకత్తా, అక్టోబరు 30

విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనా డోలనా సందర్భంగా ఆంధ్రలోని విద్యార్థులు పలు ప్రాంతాలలో అక్కడ కక్కడ రైళ్ళను ఆపివేస్తున్నారని, పరిస్థితి ఇంతలో అదుపులోకి వచ్చే సూచనలు కన్పడటం లేదని తెల్పుతూ, కొన్ని రైల్వే ప్రయాణాలను రద్దు జేస్తూ నైరుతి రైల్వే పండలధికారులు నేడొక్కడ ఒక ప్రకటన చేశారు.

43 అప్ పూరి-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణాన్ని నిన్న, 43 అప్ పూరి-హైదరాబాద్ పాసింజర్ ప్రయాణాన్ని నేడు అధికారులు రద్దుచేశారు.

రైల్వే అధికారులు నేటి ఉదయం ఇక్కడ విడుదలచేసిన ప్రకటనలో నిన్న విద్యార్థి ప్రదర్శనల సందర్భంగా ఒక రైల్వే కోచ్ అటెండెంట్ గాయపడ్డాడని పేర్కొన్నారు. వాల్తేరు సమీపంలోని కొత్తపాలెం, గోపాలపట్నం స్టేషన్లలో సిగ్నల్ సామాగ్రి, ఇంజిపోసు తిగెలను ప్రదర్శనలు ధ్వంసం చేశారని ఆరోపించారు. మద్రాసు నుంచి హౌరా వెళ్ళుతున్న మెయిల్ బండిని సాయంత్రం 1 గంట దాకా అనకాపల్లిలోనే ఆపివేశారని, బోగీల గ్లాసు అద్దాలను పగులగొట్టారని ఆ ప్రకటనలో ఆరోపించారు.

శుక్రవారంనాడు హౌరా నుండి బయలు దేరిన హౌరా - మద్రాస్ మెయిలును ఇంకా గోపాలపట్నంలోనే ఆపివేసి వుంచారని అధికారులు ప్రకటించారు.

3 అప్ ఎగ్మోరు మెయిలు 37 అప్‌మదురా ఎక్స్‌ప్రెస్, 89 అప్ మద్రాసు ఎక్స్‌ప్రెస్

(మిగతా 2 వ పేజీలో)

హైదరాబాద్‌లో పెద్ద సంచలనం కల్గించిన మక్దుం దీక్ష

(విశాలాంధ్ర విలేఖరి)

హైదరాబాదు, అక్టోబరు 30

జంట నగరాలలో బియ్యం ధరను 69 పైసలకు తగ్గించాలని కోరుతూ నాలుగు రోజులుగా నిరాహారదీక్ష సాగిస్తున్న కమ్యూనిస్టు నాయకులు, సుప్రసిద్ధ ఉర్దూ కవి శ్రీ మక్దుం మొహిద్దీన్‌ను నేటి మధ్యాహ్నం 1 గంటకు సుప్రసిద్ధ వైద్యులు డాక్టరు ఎస్.ఎ. మన్నన్ పరీక్ష చేశారు. శ్రీ మక్దుంకు చలి గాలి తగలకుండా చూడాలని, ఆయన ఎక్కువగా నిద్రపోవాలని డాక్టరు ఆదేశించారు.

నిరాహారదీక్ష సాగిస్తున్న తమ నాయకులు శ్రీ మక్దుంను అభినందించడానికి నేడు మంత్రి చేసిన ప్రకటనను ఆయన విమర్శించినవారు కార్మికులు, ప్రాగటూర్స్ కార్మికులు హైకోర్టు ప్రెస్ కార్మికులు, పి. డబ్ల్యు. డి వర్క్‌షాపు పనివారు ఊరేగింపుగా వచ్చారు.

ఎయిడెడ్ ప్రయివేట్ పాఠశాలల అధ్యాపకుల గిల్డు అధ్యక్షులు శ్రీ కె. వి. సింగ్ కూడా యీ రోజు శ్రీ మక్దుంను పరామర్శించారు. ఆయనను పూలమాలవేసి, ఆయన ఆధ్యాత్మికతను తమ సంతోషం తెలిపారు.

శ్రీ పి. హెచ్. లక్ష్మయ్య కూడా ఆయనను కలుసుకున్నారు.

కూకట్‌పల్లి డిపో డ్రైవర్లు యీ రోజు ఉదయం పూరేగింపు జరిపారు

డి. టి. ఆర్. మిల్స్ కార్మికులు సభ జరిపి, కార్మికవర్గ ప్రయోజనాలను రక్షిస్తున్న శ్రీ మక్దుంను అభినందిస్తూ తీర్మానించారు. ఈ సభలో శ్రీయుతులు ఎస్. సాంబమూర్తి, ఆర్. ఎస్. ఎస్. ఎల్లయ్య అమ్లోకాండు ప్రసంగించారు.

పార్లమెంటు సభ్యులు, బారిస్టర్ అక్బర్ అలీఖాన్ పన్నాలాల్ పాత్లైన, శాసన సభ్యులు శ్రీ పి. రామచంద్రారెడ్డి, శాసన మండలి సభ్యులు శ్రీ అహ్మదుల్లా ముద్రీ, శ్రీ అబు యూసఫ్ నేటి ఉదయాన శ్రీ మక్దుం వద్దకువచ్చి పరామర్శించారు.

అక్టోబరు 31 వ తేదీ సాయంత్రం 6 గంటలకు శ్రీ మక్దుం నిరాహారదీక్ష సాగిస్తున్న ప్రాంతం సమీపంలో సచివాలయానికి ఎదురుగా బ్రహ్మాండమైన ఐక్యసభ జరపాలని, సభకు ముందు ఊరేగింపు జరపాలని, జంటనగరాల ప్రేడియూనియన్స్ సమన్వయకమిటీ నిర్ణయించింది.

ఈ సభలో డాక్టర్ రాజబహదూర్‌గౌడ్, ఇంద్రవిజాల్‌పల్లి, ఎస్. సత్యనారాయణరెడ్డి, అమ్లోక్‌రావు, ఎస్. బాలరాజరావు, శాసన సభ్యులు సుల్తాన్ సలాహుద్దీన్ ఓవైసీ ప్రసంగిస్తారు.

రిజిస్ట్రేషన్ల సంఘం అధ్యక్షులు శ్రీ సలాహుద్దీన్ ఒవైసీ నేడొక ప్రకటన చేస్తూ, సోమవారంనాడు జరిగే బంద్ కార్మిక ప్రదర్శనలో రిజిస్ట్రేషన్ల పెద్దసంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తిచేశారు.

బియ్యం ధర తగ్గింపు సమస్యపై ముఖ్యమంత్రి కార్యదర్శి శ్రీ సుధాకరరెడ్డి నేడొక పత్రికా ప్రకటన చేశారు. శ్రీ. డి. యస్. రెడ్డికి వైస్ ఛాన్సలర్‌గా కొనసాగించాలనే డిమాండును విశ్వవిద్యాలయ స్వతంత్ర ప్రతిపత్తి సమస్యతో ముడిపెట్టి ముఖ్యమంత్రి పరిస్థితిని గందరగోళ పరుస్తున్నారని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘ నాయకులు నేటి రాత్రి ఒక ప్రకటన చేస్తూ సోమవారం కూడా సమ్మె కొనసాగుతుందని తెలిపారు.

ఖైరతాబాద్ లో సమ్మె చేసిన కార్మికులు, పోలీసులు, హైకోర్టు ప్రెస్ కార్మికులు, పి. డబ్ల్యు. డి వర్క్‌షాపు పనివారు ఊరేగింపుగా వచ్చారు.

ఖైరతాబాద్ లో సమ్మె చేసిన సమ్మెకు, ముతక బియ్యం ధర 74 పైసలు మాత్రమేనని, మార్చి 14 న దానిని 78 కి పెంచారని, తరువాత మే నెలలో తిరిగి దానిని 79 పైసలకు పెంచారని ఆయన వివరించారు.

ప్రభుత్వ షాపులలో మేలురకం బియ్యం ధరలు 72 పైసల నుంచి క్రమేణా 82 పైసలకు పెంచబడినవని కూడా సలాహుద్దీన్ తన ప్రకటనలో వివరించారు.

రేషనింగ్ అమలులోకి రాకపూర్వం, 1964 లో మేలురకబియ్యం ధర కిలో 1.43 పైసలు వుండేది. 1964 అక్టోబరులో బి. కృష్ణమాచార్ వ్యాపారులకు స్వార్థ ప్రయోజనాలు ఈ చేర్పు దానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసి బియ్యం ధరను అమాంతంగా 60 పైసలకు పెంచిందని, అటు తరువాత 1964 నవంబరులో దానిని 64 పైసలకు పెంచినదని ఆయన తన ప్రకటనలో వివరం చేశారు.

ప్రభుత్వం 1965 ఏప్రిల్‌లో బియ్యం ధరను 69 పైసలకు పెంచుమా ఉత్తర్వు జారీచేసిన సంగతిని కూడా ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

దీనిని బట్టి ప్రభుత్వం వ్యాపార వర్గాల ప్రయోజనాలను తీర్చడానికి పేద ప్రజల పొట్ట కొడుతున్నట్లు స్పష్టమవుతున్నదని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ వాస్తవ విషయాలను కప్పిపుచ్చి ముఖ్యమంత్రి ప్రకటన చేయడం శోచనీయమని ఆయన వివరించారు.

సైకిళ్ ఊరేగింపులు

మక్దుం నిరాహార లక్ష్యాలను జంటనగరాలలో ప్రజలకు వివరిస్తూ సైకిళ్ ఊరేగింపులు జరుపుతున్నారు.

గవర్నమెంట్ ప్రెస్ కార్మికులు ఒక వారంగానూ, ఆంధ్ర ఏట ప్రజాతంత్ర యువజన లీగ్ కార్యకర్తలు పదోక దరంగానూ ఈ ప్రచారం జరుపుతున్నారు. విద్యార్థియువజన కార్యకర్తలు పదోక దరంగా ఏర్పడి ప్రచారం చేస్తున్నారు.

ఈ మూడు సైకిళ్‌దళాలు ఊరేగింపులు జరిపి, శ్రీ మక్దుం నిరాహారదీక్ష జరుపుతున్న చోటికి వచ్చారు.

శ్రీ లచ్చన్న పరామర్శ

శ్రీ మక్దుంను నేడుపరామర్శించిన వారిలో స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ లచ్చన్న, శాసన మండలి సభ్యులు శ్రీ పి. శ్రీరామమూర్తి, శ్రీ కంచంపాటి సత్యనారాయణ, శ్రీ వత్తి శేషయ్య, ఆర్. టి. సి నాయకులు శ్రీ ఇ. పి. అబ్రహాం, శ్రీ జస్టిస్ ఆర్స్ మున్నగువారు కలరు.

కేరళ మార్క్సిస్టు కమ్యూనిస్టులలో తీవ్ర విభేదాలు

తిరువనంతపురం, అక్టోబరు 30

కేరళ మార్క్సిస్టు కమ్యూనిస్టు కమిటీసభ్యుడు త్రిచూర్ జిల్లాకమిటీ కార్యదర్శి శ్రీ అర్యన్ సంబూద్రి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికినైతం రాజీనామాచేసి మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీతో పూర్తిగా తెగతెంపులు చేసుకున్నారు

రాజీనామా సందర్భంగా శ్రీ అర్యన్ చేసిన పత్రికా ప్రకటనను కేరళలో పలు పత్రికలు ప్రకటించాయి

త్రిచూర్ జిల్లాలోని గురువాయూర్ నియోజకవర్గాన్ని ముస్లింలీగ్‌కు ఇవ్వవలేయాలని, రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీర్మానించడాన్ని త్రిచూర్ జిల్లా మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ తీవ్రంగా వ్యతిరేకించినప్పటికీ అర్యన్ తన ప్రకటనలో పేర్కొన్నట్లు కేరళ పత్రికలు ప్రకటించాయి

త్రిచూర్ జిల్లా పార్టీ తీర్మానాన్ని గౌరవించవలసిందిగా శ్రీ ఇ. యం. యస్. నంబూద్రిపాద్‌కు లేఖ వ్రాశానని, అయితే ఆయన జిల్లా పార్టీ గౌరవాన్ని బలిపెట్టయినా సరే ముస్లింలీగ్‌ను సంతృప్తి పరచేందుకు పూనుకున్నారని శ్రీ అర్యన్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

పార్టీ నాయకులు శ్రీ నంబూద్రిపాద్ తీసుకుంటున్న దర్యలు, చేస్తున్న ప్రకటనలు తనకు పేమాత్రం అంగీకారంగా లేవని, ఆ చర్యలు, ప్రకటనలు ఖండించవలసినవి తయారయ్యాయని, ఈ స్థితిలో యింకా అవాంఛనీయ పరిణామాలు సంభవించకముందు పార్టీలో తెగతెంపులు చేసుకోవడం మంచిదని భావించి ఈ నిర్ణయానికి వచ్చానని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

సోమవారం నాడుకూడా ఉస్మానియా విద్యార్థుల సమ్మె కొనసాగింపు

పోరాటాన్ని బలపరుస్తూ శ్రీ సుధాకరరెడ్డి ప్రకటన

హైదరాబాద్, అక్టోబరు 21

విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పాలనే డిమాండ్‌ను కూడా ఉస్మానియా విద్యార్థులు తమ కోర్కెలలో చేర్చి సమ్మె పోరాటాన్ని సాగిస్తున్నారని. ఉస్మానియా విద్యార్థులు విశ్వవిద్యాలయ స్వతంత్ర ప్రతిపత్తి రక్షణకు సాగిస్తున్న ఆందోళనా పోరాటాన్ని బలపరచవలసిందిగా ఆంధ్రప్రదేశ్ విద్యార్థి లందరికీ విజ్ఞప్తి చేస్తూ, ఆంధ్ర విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ సుధాకరరెడ్డి నేడొక పత్రికా ప్రకటన చేశారు. శ్రీ. డి. యస్. రెడ్డికి వైస్ ఛాన్సలర్‌గా కొనసాగించాలనే డిమాండును విశ్వవిద్యాలయ స్వతంత్ర ప్రతిపత్తి సమస్యతో ముడిపెట్టి ముఖ్యమంత్రి పరిస్థితిని గందరగోళ పరుస్తున్నారని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘ నాయకులు నేటి రాత్రి ఒక ప్రకటన చేస్తూ సోమవారం కూడా సమ్మె కొనసాగుతుందని తెలిపారు.

నవంబర్ చివరిలో రాష్ట్రగవర్నర్ల వార్షిక సభ

న్యూఢిల్లీ, అక్టోబరు 21

రాష్ట్ర గవర్నర్ల వార్షిక సమావేశ సమయం 30 వ తేదీనుండి డిసెంబరు ఒకటవ తేదీవరకు ఢిల్లీలోని రాష్ట్రపతి భవనంలో జరుగుతుంది. ఈ విషయాన్ని నేడిక్కడ అధికారికంగా ప్రకటించారు.

గుంటూరులో బావిలో పసిబిడ్డల శవాలు ప్రత్యక్షం

గృహచ్ఛిద్రాలపల్ల తల్లి బావిలో త్రోసినట్లు వార్త

గుంటూరు, అక్టోబరు 30

గుంటూరు అరండల్‌పేట కొంకోర్డులో నిన్న సాయంత్రం 3 సంవత్సరాల బాబును 8 సంవత్సరాల బాలిక బావిలో పడి మరణించారు.

శ్రీ మాజేటి కృష్ణమూర్తి ఇంటిలో గృహచ్ఛిద్రాల ఫలితంగా ఆయనభార్య తనయిద్దరు పిల్లలతోసహా బావిలో దూకింది. పిల్లలు అమెను బయటికితీశారని ఇక్కడ ప్రజలు చెప్పుకొంటున్నారు. కాని పోలీసులు మాత్రం తప్పిదంగా ప్రమాదవశాత్తు పిల్లలు బావిలో పడినట్లు చెప్పుతున్నారు. (ఎ. వి.)

నవంబర్ చివరిలో రాష్ట్రగవర్నర్ల వార్షికసభ

న్యూఢిల్లీ, అక్టోబరు 21

రాష్ట్ర గవర్నర్ల వార్షిక సమావేశ సమయం 30 వ తేదీనుండి డిసెంబరు ఒకటవ తేదీవరకు ఢిల్లీలోని రాష్ట్రపతి భవనంలో జరుగుతుంది. ఈ విషయాన్ని నేడిక్కడ అధికారికంగా ప్రకటించారు.

విశాలాంధ్ర

మహోజ్వల దీక్షను బలపరుస్తూ ప్రజావెల్లువ

అమృతరావుగారు ఆమరణ నిరాహార దీక్షబూని పదహారు రోజులు గడచిపోయాయి. ఆంధ్ర ప్రదేశ్ నలుమూలలా ప్రజావెల్లువ వ్యాపించింది. విశాఖఉక్కుఫ్యాక్టరీ సాధనకు, అమృతరావు ప్రాణ రక్షణకు దీక్ష బద్ధులైన విద్యార్థిలోకం అగ్రగామిగా ప్రతి పట్టణంలోనూ విజృంభించింది.

కేంద్ర ప్రభుత్వ వైఖరికి అసమ్మతిగానూ, అమృతరావు దీక్షను బలపరుస్తూ రాష్ట్రమంతటా ప్రదర్శనలు, సమ్మెలు, హర్తాళ్లు జరుగుతున్నాయి. కాలేజీలు హైస్కూళ్లు మూతపడ్డాయి. అనేక చోట్ల రైళ్లు నిలచిపోయాయి. ప్రజాందోళన తీవ్రరూపం ధరించింది.

1953 లో ఆంధ్రరాష్ట్రావతరణ కారకులు పూజ్యులు పొట్టిశ్రీరాములు ఆమరణ నిరాహారదీక్షబూనినపుడు తల్లడిల్లిపోయిన ఆంధ్ర ప్రజా హృదయాన్ని ప్రస్తుత ప్రజావెల్లువ గుర్తుకు తెస్తూంది. ఆస్మరణతో పాటు అనేక సలహాలు హితోపదేశాలు వినిపించుతున్నాయి.

కేంద్ర మంత్రివర్గం ఏర్పరచిన సబ్‌కమిటీ విశాఖ ఉక్కుఫ్యాక్టరీకి అనుకూలంగా నిర్ణయించుతుందని తామాశించుతున్నామనీ, నిరాహార దీక్షను విరమించవలసిందనీ ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గారు సలహా యిచ్చారు.

ఏ పనీ సకాలంలో చేసే అలవాటు లేని ప్రభుత్వవైఖరిని విమర్శించుతూనే ముఖ్యమంత్రి హామీపట్ల నిరాహారదీక్షను విరమించవలసిందిగా అమృతరావు [illegible]

[illegible] ఆంధ్రప్రదేశ్ [illegible] నటువైపులా వ్యాపించిన ప్రజావెల్లువ [illegible] రూపు గమనించిన తర్వాతనైనా కేంద్ర ప్రభుత్వాధినేతలు సముచిత నిర్ణయం చేయగలరని ఆశించుతున్నాం. అంతవరకు ప్రజాందోళన కొనసాగుతుందని హెచ్చరించుతున్నాం.

[illegible] అమృతరావు దీక్షను విరమించేలా చేయాలసిన బాధ్యత నాయకులందరిపైన వుందనిమూడో దినపత్రిక హితవు చెప్పింది.

ముఖ్యమంత్రి టెలిగ్రామ్‌కు సమాధానంగా అమృతరావు గారిచ్చిన జవాబును ఈ సందర్భంలో ఉల్లేఖించడం సముచితంగా వుంటుంది.

"నా ఆరోగ్యంపట్ల మీరు ఆందోళన వెలిబుచ్చినందుకు అభివందనలు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ విషయాన్ని పరిశీలించడానికి మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించినందుకు ప్రధానికి కృతజ్ఞత తెలుపుతున్నాను.

"కేంద్ర మంత్రివర్గ ఉపసంఘ నిర్ణయం విసడానికి అఖిలాంధ్ర ప్రజానీకంతోపాటు నేనూ ఆతృతతో ఎదురు చూస్తున్నాను. ఆ నిర్ణయం విన్నాక మీ సూచనను పరిశీలించ గలుగుతాను."

అత్యంత వినయంతోనూ, కృత నిశ్చయంతోనూ అమృతరావుగారు ముఖ్యమంత్రి కిచ్చిన సమాధానం వారినేగాక హితోపదేశాలుచేస్తున్న వారందరినీ నిరుత్తరులను చేయగలదని ఆశించుతున్నాం.

అస్పష్టమైన వాగ్దానాలతోనూ, సాచివేత కబుర్లతోనూ ఆంధ్ర ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఇది వరకెన్నోసార్లు అన్యాయంచేసింది. 1963 లోనే అప్పటి ఉక్కుమంత్రి విశాఖలో ఐదవ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం విషయం ఆలోచించుతున్నామని చెప్పారు. ప్రవీణుల ఉపసంఘం 1965 లో ఐదవ ఉక్కు కర్మాగార స్థాపనకు విశాఖ ప్రాంతానికే ప్రథమస్థానమిచ్చింది.

ఏడాది గడచిపోయినా ప్రవీణుల నివేదికపై కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు తుదినిర్ణయం చేయకుండా కాలయాపన చేస్తూ వచ్చింది. రెండోవైపున మద్రాసు మంత్రివర్గ బాధ్యులు తమ నేలం ఉక్కు ఫ్యాక్టరీకి కేంద్ర ఆమోదముద్ర లభించినట్లేనని చెప్పుకుంటున్నారు. స్థానికాభిమానాలకు అతీతులుగా వుండాలసిన కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ్ నాడార్ సైతం అదే విషయాన్ని బలపరుస్తూ మాట్లాడారు. ఇదివరకే ఒక ఉక్కు ఫ్యాక్టరీని కలిగివున్న మైసూరు ప్రభుత్వ బాధ్యులు హోస్పేటలో ఐదవ ఉక్కు ఫ్యాక్టరీని స్థాపించి తీరాలని సవాలు చేస్తున్నారు.

పైన ఉదహరించిన సంగతులన్నీ ఆంధ్ర ప్రజా హృదయాన్ని కల్లోలపరుస్తున్నాయి ఇదివరకటి వాగ్దానాలకు నివేదికలకు పట్టిన గతి గుర్తుకు వస్తూంది. సబ్‌కమిటీ నియామకం కేవలం కాలయాపన కొరకేనని సహజంగానే సందేహించుతున్నారు. స్పష్టమైన అంతిమ నిర్ణయం తక్షణమే జరగాలని పట్టుబడుతున్నారు.

రాజకీయవిభేదాలు, పార్టీ విభేదాలతో నిమిత్తం లేకుండా ఆంధ్ర ప్రజ లందరూ అమృతరావుగారి దీక్షను బలపరుస్తున్నారు. విశాఖలో ఉక్కుఫ్యాక్టరీ సంస్థాపనజరిగితీరాలనే ఆంధ్రప్రజలఆకాంక్షను కేంద్ర ప్రభుత్వం ఆమోదించి విజ్ఞత ప్రదర్శించాలి.

వ్యవసాయ కార్మిక మహాసభకు చురుగ్గాసాగుతున్న సన్నాహాలు

గుంటూరు, తెనాలి తాలూకాల కార్యకర్తలచే ఆహ్వానసంఘం ఏర్పాటు: విరాళాల వసూలుకు నిర్ణయం

[విశాలాంధ్ర విలేకరి]

గుంటూరు, అక్టోబరు 29

గుంటూరుజిల్లా నూతక్కిలో నవంబరు 9, 10 తేదీలలో జరిగే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక మహాసభను జయప్రదం చేయడానికి తాలూకాలో చురుగ్గా సన్నాహాలు జరుగుతున్నాయి.

గుంటూరు, తెనాలి తాలూకాలలోని 34 గ్రామాలకు చెందిన 130 మంది వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలు రేవేంద్రపాడులో యీ రోజు సమావేశమయి మహాసభ సన్నాహక కార్యక్రమాల నిర్వహణకు ఆహ్వానసంఘాన్ని ఏర్పాటుచేశారు.

ఈ సమావేశానికి జిల్లా వ్యవసాయ కార్మిక నాయకులు శ్రీ బొడ్డు కృపానందం అధ్యక్షత వహించారు.

రాష్ట్రకిసాన్ కమ్యూనిస్టునాయకులు శ్రీరామ్మారెడ్డి సత్యనారాయణ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ, తాలూకా పార్టీ నాయకులు శ్రీ యస్.రామకృష్ణయ్యలు ఈ సమావేశానికి వచ్చారు.

వ్యవసాయ కార్మిక ఉద్యమంలో వచ్చిన చారిత్రక పూర్వాపరాలను గురించి, మహాసభ ప్రాముఖ్యత గురించి శ్రీ రామ్మారెడ్డి వివరించారు.

మహాసభను జయప్రదం చేయటానికి జిల్లాలో అన్నిగ్రామాలనుండి ఆర్థిక సాయం అవసరమని శ్రీకృష్ణ తెలిపారు.

తమ తమ గ్రామాలలో ఉద్యమ పరిస్థితిని గురించి వివరించిన తర్వాత, కార్యకర్తలు మహాసభకు అవసరమయిన డబ్బు ఇతర సరకుల సేకరణకు కోటాలు తీసుకున్నారు.

2700 రూపాయలు నగదు, 4 బస్తాల బియ్యం, కూరగాయలు, ఇస్తున్నట్లు, వగైరా సమ్మతులు చేయగలమని కార్యదర్శులు వాగ్దానం చేశారు.

మహాసభకు వేయిమంది ప్రతినిధులు వస్తారని అంచనా వేశారు.

శ్రీ కాళ్ళ లక్ష్మీరెడ్డి అధ్యక్షులుగానూ, శ్రీ కృపానందం కార్యదర్శిగానూ ఆహ్వాన సంఘంఏర్పడింది. ఆహ్వానసంఘం సహాయ కార్యదర్శులుగా శ్రీ యమ్. వెంకటేశ్వరరావు, శ్రీ జి. జోసెఫ్, వి. రామకృష్ణయ్య, కోశాధికారిగా తమ్మారెడ్డి వెంకటరెడ్డి, నియమితులయ్యారు.

గుంటూరు, తెనాలితాలూకాల వ్యవసాయ కార్మిక సంఘాల కార్యవర్గ సభ్యులతో మహా మొత్తం 85 మందితో ఆహ్వాన సంఘం ఏర్పడింది

సభ్యులు శ్రీ దర్మభిక్షం, శ్రీ ఏ. జి నారాయణరావు, శాసన సభ్యులు శ్రీ వై. పెద్దయ్య గార్ల నాయకత్వాన నల్లగొండజిల్లా ప్రతినిధి వర్గం మహాసభలో పాల్గొంటుంది.

ప్రజాశక్తి నగర్ విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తల సమావేశం

కార్యవర్గ కమిటీ ఎన్నిక

విజయవాడ, అక్టోబరు 30

విజయవాడలో ప్రజాశక్తి నగర్ విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తల సమావేశం గత రాత్రి 7 గంటలకు శ్రీ యమ్. శీతారామయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశంలో మాజీ విద్యార్థి ఫెడరేషన్ నాయకులు శ్రీ కొల్లి నాగేశ్వరరావు, శ్రీ యమ్. అంజనేయులు విద్యార్థి ఫెడరేషన్ ఆశయాలు ఉక్కు ఫ్యాక్టరీ ఉద్యమాల గురించి వివరించారు.

తరువాత సమావేశం విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్నిడిమాండుచేసి, అందుకోసంజరిగే శ్రీ అమృతరావుగారి నిరాహారదీక్షను బలపరుస్తూ అది సాధించేందుకు అవసరమైన విద్యార్థి ఆందోళనా ఉద్యమాలలో పాల్గొనవలసిందిగా కోరుతూ తీర్మానించారు.

చివరిలో కల్చరల్ కార్యక్రమాన్ని కొనసాగించేందుకు శ్రీ యమ్. సాంబశివరావు అధ్యక్షులుగా, శ్రీ పి. వి. ఆర్. యస్. ప్రసాద్ ఉపాధ్యక్షులుగా, శ్రీ జె. బాలకృష్ణ కార్యదర్శిగా, శ్రీ పి. యస్. వి. కుమార్ సహాయ కార్యదర్శిగా మరి 7గురితో ఒక కమిటీని ఎన్నుకొన్నారు.

భారతదేశంలో చైనా తరపున గూఢచారి వర్గాలు పాల్గొన్నారనే ఆరోపణతో ఒక స్త్రీతోసహా ముగ్గురిని అరెస్టుచేసి గొరఖ్‌పూర్ తీసుకొనివెళ్ళారు.

ఉదయపూర్ వ్యవసాయ కళాశాల మూసివేత

జైపూరు, అక్టోబరు 29

ఉదయపూర్ వ్యవసాయ కళాశాలకు చెందిన 50 మంది విద్యార్థులు నిన్న ఉదయపూర్‌లోని ఐ.సి.యస్. టెలిగ్రాఫ్ బిల్డింగ్‌పై దాడిచేసి కిటికీ చువ్వలను నాశనం చేశారని దానికి నిప్పు అంటించారని తెలుస్తుంది. వెంటనే అగ్నిమాపకదళం ఆ ప్రదేశానికి వెళ్లి మంటలను ఆపుచేయటానికి తీసుకొన్నట్లు తెలుస్తున్నది.

పోలీసులు ఎంత మందిని అరెస్టు చేసినది తెలియలేదు.

ఉదయపూర్‌లో ఈ రోజు పరిస్థితి మామూలుగా వుందని అధికారికార్యాలయాలు పేర్కొనబడింది.

పరీక్ష విధానంలోని మార్కుల పద్ధతిని మార్పు చేయవలసిందిగా కోరుతూ విద్యార్థులు చేస్తున్న సమ్మె రీత్యా ఉదయపూర్ వ్యవసాయ కళాశాలను అక్టోబరు 27 వ తేదీ నుంచి మూసివేశారు

చెంగ్‌టావో ఆసుపత్రిలో రెడ్‌గార్డుల పైశాచిక కృత్యాలు:

కోగులపై దాడులు; ఉద్యోగులమీద హింసాకాండ

[illegible] కొందరు [illegible] అనేక అపమానాలపాలు చేశారు.

తమచేత బిక్కిసవాళ్ళను "మీరు నగర కమిటీ ఏజంట్లా" అని ప్రశ్నించారు. లేదన్న వాళ్ళను మళ్ళీమళ్ళీ కొట్టారు. "వాళ్ళను మీమధ్యకి లాక్కొచ్చి, నడిఎండలో మోకాళ్ళమీదనంగబెట్టి, మావో సూక్తిపఠనం చేయిస్తున్నాం" అని కేకలుపెట్టారు.

నల్లగొండలో ఆంధ్రబంద్ సన్నాహాలు

నల్లగొండ, అక్టోబరు 29

నిన్న నిక్కడ టౌన్‌హాల్లో ఆంధ్రప్రదేశ్ బంద్ సందర్భంగా అఖిలపక్ష సమావేశం జరిగింది. నల్లగొండజిల్లా కమ్యూనిస్టు సమితి, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ జిల్లా కమిటీ, జిల్లా యస్. యస్. పి., ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యాన యీ సమావేశం ఏర్పాటు చేయబడింది.

పైన పేర్కొన్న పార్టీల ప్రతినిధులు, స్వతంత్రులు కూడా పాల్గొన్నారు. అధ్యక్షవర్గానికి జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ అనుబ్లరామచంద్రారెడ్డి, జిల్లా మార్క్సిస్టు కమ్యూనిస్టు కమిటి కార్యవర్గ సభ్యులు శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి, యస్.యస్.పి. నాయకులు శ్రీ నరసింహారెడ్డి ఎన్నుకోబడ్డారు.

శ్రీ దొడ్డా నరసయ్య ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు. శ్రీ ధర్మభిక్షం తీర్మానాన్ని బలపరచారు. సభలో పాల్గొన్న సభ్యులంతా తీర్మానాన్ని వర్షించి ఆమోదించారు. తీర్మానంపై శ్రీ ధర్మభిక్షం క్రింది విధంగా ప్రసంగించారు.

"ప్రభుత్వోద్యోగులు, వివిధ ఫ్యాక్టరీలలోని కార్మికులు కనీసవేతనాన్ని సాధించడ కోసం ఐక్య కార్యాచరణకు సిద్ధంగావున్నారు. ట్రాంయలసు, సూనె కంపెనీలను, ఆహార వ్యాపారాన్ని జాతీయం చెయ్యాలనీ పోరుతున్న ఉద్యోగులు, కార్మికులు తమ వేతనాన్ని హెచ్చించాలని మాత్రమే కాకుండా ప్రజాపనులను కూడా తీర్చాలని కోరుతున్నారు.

ఇందుకోసం ప్రభుత్వోద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, హౌకెన్లు, కార్మికులు సంయుక్తంగా వీధుల్లోకివచ్చి ప్రదర్శనలు చేస్తున్నారనీ, నిరశనసమ్మెల్లోనూ, పికెటింగులోనూపాల్గొంటున్నారనీ, 144 వ సెక్షన్‌ను కూడా ధిక్కరిస్తున్నారనితెలియజేశారు.

దేశంలోని యావన్మంది కార్మికులు తమ కోర్కెల కోసం మాత్రమేకాకుండా, జాతీయ కోర్కెలకోసం పోరాటం సలుపుతున్నారని చెప్పారు. సమస్యలో పాల్గొన్న ప్రతినిధులు తీర్మానాన్ని బలపరచాలని విజ్ఞప్తి చేశారు.

తర్వాత యస్. యస్. పి. నాయకులు శ్రీ నరసింహారెడ్డి, శ్రీ డి. నరసయ్య, శ్రీ జి. పిల్లిరెడ్డి అడ్వొకేట్, శ్రీ పి. రామ్‌రెడ్డి, శ్రీ పి. రామపరంగారావు, అడ్వొకేట్ రాంకోటేశ్వరరావు, హుజూర్‌నగర్ సమితి ఉపాధ్యక్షులు శ్రీ కోలు రామచంద్రారెడ్డి, నక్రికల్ సమితి అధ్యక్షులు మాట్లాడారు.

నవంబరు 16 న ఆంధ్రప్రదేశ్ బంద్ జరపవలసిందిగా ఆంధ్రప్రదేశ్ సమన్వయ సమితి తీర్మానాన్ని బలపరచుతూ తీర్మానించాం.

27 మంది సభ్యులతో జిల్లా అఖిలపక్ష కార్యాచరణ సమితిని ఎన్నుకున్నారు. ఈ సమితికి శాసనసభ్యులు శ్రీ ధర్మభిక్షం, శ్రీ డి. నరసయ్య, శ్రీ యస్. నరసింహారెడ్డి సమావేశ కర్తలుగా వ్యవహరిస్తారు.

ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు నాజర్ గౌరవార్థం అక్టోబరు 26 న ఢిల్లీలో ఆసియా-ఆఫ్రికా సంఘీభావ సమితి భారతీయశాఖ సన్మానానికి నాజర్ సమాధాన మిస్తున్న దృశ్యం.

అలీన రాజ్య నాయకత్రయ సమావేశం - తదుపరి?

తటస్థ రాజ్యత్రయ నాయకులసభ ఒక విధంగా ఆశాజనకంగానే, ప్రోత్సాహకరంగానే ముగిసింది. ఈ సభ నిర్ణయాలు సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట శక్తుల యీనాటి పోరాటపటిమనుగానీ, ఆశక్తుల ఆభీప్సాలకుగానీ పూర్తి అనుగుణంగా లేవనేమాట నిజమే. భారత ప్రధాని యీ నాటికి ప్రదర్శిస్తున్న తడబాటే, నాసర్ - టిటోలతో సమానంగా ముందుకు సాగడానికి సిద్ధపడకపోవడమే యిందుకు ప్రధాన కారణంగా కన్పిస్తూ వుంది. అయితే యీ సమావేశ చేసిన నిర్ణయాల నిర్మాణాత్మక ప్రాధాన్యతను విస్మరించడానికి వీల్లేదు.

ఢిల్లీసభ అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటన, లోగడ బ్రియోని, కైరోల్లో జరిగిన త్రివిధ సమావేశాల అనంతర ప్రకటనలకంటే ముందడుగును సూచిస్తున్నది. అమెరికా తదితర సామ్రాజ్యవాద శక్తులు పొందిన ఒంటరితనం స్థితినీ, శాంతి, జాతీయ విముక్తి ఉద్యమశక్తుల అభివృద్ధినీ యిది తెలియజేస్తున్నది. క్రియాశీల, ప్రగతిశీల శక్తులతో తాదాత్మ్యం పొందే మేరకే అలీన విధానం అర్థవంతమౌతుందనే యథార్థాన్ని, ఆ మేరకే దానికి పుష్టి చేకూరుతుందనే విషయాన్ని ఢిల్లీ త్రైపాక్షిక సమావేశం [illegible] కార్యాచరణ యేవిధంగా [illegible] నున్నదనే విషయం, మరింత నిర్దిష్టంగా ప్రకటించబడి వుండాల్సిందని ప్రతివారూ సహజంగానే అనుకుంటారు.

వియత్నాం, నయావలసవాదం- ఈవాదు అత్యంత ప్రధానంగా ప్రపంచంముందున్న యీ రెండుసమస్యలమీదా, ఢిల్లీ సంయుక్త ప్రకటన, నిర్మాణాత్మకంగానూ, భారత ప్రభుత్వానికి సాంప్రదాయకమయిన ధోరణికంటే భిన్నంగానే మరింత పటిష్టంగానే వుంది, "ఉత్తర వియత్నాంపై బాంబుదాడులు తక్షణం, ఎలాంటి షరతులు లేకుండానిలిపివేయబడాలి" అని యీ ప్రకటన దీమాచూపించింది. "వియత్నాంలో శాంతి సాధన కోసం జరిగే ప్రయత్నాలలో ప్రధాన పక్షాల్లో ఒకటిగా దక్షిణ వియత్నాం జాతీయ విముక్తి సంఘటన భాగస్వామి కావడం అవసరం" అనీ యీ ప్రకటన గుర్తించింది.

వియత్నాం సమస్య విషయంలో మా అభిప్రాయాలు అంతా ఎరిగినవే. వియత్నాం నుండి అమెరికా బలగాల ఉపసంహరణ జరగనిదే జెనీవా ఒప్పందాల్ని అమలు నిర్వహించి పుష్టి చేకూర్చి, వాటిని ఆచరణలోకి వచ్చేలాజాక్యకృషి జరపడం దేశంలోని ప్రజాతంత్ర, అభ్యుదయశక్తు లన్నింటి కర్తవ్యం.

—న్యూఏజ్ సంపాదకీయం, అక్టోబరు 30

రైళ్లు బంద్

(1వ పేజీ తరువాయి)

పనునగా పర్వారోడ్, కటక్, పలాసాలలో ఆపివేయ బడినట్లు తెల్పారు.

హౌరానుండి మద్రాసు వెళ్ళవలసిన మెయిల్, మద్రాసు వెళ్ళవలసిన జనతా ఎక్స్‌ప్రెస్ ప్రయాణాలను నేడు రద్దుచేశారు.

నిన్న మద్రాస్‌నుండి బయలుదేరిన 4 డౌన్ మద్రాస్-హౌరా మెయిల్ నేటిఉదయం విజయవాడకు వచ్చింది. ఈ బండి కాజీపేట-బల్హార్షా - నాగపూర్‌ల మీదుగా రేపు సాయంత్రం ఆలస్యంగా హౌరాకు చేరుతుందని సత్రకా ప్రకటనలో తెలియజేశారు.

సమ్మెకొనసాగింపుకు విజయవాడ విద్యార్థుల నిర్ణయం

ఐక్యవిద్యార్థి కార్యాచరణ కమిటీ ఏర్పాటు

విజయవాడ, అక్టోబరు 30

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సాధనకు నిన్న యిక్కడజరిగిన విద్యార్థుల సమ్మెను కొనసాగించాలని నేటి ఉదయం యిక్కడ శ్రీ వెలిచండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగిన ఉభయ విద్యార్థి ఫెడరేషనల, విద్యార్థి అసోషియేషన్ ప్రతినిధుల, వివిధ కళాశాలల, హైస్కూళ్ళయూనియన్ ప్రతినిధుల సమావేశం నిర్ణయించింది.

అత్యంత ఉత్సాహపూరితవాతావరణంలో జరిగిన ఈ సమావేశానికి పాలిటెక్నిక్ రాత్రి కళాశాల విద్యార్థి శ్రీ కె. హనుమంతరావు అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ తరపున శ్రీ కొల్లి నాగేశ్వరరావు ప్రసంగిస్తూ నిన్న యిక్కడ జరిగిన సమ్మె అత్యంత క్రమశిక్షణతో ఐక్యంగా జరిగిందని, విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీని సాధించుకొనేందుకు ఉద్యమాన్ని సాగించడానికి విద్యార్థులు పట్టుబడవలసి, కార్యదీక్షను చూపుతున్నారని అన్నారు.

రేపటినుంచి హైస్కూళ్ళ విద్యార్థుల సమ్మెకూడా మొత్తం రాజకీయ దేశాభిప్రాయాలు లేకుండా ఉద్యమాన్ని విశాఖ ఉక్కుఫ్యాక్టరీని సాధించుకొనేందుకు విస్తరించడంకూడా పోరాడాలని, ఇదే సందర్భంలో దీనికి తోడ్పడుగా వివిధ రాజకీయపార్టీల నాయకులను సమీకరించి ఉద్యమాన్ని తీవ్రతరం చేయాల్సిన అవసరత ఉన్నదని తెలిపారు.

ఈ సమావేశంలో ఉభయ విద్యార్థి ఫెడరేషన్‌ల తరపున శ్రీయుతులు వి. రామారావు, కె. రాజేశ్వరరావు పై. మల్లికార్జునరావు, రాధాకృష్ణమూర్తి, అప్పారావు, విద్యార్థి అసోషియేషన్ నాయకులు శ్రీ జమదేవులు ప్రసంగిస్తూసమ్మెను అంధ్రప్రజానీక హక్కును సాధించుకొనేంతవరకు కొనసాగించాల్సిన అవసరమున్నదని తెలిపారు.

ఆంధ్రదేశ వ్యాపితంగా ఈ సమస్యపై విద్యార్థుల ఆందోళన తీవ్రతర మయినప్పటికి, గత 16 రోజులుగా నిరాహారదీక్ష సాగిస్తున్న శ్రీఅమృతరావు పరిస్థితి రోజురోజుకు విషమిస్తున్నప్పటికి కేంద్రప్రభుత్వం తన నిర్లక్ష్యాన్ని ప్రకటించక పోవడంవల్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పక్షపాత వైఖరిని మరుపు విద్యార్థి ప్రతినిధులు తీవ్రంగా విమర్శించారు.

రేపటి నుంచి సమ్మెను కొనసాగించడానికి, ఇక నుంచి జరిగే కార్యక్రమాలన్నింటిని సాగించడానికి సిద్ధపడుతున్నట్లుగా ఐక్య విద్యార్థి కార్యాచరణ సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఉభయ విద్యార్థి ఫెడరేషన్‌ల తరపున శ్రీయుతులు కొల్లి నాగేశ్వరరావు, ఏ. జాంబ్యూ, విద్యార్థి అసోషియేషన్ తరపున బరకు రమ్మేశ్వరుల వ్యవహరిస్తారు.

విద్యార్థి అసోషియేషన్ ప్రతినిధి పేరుపు సాయంత్రంలోగా తెలియజేస్తామని సమావేశానికి హాజరయిన అసోషియేషన్ ప్రతినిధులు తెలిపారు. (పి. పి)

వస్తుమార్పిడి ప్రాతిపదికపై ఈజిప్టు యుగోస్లావియాలతో భారత్ వాణిజ్యం:

ఇందిరాగాంధి ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 29

వస్తు మార్పిడి ప్రాతిపదికపై యుగోస్లావియా, ఈజిప్టుదేశాలతో, వాణిజ్యంఅభివృద్ధి చేసుకునే విషయమై పరిశీలన జరుగుతున్నదని, ప్రధాని ఇందిరాగాంధి యీ రోజు అన్నారు.

వస్తు మార్పిడి ద్వారా ఆ రెండు దేశాలతో మనం వ్యాపారాన్ని నిర్వహించగల్గితే విదేశీ ద్రవ్యమారకం చాలా పొదుపు అవుతుందని చెప్పారు. ఈ విషయమై ఈజిప్టు, యుగోస్లావియా, భారత దేశాల నిపుణులు త్వరలోనే సమావేశం అవుతారని చెప్పారు.

ఇటీవల జరిగిన యుగోస్లావియా, ఈజిప్టు, భారతదేశ నాయకుల సమావేశం వివిధ సమస్యలపై పరస్పరం ఒకరి అభిప్రాయాన్ని మరొకరు తెలుసుకునేందుకు జరిగిందని ఇందిరాగాంధి అన్నారు.

భారత దేశం మారిగానే యుగోస్లావియా ఈజిప్టు దేశాలుకూడా కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నవనీ భవిష్యత్ పురోగమనానికి పునాదులు యుగోస్లావియా ఏర్పడినాయని అన్నారు.

అభివృద్ధి చెందిన దేశాలు బహుదేశాలకు యిస్తున్న ఆర్థిక సాయం అల్పంగా వుంటున్నదనీ యీపరిస్థితి విచారకరమనీ అన్నారు.

భారతదేశం ఇప్పుడు ప్రధానంగా ఆహార సమస్యను ఎదుర్కొంటున్నదని, అయితే మొత్తం మీద చూస్తే దేశం కొంత అభివృద్ధి చెందినదని చెప్పారు.

సిద్ధాంత విభేదాల విషయంలో స్వతంత్ర వైఖరి

జపాన్ కమ్యూనిస్టుపార్టీ మహాసభ నిర్ణయం

టోకియో, అక్టోబరు 29

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో తలెత్తిన సిద్ధాంత విభేదాల విషయంలో స్వతంత్ర వైఖరిని అవలంబించాలని జపాన్ కమ్యూనిస్టు పార్టీ 10 వ మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది.

కొంతమంది చైనా అనుకూలపార్టీ నుండి సస్పెండ్ చేయబడినారు.

గత ఆరునెలలుగా పార్టీ మహాసభ చర్చల వివరాలను తెలుసుకోవడానికి ప్రభుత్వ సి.ఐ.డిలు సమావేశం మందిరం గోడలో కొన్ని రికార్డింగ్ యంత్రాలను పెట్టారని తెలుసుకోవటంతోపార్టీ మహాసభకు యీరోజు అంతరాయం ఏర్పడింది. అటువంటి దేమీ జరగలేదని ప్రభుత్వ అధికారులు అన్నారు.

గుజరాత్ నుండి వేరుశెనగ నూనె ఎగుమతిపై ఆంక్షలు రద్దు

గుజరాత్, అక్టోబరు 29

గుజరాత్ ప్రభుత్వం నవంబర్ ఒకటవ తేదీనుండి, వేరుశెనగనూనె ఎగుమతి పై యిస్తున్న ఆంక్షలు రద్దు చేయాలని నిర్ణయించింది.

రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే యీ నూనె మీద రేపటినుండి లెవీ పతరం ఒకటి అమలు జరుపుతారు. ఈ లెవీ, యిస్తున్నన్న నూనె విలువలకూ, ముయ్యకొత్తగా ఉత్పత్తి చేసే నూనె కొత్తగా వర్తిస్తుంది.

వరంగల్లులో దొంగ బంగారం పట్టివేత

వరంగల్, అక్టోబరు 29

60 తులాల విదేశీ దొంగబంగారాన్ని నేడిక్కడ ఒక నివాస గృహంలో ఎక్సైజ్ ఉద్యోగులు పట్టుకున్నారు.

కష్టమ్స్ చట్టం, రక్షణచట్టం క్రింద కేసును నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

నల్లగొండజిల్లా ప్రతినిధివర్గం

నల్లగొండ, అక్టోబరు 30

గుంటూరుజిల్లా నూతక్కిలో నవంబరు 8 న జరిగే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ మహాసభలో పాల్గొనడానికి రాష్ట్రవ్యవసాయ కార్మికసంఘ కార్యవర్గ సభ్యులు శ్రీ వి. నారాయణరావు, శాసన సభ్యులు శ్రీ దర్మభిక్షం, శ్రీ ఏ. జి నారాయణరావు, శాసన సభ్యులు శ్రీ వై. పెద్దయ్య గార్ల నాయకత్వాన నల్లగొండజిల్లా ప్రతినిధి వర్గం మహాసభలో పాల్గొంటుంది.

నల్లగొండలో బంద్ సందర్భంగా పరిసేపల్లిలో బహిరంగసభ

నల్లగొండ, అక్టోబరు 30

ఆంధ్ర ప్రదేశ్‌బంద్ సందర్భంగా ప్రజాసమితరులు మూసాపేట తాలూకా కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన మూసాపేటతాలూకా పరిసేపల్లిలో నవంబరు 5 న బహిరంగసభ జరుగుతుంది.

బహిరంగసభలో నల్లగొండ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ అనుబ్ల లక్ష్మీనరసింహారెడ్డి, శ్రీ అనుబ్ల రామచంద్రారెడ్డి, శాసన సభ్యులు శ్రీ ధర్మభిక్షం, శాసన సభ్యులు శ్రీదేవి ఎ. కనకలాదేవి, జాతీయ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ జి. పిల్లిరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ ఎం. అనంతరెడ్డి సభలో ప్రసంగిస్తారు.

కమ్యూనిస్టుపార్టీలసమైక్య కృషి కాంగ్రెసుఓటమికి సరైనహామీ

మార్క్సిస్టు కమ్యూనిస్టుల తప్పు అవగాహనపై ఉరవకొండ సభలో శ్రీ ఆదినారాయణరెడ్డి, శ్రీ మల్లారెడ్డిగారల హెచ్చరిక

ఉరవకొండ, అక్టోబరు 28

"ప్రజల బాధామయ పరిస్థితులకు మూల కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వం ఓటమికి ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఎన్నికలలో సమైక్యంగా పనిచేయడం సరియైన హామీగా వుండగలదని, కాని ఇందుకై మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకులు, కమ్యూనిస్టు పార్టీ పట్ల తమకు గల తప్పు అవగాహనను, ఆత్మాతిశయ వైఖరిని మార్చుకోవలసి వుందని, కమ్యూనిస్టు నాయకులు శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి, శ్రీ గడ్డెల మల్లారెడ్డిగార్లు, అనంతపురం జిల్లా ఉరవకొండ సభలో హెచ్చరించారు

అక్టోబరు 19 న ఉరవకొండలో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యమున కొత్త బస్టాండులో బహిరంగసభ జరిగినది. ఈ సభకు తాలూకా కమ్యూనిస్టు సమితి సభ్యులు ఉరవకొండ పంచాయతీ సమితి ఉపాధ్యక్షులు శ్రీ ఎ. సి. తిప్పారెడ్డి అధ్యక్షత వహించారు తాలూకా కమ్యూనిస్టుసమితికార్యదర్శి శ్రీ టి. రంగన్న, ఈ నాడు దేశంలో అధికధరలకు వ్యతిరేకముగా జరుగుతున్న ప్రజాందోళనలు బంద్‌లు విద్యార్థుల కోర్కెలు గురించిమాట్లాడారు.

వివిధవర్గాల ప్రజలు ఆందోళన చేసినా ప్రభుత్వం పెడచెవిని పెట్టుతున్నదనీ, ఆఖరుకు నియ్యం ధర 69 పైసలకు తగ్గించాలనే కోర్కెపై విజయవాడ, బందరు తదితర పట్టణాలలో పికెటింగులు, నిరాహార ప్రదర్శనలు చేసిన తర్వాతనే కొంత తాత్కాలికవిజయము సాధించారని ఆయన తెలిపారు. అంపవలన మన సమస్యలపై నవంబరులో జరిగే ఆంధ్ర బంద్ కార్యక్రమములో ప్రజలందరూ పాల్గొని దానిని జయప్రదము చేయవలెనని కోరారు.

ఆహార ధాన్యాలు మన రాష్ట్రము నుండి మైసూరు రాష్ట్రానికి విపరీతంగా కడ్లు, గడ్డలో రెక్కు, బోట్లల గుండా రోజూ 10 లేక 15 లారీలు పోతున్నవనీ, యిటీవలలారీలను, బండ్లను పట్టుకొని గుత్తి కోర్టులో కేసు పెట్టగా లారీ యజమానికి జరిమానా వేస్తూనే ధాన్యం లారీని విడిచిపెట్టడం జరిగిందనీ తెలిపారు.

ఆహార విషయంలో చట్టాలను కఠినంగా అమలు చేసి దొంగ రవాణా లాంటివానీ, ఎల్లబంధ్లునానీ దొరికితే వాటి ధాన్యాన్ని కంట్రోలు రేటుకు డిపోలద్వారా ప్రజలకు అమ్మించడాన్ని స్వాగతిస్తే చేశారు.

[illegible] ప్రసంగం

[illegible] స్టు నాయకులు [illegible] ఉపన్యసించారు. "[illegible] పోలనట్లే కాంగ్రెసు పని సమస్యను, కడకు [illegible] సమస్యను కూడా పరిష్కరించలేక [illegible] పోయింది. ఇటీవలనే ఎన్నికలకు కాంగ్రెసు సమావేశములో ఆహారం కొరతగానే వున్నదని చెప్పడం వారి బలహీనతకు నిదర్శనము. శ్రీ రఫీ అహమ్మద్ కిద్వాయి ఆహారమంత్రిగా వున్నప్పుడే ఈవిషయం చెప్పాయి, ఈనాటి ఆహార మంత్రి బ్రహ్మానంద్రం 1972 సంవత్సరం వరకు ఆహారం కొరతగానే వుంటుందంటున్నారు. మిత్రరాజ్య సమితి సమావేశమునకు వెళ్ళిన సందర్భములో అమెరికాలో ఈవిషయం చెప్పడంచూస్తే ఈ ఇందిర ప్రభుత్వం 200 ఏళ్ళు ఎరిపాలన చేసిన ఆహారసమస్య పరిష్కరించబడదు, 1972 వ సంవత్సరం దాకా ప్రజలు అవస్థకు తినవలసిందేగా?

1947 వ సంవత్సరంలో రెవిన్యూ గుమాస్తాగా, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌గా వుండి అనాటి తేరదుకో బాగా బ్రతక గలిగినవు యీనాడు దర వరలకు, వార్తితే తహశీల్‌దార్ జీతము యేమాత్రంచాలదు. అటువంటి జీతాలతో వారు ఎలా బ్రతక గలగాలి? అన్ని జీవితావసర వస్తువుల ధరలు 100 కి, 70 పాళ్ళు పెరిగాయి, వీటికి అనుగుణంగా ప్రజల ఆదాయం, ఉద్యోగస్తుల ఆదాయం పెరగలేదు. చిన్నవ్యాపారస్తుల సంగతిచూస్తే వ్రతిదానికి లైసెన్సులు, నేర్పుబాట్సు ఆఫీసర్లదాడులతో అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని జీవిస్తున్నారు.

వీటిపై నిరసన ప్రదర్శనలు జరిపారు, ఇలాంటి అన్నివర్గాల ప్రజలకు దూరమైన రాజ్యాన్ని సర్వస్వతంత్ర ప్రజారాజ్యం అవడం సిగ్గుకాదా? యిది సర్వతంత్ర రాజ్యమే అయితే ప్రజందరూ స్వాతంత్ర్య పోరాటాలు జరిగే రోజులకు ఏమి సహాయం చేసినదని? ఉదా॥ కూలీలు, వియత్నాములో జరుగుతున్న పోరాటాలు వారికి కావలసినసరుకులు మనదేశము ఎగుమతిచేస్తున్నదా? లేదు, మన రూపాయ విలువను నిర్ణయించే అమెరికా. ఇన్నుసు తగ్గించిందిగనక రూపాయివిలువను మరింత అగ్గించాలని ఒత్తిడి చేస్తున్నది అమెరికా ప్రజలకు పీకలదాకా తయారైన ఫుడ్‌కార్పొరేషన్, 19 ఏళ్ళ పాలనలో నియ్యం ధరఅష్టమ్లపారంభంలో 43 పైసలుండేదానిని 60 పైసలకు పెంచారు. ఇటీవల ప్రభుత్వం ఫుడ్‌కార్పొరేషన్‌అనేసంస్థ నొకదానిని ఏర్పాటుచేసి. దాని ద్వారా 81 పైసలకు అమ్మించబడుతున్నారు. ఈ ధరకూడా నిలకడ లేదు. ఇది ఒకవిధమైన దొంగవ్యాపారమన అనవచ్చును, ఫుడ్ కార్పొరేషన్ సంస్థాపించి దానిద్వారా ఒక్కొక్క 11 లేక 15 రూపాయిల ధర పెంచి ప్రభుత్వమే తానే బ్లాక్‌మార్కెట్ దారైనది. రాజకీయతంత్రంలో అధికారం కొనలను అధిష్ఠించాలంటే భారత కమ్యూనిస్టు పార్టీ కనుక ప్రజలకు 100 కి గాను అయిదు అయిదారాలు మాత్రమే పేద ప్రజలకు, వ్యవసాయదారులకు, కార్మికులకు ఘాటు లుతి కొని వచ్చారని అడిగి శ్రమలు అనుభవించి లి అనిచెప్పారా పేదలకు [illegible] కమ్యూనిస్టులు [illegible] ఉపన్యాసాలు చేసి ఎక్కువ వంటను వండించి అవిధంగా లబోదిబోమన్న పరిష్కరించాలి

అలా కాక పిల్లలపేరిట, తల్లులపేరిట, బంధువులపేరిట, ఆఖరుకు గర్భములో వున్న పిల్లల పేరిట ట్రాన్సఫర్ రిజిస్ట్రేషన్ చేయించుకొనుటకు సంజీవరెడ్డి నలహాయిచ్చి ఒక వెంటు భూమికూడా వంచుటకు మిగులకుండా చేసినారు. మరల యీనాడు ఎన్నికల కోసం భూసంస్కరణలు తెస్తామంటున్నారు. దీనికి తోడుగా భూమిక్షి రద్దుచేస్తామని అబద్ధ ప్రచారం మొదలు పెట్టినారు. సోషలిస్టు తరపున ఎన్నికలలో, ప్రకాశం మంత్రిగా వున్నప్పుడు 10 రూపాయలలోపు కిస్తులన్నీ రద్దుచేస్తామని, బూట కపు వాగ్దానాలు చేసి యీనాటివరకు నెరవేరలేక అదనంగా నాలుగురెట్లు ఎక్కువమొత్తాలు వేసిన నంగతి అనుభవైకవేద్యమే.

ప్రజల బాధలపై కమ్యూనిస్టుల ఆందోళన

కాబట్టి యీనాడు దేశములో పెరిగిపోతున్న ధరలను అదుపులో పెట్టవలసి ధరల పెంగుదలను అనుగుణంగా ఉద్యోగస్తుల డి. ఎ. పెంచమనీ, పేద ప్రజల ఆర్థిక యిబ్బందులను తొలగించుటకు ప్రత్యామ్నాయమైన వనరులను చూపించాలనీ కమ్యూనిస్టుపార్టీ చెపుతున్నది. నెహ్రూ నాయకత్వాన యీ దేశములో రాజ్యంసాగితే అన్ని కష్టాలు తీరుతాయని. పేద, మధ్య తరగతి ప్రజలు, వ్యవసాయ, కార్మిక-ప్రజల నమ్మాడు. ఆఖరుకు 19 యేళ్ళ తర్వాత తెల్లదొరల ప్రభుత్వంపోయి, నల్లదొరల ప్రభుత్వం రావట తప్పితే మేలు జరిగిందేమీలేదు. ఈ నల్లదొరల ప్రభుత్వం రాక మునుపు ఏ మాత్రం అస్తి లేని బిజూపట్నాయక్ లాంటి కోట్లాదిగా ఆస్తిని సంపాదించారు. ఈలాగే ఆంధ్రలో కొందరు పెద్దలు కోటికి తక్కువ లేకుండా సంపాదించారు. ఇటీవలనే హైదరాబాద్‌లో సి. పి. ఐ. సభ్యులు ఎన్నికల కమిటీకి ఓటుచేయుటకు కోసానికి ఒక్కొక్క వర్గమువారు 50లక్షలకు తక్కువ లేకుండా ఇచ్చుపెట్టారని తెలిసింది.

సమితుల పేరిట కొరమాలిన పనులు

పంచాయతీసమితుల ద్వారాగ్రామపరిశ్రమలనీ, బుంకా యోజనా అని అనవసరమైన పనులకు లక్షల రూపాయలు ఖర్చుచేస్తున్నారు. ఈ విధానం సమితుల ద్వారా కాంగ్రెసు, నుయింకా కొన్నాళ్ళు నిలుపుకోవాలని ప్రయత్నిస్తున్నారు.

వీటినిగురించిఅంచాలనలుచేస్తే ప్రతిఒక్కరు దౌర్జన్యాలు చేయిస్తున్నారని గలబాలు చేస్తారని ఇందిరమ్మ అంటున్నది. అక్కడక్కడ దారలు తగ్గించవని గట్టిగా నిలదీసి అడుగుతే కొద్దిగా తగ్గించారు అలాగే అంధ్రరాష్ట్రము కొరకు పొట్టి శ్రీరాములు ప్రాణాలు పోయేదాకా రాష్ట్రమును యివ్వలేదు. అని అడగడం పాసిజం అంటేనని నాకు నెహ్రూ అన్నారు. కాబట్టి19ఏళ్ళకాంగ్రెసు రాజ్యములో అందరూ లేవనెత్తగానీ,అసలేమీ లేదనగానీ, ఆఖరుకొరత లేదనగానీ ఎవరూ చెప్పలేదు. కాంగ్రెసు రాజ్యము రాకముందు ప్రజలు నెయ్యి తినేవారు, యీనాడు తరగమోతాదులో మంచి నూనెను కొనే శక్తిలేదు అంటాడు.

కమ్యూనిస్టు పార్టీలో సంభవించిన చీలికలు

కమ్యూనిస్టు పార్టీలో వచ్చిన చీలికలను ప్రస్తావించి ఆయన యిలా అన్నారు

"కాబట్టి యీనాడు కాంగ్రెస్ సంఖ్యబలాన్ని తగ్గించుటకు అవకాశమున్న చోట్ల వామపక్షాల ప్రభుత్వాలను యేర్పాటుచేయాలి. దేశములోవున్న వామపక్షాలు నాయకత్వం వహించి నిలబడగలిగే శక్తి వున్న కమ్యూనిస్టు పార్టీ రెండుగా చీలింది మన్ముందుకాంగ్రెసు తోకనీ, రివిజనిస్టులనీ వారు నిందిస్తున్నారు మన్ముందు కూడా ఓడించాలి తమ ధ్యేయం అటు రకరకాల నిందలను మాన్తి వారు ప్రచారం చేస్తున్నారు. ఎవరి సిద్ధాంతాలు వారికి పుణ్యవస్తువే కనీసం ఇన్ని పిల్లలుగా కలసి ఒకపార్టీలో ఎనిచేయుచూడా! పువ్వులకు ప్రధానమైన శత్రువు కాంగ్రెస్ కదా. అటువంటప్పుడు ఎన్నికలలోనైనా ఐక్యంగా నడవాలి చేయకొని పోటీ చేస్తాము, అని త్రిపురారెడ్డిగారివద్దకు అనంతపురంలో రాజీకీను పితామహుడు. నిన్నట్టి వారిమనస్తత్వాలు ప్రజాసేవకు, త్యాగి అయిన శ్రీ బసవలింగప్ప సజ్జనుడు వెళ్ళి మాట్లాడుదాము రమ్మంటే "మీరే మాట్లాడండి. మీకేమి బలమున్నది. నాయందే పార్టీ వున్నది. నేను లేకపోతే పార్టీలేదు," అని శ్రీ రాగిరెడ్డి అన్నారు. ఉదాహరణకు ఆంధ్రరాష్ట్రం సీటులో శ్రీ నజారివిన్, లేక గౌతమకృష్ణలను నిలబెడుతాము. నీంగిసి మన సీటును శ్రీ రాగిరెడ్డిని నిలబెట్టడాము ఒకరోజున బలపరుచుకొంటే రెండుపార్టీలు కాంగ్రెసు ఓడించడాము, అని చెప్పితే "అలాంటి ఎదురంగా నేను నిలబడతాను, కాబట్టి యీనాడు కాంగ్రెస్ సంఖ్యబలాన్ని తగ్గించుటకు అవకాశమున్న చోట్ల వామపక్షాల ప్రభుత్వాలను యేర్పాటుచేయాలి. దేశములోవున్న వామపక్షాలు నాయకత్వం వహించి నిలబడగలిగే శక్తి వున్న కమ్యూనిస్టు పార్టీ రెండుగా చీలింది మన్ముందుకాంగ్రెసు తోకనీ, రివిజనిస్టులనీ వారు నిందిస్తున్నారు. నిజానికి నాగిరెడ్డిగారి గెలుపును పార్టీగెలుపునా భావించి జిల్లాలో ఎక్కడ ఏమి జరిగినా ఎవరు ఓడినా లేక్కచేయక నాగిరెడ్డిగారిని గెలిపించుటకు జిల్లాలో వున్న మొత్తం కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసివున్నారు. కాని యిప్పుడాయన ఇలా విప్లవీగడం బాగుందా?

ఈ విధానమువల్ల వుమ్మడి శత్రువగు కాంగ్రెసును ఓడించుట మనవరకు. కాబట్టి వామపక్షాల గెలుపును, ప్రతిపక్షాల ఎన్నికల నష్టపాటును అవకాశము కలిగించవలెనని మార్క్సిస్టు కమ్యూనిస్టులు వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విధాన మే సరైనదని అందరూ ప్రజాస్వామ్యవాదులైన ఒత్తిడి తీసుకవచ్చి వారిని ఐక్యతకు వప్పించేలా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఆదినారాయణరెడ్డి ప్రసంగం

అనంతపురం జిల్లాకమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఆదినారాయణరెడ్డి ఎం ఎస్. ఏ. మాట్లాడుతూ దేశములో ప్రజలయిబ్బందులను తొలగించుకొనుటకు ప్రతిపక్షాల పుమ్మడిగా వున్నట్లుగా 10 రూపాయలలోపు కిస్తులన్నీ రద్దుచేస్తామని, బూట కపు వాగ్దానాలుచేసి మాటాడినవారు నెరవేరలేక అదనంగా నాలుగురెట్లు ఎక్కువమొత్తాలు వేసిన సంగతి అనుభవైకవేద్యమే.

"దీనన్నిటిని కమ్యూనిస్టుపార్టీ ముందుండి నడుపుచున్నది. రాయలసీమలో ఆహారకొరత తీరాలంటే ఎగువరాయల త్రవ్వకం పూర్తిచేయాలి అనీటిద్వారానిస్సారమైనదంగా ఎంటబుండించుటకు అవకాశమేర్పడుతుంది అందే కడుపు తీరుతుంది అదుపు తప్పగా కాలువను పూర్తి చేయించుటానికి అన్ని వర్గాల ప్రజలు కలిసి బక్క పుర్కువాలవ్వారా ఆందోళన చేసి సాధించుకుందామని, విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇటీవల సేల్సు టాక్సు ఆఫీసర్లదాడులు వ్యాపారస్తులను ఎక్కువపడుట వల్ల వాటి నివారణకు వ్యాపారస్తులు గూడా హర్తాళ్ళు జరిపారు, కాబట్టి త్వరలోనాయే ఆంధ్ర బంద్‌కు అన్ని వర్గాల ప్రజలు బ్రహ్మాహము నిచ్చి కుయ్యాంగా పురవకొండ ప్రాంత ప్రజలు అన్ని విధాలా చేదోడువాదోడుగా వుండి బంద్‌ను జయప్రదం చేసి ప్రభుత్వమునకు మన వ్యతిరేకతను తెప్పుటకు పూనుకోవాలి.

రానున్న ఎన్నికలలో కాంగ్రెసును ఓడించుటకు వామపక్షాల ఐక్యతకు అన్ని వర్గాల ప్రజలు తోడ్పడవలెనని మార్క్సిస్టుపార్టీ వారు [illegible] సద్దుబాటు చేసికొని ప్రజల శత్రువయిన కాంగ్రెసును ఓడించుట ప్రధానమని విజ్ఞప్తి చేస్తున్నాను." (వి. వి.)

భీమవరం, నర్సాపురంలకు వైస్‌ఛాన్సలర్‌రాక

భీమవరం, అక్టోబరు 23

ఆంధ్ర విశ్వవిద్యాల వైస్‌ఛాన్సలర్ శ్రీ కె. ఆర్. శ్రీనివాసఅయ్యంగార్‌కు, భీమవరం మున్సిపాలిటీవారు 23 న పౌర సన్మానం జరిపారు. ఈ సన్మానానికి పట్టణంలోని విద్యావేత్తలు పురప్రముఖులు పలువురు వచ్చారు. రాత్రి 10 గంటలకు పి ఎన్. ఆర్. కాలేజి ఉపాధ్యాయ బృందం, కాలేజి తరపున విందు చేశారు

26 వ తేదీ ఉదయం డా॥ యం. యస్. రావు అల్పాహారవిందు చేశారు. తదుపరి భీమవరం బార్ అసోసియేషన్ సంస్కృత పాఠశాలలవారు సన్మానం జరిపారు.

ఆ పదకు 11.30 గంటలకు డి. యస్. ఆర్ కాలేజి ఆవరణలో గల శ్రీ రామకృష్ణ భవనంలో బహిరంగసభ జరిగింది. సభకు సుమారు రెండువేలమంది విద్యార్థులు పురప్రముఖులు విచ్చేశారు. కాలేజిస్టాఫ్ సభ్యులు అయుక్కులు, స్టూడెంట్సు అసోసియేషన్, హయ్యర్ సెకండరీస్కూళ్ళు ఎనిచేసు మీరావత తుంగతివారు ఎం. పీ, ఉపాధ్యాయులు ఆయనకు వినతుత్రములు సమర్పించారు సభకు కాలేజికమిటీ అధ్యక్షులు శ్రీ జి. సోమానాయుడు అధ్యక్షత వహించారు. డా॥ అయ్యంగార్ సమాధానం చెప్పారు.

విద్యార్థులఆసంతృప్తి నిరాశవల్లప్పేపినవి ఎన్నారు.

వారి ప్రసంగానంతరం కాలేజి విద్యార్థుల సంఘ కార్యకర్తలు ఎరియయం చెప్పి బహుమతులు, కాలేజి ప్రిన్సిపాల్ వందన సమర్పణతో సభ ముగిసింది. (వి. వి)

నర్సాపురంలో

ఎస్సుగోదావరిజిల్లా నర్సాపురం కాలేజీలో "విద్యార్థుల సహకారాలపై అక్టోబరు 26 న ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ కె. ఆర్. శ్రీనివాస అయ్యంగారు ప్రారంభోత్సవం చేశారు.

ఎన్ సి సి విద్యార్థులు వందన సమర్పణ చేశారు నర్సాపురం కాలేజీ మేనేజ్‌మెంటు. స్టాఫ్ ప్రత్యేక సమావేశంలో శ్రీ అయ్యంగార్ ఉపన్యసించారు

అనంతరం కాలేజీ ఆవరణలో బహిరంగ సభ జరిగింది. సభకు నర్సాపురం సబ్ కలెక్టరు అధ్యక్షత వహించారు

నర్సాపురం కాలేజీ కార్యదర్శి శ్రీ సి. రెడ్డెప్పరెడ్డికి నర్సాపురం కాలేజికి రు. 10,000/- లను విరాళం ఇచ్చారు.

నర్సాపురం మున్సిపల్ కౌన్సిల్ అయ్యంగార్‌కు సన్మానపత్రం సమర్పిస్తూ, నర్సాపురంలో స్త్రీల కళాశాల ప్రారంభించుటకు పూనుకోవాలని కోరారు.

దేశంలోని విద్యా విధానము, విద్యార్థుల క్రమశిక్షణాలోపకత మొదలైన అంశములపై అయ్యంగారు మాట్లాడారు. (వి. వి)

కుమారి జయశ్రీ నృత్య ప్రదర్శన

కాకినాడ, అక్టోబరు 28

సరస్వతి గానసభ 63 వ వార్షిక దసరా ఉత్సవాలు నేడు నాట్య నందిని కుమారి సి. జయశ్రీ నృత్యంతో మొదలైనాయి.

ఆమె అభినయ చాతుర్యం, సమస్త విద్యాస్థానాలలో నేర్పు, కూచిపూడి నాట్య ప్రక్రియలలో తలమానికమయిన భామా కలాప ప్రదర్శనలోని కళాపాటవం సభ్యులను ఆనంద పరవశులను చేసింది.

అంతకుముందు ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ ఎనల సూర్యనారాయణ రావు సరస్వతి గానసభవారు సన్మానించారు. సభకు శ్రీ కొమ్మిరెడ్డి శ్రీరామనరసింగరావు అధ్యక్షత వహించారు.

గానసభ ఇటీవల ఏర్పాటుచేసిన పాట కచ్చేరీలకు డబ్బు బాగా వ్యయమయినందువల్ల సభకు రెండుమూడువేల నష్టం వచ్చిందనీ, ఈ మొత్తాన్ని ప్రదేశ్ సంగీత నాటక అకాడమీవారు విరాళంగా యిచ్చి నష్టాన్ని భర్తీచేయాలని కార్యదర్శి శ్రీ శ్రీనివాసరావు కోరారు.

గానసభ అర్థిక దుస్థితికి శ్రీ నూర నరసింహరావు వివరం వ్యక్తంచేస్తూ అకాడమీ డబ్బు మంజూరుచేసే స్థితిలోలేదనీ, సంగీత కచ్చేరీలద్వారానే సరస్వతీ గానసభ తన అర్థిక పరిస్థితిని తక్కువపరచుకోవాలని కోరారు.

పెద్దాపురంలో లలితకళాసమితి

పెద్దాపురం, అక్టోబరు 23

పెద్దాపురంలో లలితకళా సమితి ప్రారంభోత్సవ సభకు శ్రీ బండారి తిరుపతిరావు అధ్యక్షత వహించారు.

శ్రీ నేదురుమల్లి బుచ్చయ్యరాజు స్వాగతం చెప్పారు. దుర్గా రి. డి. రామకృష్ణమూర్తి, వి. సత్యవతి ప్రార్థన చేశారు

లలితకళా సమితి ఆశయాలను గురించి శ్రీ కొత్తపల్లి సీతారామరావు, శ్రీ సత్యం సుబ్బారావు శ్రీ వెన్నెలకంటి దయానందరావు, శ్రీకలదకొల్లి వెంకటరమణమోహనరావులు ప్రసంగించారు.

కుమారి రి. రామకుమారి భరతనాట్యము ప్రేక్షకులను ముగ్ధులను గావించింది.

స్థానిక విజ్ఞానసమితి కార్యదర్శి శ్రీ బొంకూరు సత్యనారాయణమూర్తి ఆహ్వానిస్తే తర్వాత కార్యదర్శి శ్రీ ఈరంకి సీతారామచంద్రమూర్తి వందన సమర్పణ గావించారు.

సెనికుల రిక్రూటుమెంటు

గుంటూరు, అక్టోబరు 26

సైన్యానికి, ప్రాంతీయ సైన్యానికి నౌకరలకు రిక్రూట్‌మెంటు ఈ క్రింది స్థలాలలో పి డబ్లు. ఇన్‌స్పెక్షను బంగాలాలో [illegible] గుంటూరు రిక్రూటింగ్ ఆఫీసర్ [illegible] మధుర నవంబరు 21 తేదీ, బుధ్యం 22, 23 తేదీలలో, కొత్తగూడెం 24 తేదీ, బూర్గంపాడు 25 తేదీ, భద్రాచలం 26 తేదీ.

ఆరోగ్య, వైద్యోద్యోగులకు దేశమంతటా ఒకే వేతనాలు

అఖిల భారత వైద్య, ఆరోగ్య ఉద్యోగుల సమాఖ్య ద్వితీయ మహాసభ డిమాండ్

గుంటూరు, అక్టోబరు 26

దేశంలోని వైద్య, ఆరోగ్య ఉద్యోగులకు ఒకేవిధమైన వేతనాలను, పని పరిస్థితులను ఏర్పాటు చేయాలనీ, ఇందుకు జాతీయ వేతన సంఘాన్ని నియమించడం అవసరమనీ ఈ నెల 22, 23 తేదీలలో ఇక్కడ జరిగిన అఖిల భారత వైద్య ఆరోగ్య ఉద్యోగుల సమాఖ్య ద్వితీయ మహాసభ తీర్మానించింది

ఆసుపత్రులకు పారిశ్రామిక వివాద చట్టం వర్తించకుండా చేయాలనే ప్రతిపాదనను మానుకోవలసిందిగా ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

(మహాసభ వార్తలను లోగడ ఇచ్చాం-సం)

తీర్మాన వారమిక

ఇటీవల కాలంలో ఆరోగ్యరంగంలోని ఎస్టిమేట్లు జీడ్‌గిస్తున్నందుకు అఖిల భారత వైద్య ఆరోగ్య ఉద్యోగుల సమాఖ్య తన వివరాన్ని వ్యక్తంచేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు ఆసుపత్రులకు కేటాయిస్తున్న మొత్తాలు ఎంతమాత్రం చాలవు ఫలితంగా రోగులు తగిన సంఖ్యలో సత్యసాధనలు సరవరా కావడంలేదు. ఆసుపత్రులలో పనికరాలు పాతపడి పోయినప్పుడు వాట్లస్థానే కొత్తవాటిని తెప్పించడం. ఆసుపత్రుల సౌకర్యాల విస్తరణ మొదలగు కార్యక్రమాలు దెబ్బతింటున్నవి ఆసుపత్రులలో రద్దీ ఎక్కువయింది. తగినంతమంది వైద్య సిబ్బంది పుంటలేదు

ఆరోగ రంగానికి కేటాయించడిన వనరాలకా మొత్తాలు క్రమక్రమంగా తగ్గిపోతున్నవి. ఫలితంగా ఆరోగ్య ఎత్తకాలు కుంచించబడుతున్నవి, అందువల్ల క్రింది వర్గులు తీరోవడం అవసరమని ఈ మహాసభ కోరుతున్నది.

1. వైద్య ఆరోగ్యరంగాలకు రాష్ట్ర ప్రభుత్వాల బడెట్ కేటాయింపులను రెట్టింపు చేయాలి.

2. జాతీయ ఆరోగ్య కౌన్సిల్ సిఫార్సు ప్రకారం ప్రణాళిక మొత్తం పెట్టుబడిలో పదిశాతం ఆరోగ్యరంగానికి కేటాయించాలి

3. ఆరోగ్య సౌకర్యాలను మెరుగుపరచేందుకై ఆరోగ్యప్రాయమైన కొత్త ఆరోగ్య పథకాన్ని రూపొందించి అమలు జరపాలి.

ఆరోగ్య సిబ్బంది

వైద్య ఆరోగ్య ఉద్యోగుల వేతనాలు పని పరిస్థితులు కోడనీయంగా వున్నవి పని భారం పెరిగింది. సిబ్బంది రోగుల వద్దను ఆనారోగ్యకరమైన పనిపరాలలోను నిర్విరామంగా పనిచేయువలసి వుంటుందనే విషయం దృష్టిలో పెట్టుకొని, సిబ్బందికి తగిన విశ్రాంతి సౌకర్యాలుకలుగజేయడం అవసరం, అందువల్ల ప్రభుత్వం క్రింది కోర్కెలను సమ్మతించాలని మహాసభ కోరుతున్నది.

1. దేశంలోని వైద్య,ఆరోగ్య ఉద్యోగుల కందరికీ ఒకేవిధమైన వేతనం ఎనిపిస్థితులు ఏర్పాటుచేయాలి ఇందుకై జాతీయ వేతన సంఘాన్ని నియమించాలి.

2 అధికధరలవల్ల, ముఖ్యంగా రూపాయి విలువ తగ్గినందువల్ల వినిశ్చంగా పెరిగిన ధరలవల్ల జరిగిన నష్టాన్ని కొంతవరకైనా పూర్తిగానైతే సిబ్బంది జీతభత్యాలను తాత్కాలికంగా 25 శాతం పెంచాలి.

3. అధికధరల వినియోగ ధరల సూచికతో కరువుభత్యాన్ని జోడించాలి.

4 రేడియం ఇన్‌స్టిట్యూట్లలోను, ఎక్స్‌రే పరిశోధన శాలలలోను, విద్యుచ్ఛక్తులలోనూ క్షయాస్పత్రులలోను, అంటువ్యాధులచికిత్సా కేంద్రాలలోను, ఆరోగ్యానికి హానికరమైన పరిసరాలలోనూ పనిచేసే సిబ్బందికి ప్రమాద అలవెన్సు మంజూరు చేయాలి.

5. పరిశోధన శాలలనీ, ఔషధోత్పత్తి, ఆరోగ్య, పారిశుద్ధ్య శాఖలనీ మొదలగు వాటిలో వైద్యసహాయక, సిబ్బందికూడా కలుపుకొని ఇచ్చి ఆ పనులకు వారిని రిక్రూట్ చేయాలి. వైద్య ఆరోగ్య శాఖలలో ప్రమోషన్లు మాత్రమేద్వారా పుండాలి.

6. వైద్య ఆరోగ్య సంస్థలకు గ్రాట్యుయిటీ పద్ధతి ప్రవేశ పెట్టాలి.

7. వైద్య, వైద్యసహాయక సిబ్బందికి ఉచితంగా గృహవసతి కల్పించాలి

8. ప్రతిసంస్థలోను పనిఘడులను, స్త్రీలకు విశ్రాంతిగదులు, ఉద్యోగుల పిల్లలకు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

9. వైద్య సహాయక సిబ్బందికి ముఖ్యంగా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఖ్య తక్కువే పెంచాలి. వారి పని భారం తగ్గించడానికి ఇది అవసరం.

10. వైద్య ఉద్యోగులకు అప్పుడప్పుడు వైద్యపరీక్షచేసి. ఉచితంగా చికిత్సచేయాలి తన ఉద్యోగధర్మ నిర్వహణలో వారికి వచ్చిన జబ్బులకు ఉచితంగా సయంచేసి, ఆ కాలానికి వారికి పూర్తి వేతన మివ్వాలి

11. వైద్య ఉద్యోగుల కందరికీ యూనిఫారాలు సరఫరాచేయాలి లేదా యూనిఫారాలకై అలవెన్సు యివ్వాలి.

ఆసుపత్రులు-పారిశ్రామిక వివాదాలు

పారిశ్రామిక వివాదాల చట్టంనుండి ఆసుపత్రులను మినహాయించే ప్రతిపాదనను ఈ మహాసభ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ఇటువంటి తప్పులు తీసుకోవడాన్ని ప్రమిత్రాన్ని హెచ్చరిస్తున్నది, ప్రభుత్వం యజమానులు పనివారి ఇష్టాయిష్టాలను గురించి ఎప్పటికప్పుడు పరిశీలించడానికి యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడానికి అంగీకరించగా, అసత్యత్వోగ్ర పని సత్రభావం దృష్ట్యా వాటిలో పనిచేసే సిబ్బంది సమ్మెకు దిగకుండా చేయడానికి వైద్య ఉద్యోగులు గ్రేడ్ యూనియన్లు అంగీకరించాయి.

ఆసుపత్రి సిబ్బంది సమ్మెకు దిగకుండా నిర్బంధం వహించాలి కాని, ప్రభుత్వం మాత్రం వారి ఇష్టాయిష్టాలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి చూడకోలేదు. ఈ విషయంలో త్రైపాక్షిక ఒప్పందాలను అమలు జరపాలని, ఆసుపత్రులను పారిశ్రామిక వివాదాలనుండి మినహాయించి ఆ చట్టాన్ని మార్చరాదనీ మహాసభ కోరుతున్నది.

వైద్య కళాశాలలోను వాటికి అనుబంధించిన ఆసుపత్రులలోను ఎనిచేసే వైద్య సహాయక సిబ్బందికి పారిశ్రామిక వివాద చట్టంపొందే రక్షణ ఇవ్వాలి. విద్యాదీక్షా సంస్థలను పారిశ్రామిక వివాద చట్టం వర్తించడమనేది ఆ ప్రిం కోర్టు ఇచ్చిన తీర్పును సాకుగా తీసుకొని ఈ సిబ్బందికి చట్టంక్రింద రక్షణ యివ్వటానికి నిరాకరించడం సరికాదు

వైద్య కళాశాలలోని వైద్య సహాయక సిబ్బందికి రక్షణ ఇచ్చేందుకు వీలుగా పారిశ్రామిక వివాద చట్టాన్ని సవరించాలి.

ఇతర తీర్మానాలు

వియత్నాంలో అమెరికా దురాక్రమణ దాడులను ఎదుర్కొంటూ పోరాడుచున్న వియత్నాం ప్రజలకు తమ సంపూర్ణ అండదండలిస్తూ యుద్ధంలో కతగాత్రులైనవారి కోసం సంఘం శస్త్ర, చికిత్సాపరికరాలు, రక్త నిధి, డబ్బు వగైరాలు ఉత్తర వియత్నామ్ ప్రభుత్వానికి పంపవలసిందిగా మహాసభ వైద్య ఆరోగ్య ఉద్యోగ లందరికి విజ్ఞప్తి చేసింది.

జూన్లు జర్మనీ భారత ప్రభుత్వం గుర్తించి ఆ దేశంతో దౌత్య సంబంధాలు స్థాపించుకోవాలని కోరుతూ మహాసభ మరో తీర్మానం ఆమోదించింది.

అవనిగడ్డలో శ్రీ శారదా విద్యాపీఠ ప్రారంభోత్సవం

అవనిగడ్డ, అక్టోబరు 28

కృష్ణాజిల్లా దివిసీమ వైజ్ఞానిక సాంఘిక సేవాసమితి ఆధ్వర్యమున, తెలుగు, హిందీ, సంస్కృత భాషలలో బోధన తరగతులను ఏర్పాటు చేయుటకై శ్రీ శారదా విద్యాపీఠమునకు కృష్ణాజిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ పుండిలి వెంకటకృష్ణారావు జ్యోతి వెలిగించి నిన్న ప్రారంభోత్సవం చేశారు.

సేవాసమితి కార్యదర్శి శ్రీ కోయిరి సత్యనారాయణ స్వాగతము చెప్పగా సాహిత్యంలో పాండిత్యం సం

రేడియో

మంగళవారం నవంబరు 1
శక 1888 ★ కార్తీక 10

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, శుభోదయం, ప్రసారవిశేషాలు, 6-10 భక్తిరంజని, 6-40 ఆం. వా. 6-45 సూక్తి ముక్తావళి, 6-50 బజాజ్‌వారలు, 6-55 విరామసంగీతం. 7-00 తె. వా. 7-15 ఉప్పలపాటి లక్ష్మీనారాయణ, 7-45 సంగీత శకలం - జానియర్లకు; 8-00 ఆం. వా. 8-15 హిం.వా; 8-30 ఎస్. చిన్న లక్ష్మీనరసింహశాస్త్రి, 9-00 సమాప్తి.

మధ్యాహ్నం. 11-45 హై. రిలే. 12-05 ఎమ్ బాలమురళీకృష్ణ; 12-30 హై. రిలే. 1-00 వనితా వాణి, 1-30 ఆం. వా. 1-40 హిం.వా; 1-50 తె. వా, 2-00 సమాప్తి.

సాయంత్రం - 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 లలితసంగీతం; 6-00 ఆం. వా; 6-05 వాద్య బృందం; 6-15 ప్రాం. వా; 6-25 ముఖ్య ప్రకటనలు, 6-30 వంటసీమలు; 7-00 తె. వా; 7-15 దీక్ష, 7-30 రేడియో సంగీత సమ్మేళనం, 8-35 ఈరోజు పార్లమెంటులో; 9-00 ఆం.వా. 9-15 వార్తలు; 9-20 విరామ సంగీతం 9-30 రేడియో సంగీతసమ్మేళనం; 11-00 ఆం. వా; 11-05 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6-10 భక్తిరంజని; 6-40 ఆం. వా. 6-45 సూక్తి ముక్తావళి, 6-50 వాద్య గోష్ఠి, 7-00 తె. వా; 7-15 వి. రిలే, 7-45 సుగం సంగీత్, 8-00 ఆం. వా: 8-15 హిం. వా 8-30 అంబాదాస్ అప్టే, 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 ఉన్నత పాఠశాలకు - తెలుగు పాఠం (10 వ తరగతికి) - జానవ దత్త - రూపకం; 12-05 సమాప్తి, 12-30 కార్మికులకు, 1-00 వి రిలే, 1-30 ఆం. వా; 1-40 చిత్రవథ్ సే; 1-50 తె. వా, 2-00 వాతావరణ సూచన; 2-10 ఉ. వా; 2-20 తుమ్రీ, 2-30 ఉన్నత పాఠశాలకు - ఇంగ్లీషు పాఠం 9 వ తరగతికి, 2-50 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 విజయవాడ వలె; 6-00 ఆం. వా; 6-05 ప్రాం. వా - ఉర్దూ, (హైద్రాబాద్ - కడపలు మాత్రమే) 6 15 ప్రాం. వా; 6-25 ముఖ్య ప్రకటనలు, 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7-00 తె. వా; 7-15 వి. రిలే; 7-30 రేడియో వార్తావాహిని, 7-45 రేడియోసంగీత సమ్మేళనం, 8-55 ఈరోజు పార్లమెంటులో; 9-00 ఆం.వా; 9-15 ఉ వా; 9-30 రేడియో సంగీత సమ్మేళం, 11-00 ఆం, వా, 11-05 హిం. వా; 11-10 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలో 4సై)

సాయంత్రం 5-30 నుండి రా॥ 10-0 వరకు, శనివారములు మాత్రము (సా॥ 5-30 నుండి రాత్రి 11-10వరకు)

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5-30 నుండి రా॥ 11-10 వరకు

89.42 మీ. (3355 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]

ఉదయం: 6-00 హై. ఎ. వలె, 7-45 ప్రసార సమాప్తి.

62.50 మీ (4800 కిలోసై)

8-00 హై. ఎ. వలె, 9-00 ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)
[హైద్రాబాద్ మాత్రమే]

మధ్యాహ్నము: 11-45 హై. ఎ. వలె; 12-05 ప్రసార సమాప్తి.

12-30 హై. ఎ. వలె, 2-10 వాద్య సంగీతము, 2-20 హై. ఎ. వలె, 2-30 సమాప్తి

62.50 మీ. (4800 కిలో సై.)

సాయంత్రం: 5-30 హై. ఎ. వలె, 7-00 తె. వా: 7-15 హై ఎ.వలె. 9-15 వార్తలు, 9-20 విరామ సంగీతం: 9-30 హై. ఎ. వలె; 11-10 వాతావరణ సూచన. జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.1 మీ. (1420 కిలో సై)

ఉదయం 6-00 వందేమాతరం, మంగళ గానం; 6-40ఆం వా, 6-45 సంగీతామృతం; 7-00 తె. వా, 7-15 సంగీత మంజరి, 7-30 అఖిల భారత నాటక కార్యక్రమం- తమిళం; 8-00 ఆం. వా, 8-15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నము. 11-55 ప్రాంతీయ శెయిదిగళ్; 1-00 పాశ్చాత్యసంగీతం; 1-30 ఆం. వా, 1-40 హిం. వా, 1-50 తె. వా; 2-00 ప్రసార సమాప్తి.

(5-30నుండి6-40వరకు 60.98 మీ.సైగూడా)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 ఆం.వా, 6-05 ప్రాంతీయ శెయిదిగళ్, 6-20 స్థానిక ప్రకటనలు - కార్యక్రమ వివరణ; 6-45 వాద్య సంగీతం; 7-00 తె. వా; 7-15 కుటుంబ నియంత్రణ అవశ్యకత - ప్రసంగం, 7-30 రేడియో సంగీతసమ్మేళనం, 9-00 ఆం. వా. 9-15 వార్తలు, 9-20 విరామ సంగీతం, 9-30 రేడియో న్యూస్‌రీల్, 9-45 పాశ్చాత్యసంగీతం, 10-30 వాతావరణ సూచన- జన గణ మన- ప్రసార సమాప్తి.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం నవంబరు 1 వ తేదీ సాయంత్రం ఆంధ్రప్రదేశ్ అంతరిక్ష 10 వ వార్షికోత్సవం జరుపుకుంటుంది.

కిలో బియ్యం 87 పైసలకమ్ముతున్న ఆహార కార్పొరేషన్

తక్కిన చోట్లవలె 69 పైసల చొప్పునిచో ప్రజాప్రతిఘటన తప్పదని ఖమ్మంజిల్లా కమ్యూనిస్టునాయకుని హెచ్చరిక

ఖమ్మం, అక్టోబరు 27

ఖమ్మంలో ఆహార కార్పొరేషన్‌వారు ఇదివరకు అక్కుళ్లు కిలో 69 పైసలకు, కోయంబత్తూరుబియ్యంకిలో 74 పైసలకు అమ్మేవారు కాని సెప్టెంబరులో క్వింటాలుకు రు 14 లవంతున ధర హెచ్చించారు దీనివల్ల ప్రజల అవస్థలు మరీ హెచ్చాయి కార్పొరేషన్‌వారు ఈ ధోరణి మార్చుకొని వెనుకటి ధరలకు బియ్యం అమ్మనిచో ప్రజా ప్రతిఘటనను ఎదుర్కొనవలసి వస్తుందని హెచ్చరిస్తూ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ చుండూరు నరసింహారావు ప్రకటన చేశారు

అందులో యిలా వుంది.

"ఖమ్మంజిల్లాలోని అన్ని ముఖ్యపట్టణాలలోను పల్లె ప్రాంతాలలోను ఆహార కార్పొరేషన్ ద్వారా సప్లయి చేయు బియ్యం అక్కుళ్ళు కిలో 1 కి 83 పైసలుగాను కోయంబత్తూరు బియ్యం కిలో 87 పైసలుగాను అమ్మకం చేయబడుచున్నవి.

గత ఆగస్టు అఖరు వరకు అక్కుళ్ళు ధర 69 పైసలు గాను కోయంబత్తూరు బియ్యం 0.74 పైసలు గాను అమ్మబడినవి. కాని ఆకస్మాత్తుగా సెప్టెంబరు నెలలో కిలోకు 14 పైసలుగాను, క్వింటాల్‌కు 14 రూపాయలుగాను పెంచి, అమ్మకం చేయబడుచున్నవి. ఆకస్మాత్తుగా ఒక్కరోజులో క్వింటాల్‌కు 14 రూపాయలు పెంచి అమ్మినంత మాత్రాన ప్రభుత్వం కొనే ధరేమో మాత్రం ఏమాత్రం తేడా లేదు. ఈ రోజున కూడా మిల్లర్లనుండి క్వింటాల్ కోయంబత్తూరు బియ్యం కి 67-72 పైసలకు మాత్రమే యివ్వబడుచున్నవి. అంతేగాక రైతువద్ద తీసుకొనబడే ధాన్య ధరకూడా పెంచలేదు. లోగడ నిర్ణయించిన క్వింటాల్ 45 రూ. మాత్రమే ఇవ్వబడుచున్నవి.

ప్రభుత్వం పెంచిన బియ్యం ధరవల్ల ఉత్పత్తి చేయుచున్న రైతులు లాభంలేకుండా పోయింది. వినియోగదారులు అధిక ధరపెట్టి కొనవలసిన స్థితి ఏర్పడింది.

ఈ వ్యవహారమంతా చూస్తే ఆహార కార్పొరేషన్‌వారి అంతెరు గారదీ, వచ్చిదగా మోసం మాత్రమే కనపడుచున్నది

ఒకవేళ వారి వాదన ప్రకారం చూసినా బస్తాకు, 63 నుండి 81-50 పెంచవలసిన పని లేదు. మే నెల నుండి వారి స్టాకు ప్రారంభం అయినా యీ రోజున బస్తాకు 18-50 పెంచవలసిన అవసరం లేదు. దాని వల్ల ఆహార కార్పొరేషన్ వారు చెప్పుకుంటే నమూనాలు ప్రజల ప్రాధాన్యాన్ని వల్లార్చ లేవు.

మొత్తం ఆంధ్ర దేశమే అనావృష్టివల్ల గత సంవత్సరం పంటలు దెబ్బతిన్నాయనుకుంటే ఖమ్మం జిల్లా మరీ దారుణంగా కరువుకు గురి అయినది, పునాస పంటలు పోయినవి, వరి పంటకూడా పాలేసు లాంటి పెద్ద ప్రాణెష్టంక్రిందే పండకపోతే చిన్న చిన్నచెమ్మల సంగతి అడగవలసిన పనే లేదు.

ఖమ్మంజిల్లా తీవ్రమానికి గురి అయిన వివయాన్ని ప్రభుత్వంకూడ అంగీకరించింది.

ఈ ఏడు కూడా తొందరలో వర్షాలు కురియక పోవుటవలన పునాసపంటలు లేకగా సేయుట జరిగినది పెసర పూర్తిగా పోయినది. అనేకచోట్ల వేరుశనగ వస్తులేక కాయే దింపలేదు. జొన్న యరలు పూర్తవ లేదు. ఆకాశ వాయులు ఏ నాడో పోయినవి. చిన్న పెద్ద అనేక చెమ్మలలో నీరులేక వేసిన వరి పొలాలు ఎండి పోయున్నాయి పాలేసులంటి పెద్ద ప్రాణెష్టం క్రింద ఏనాడో పంటలు ప్రారంభించారు.యీ మధ్య అసలు చెమ్మలో నీరులేక నెలలో జీలు నీరే లేకుండా పోయినది. దానివలన పునాస పంటతోపాటు వరిఅత్యధికభాగం దెబ్బతిన్నది.

ఈ రకంగా ఖమ్మంజిల్లాలో అనావృష్టి వల్ల పంటలు పోయి రైతాంగం మోసిస్తూ ఉంటే వ్యవసాయ కూలీలకు పనులులేక ఉపవాసాలతోను చాలీచాలని తిండితోను కొనలేని పరిస్థితులలో పడి కొట్టిమిట్టాడుతున్న నేటి పరిస్థితులలో బియ్యం ధరను అకస్మాత్‌గా క్వింటాల్‌కు 14 రూపాయలు పెంచి దోపిడీదొంగలకంటే నేను మాత్రం ఏరకంగా తీసిపోలేదు అని ఫుడ్ కార్పొరేషన్‌వారు రుజువు చేసుకున్నారు.

ఇలాంటి ప్రజావ్యతిరేక, దురాశాపూరిత విధానాలద్వారా వినిమయదార్లనుండి కోట్లు రూపాయలు గడించదలచుకున్న ఫుడ్ కార్పొరేషన్ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను.

ప్రభుత్వం వెంటనే ఆహార కార్పొరేషన్ వారు అవలంబించే పాడుగొట్టి కార్యక్రమాన్ని రద్దుచేయకొనునట్లుగా లక్షలు ఊరి చేయవలసినదిగాను, లోగడవలెనే కిలో బియ్యం 69 పైసలు చొప్పున అమ్మకం ఏర్పాట్లు చేయవలసిందిగా కోరుచున్నాను.

ఈ విషయంలో ఖమ్మం కలెక్టరు తగిన చర్యలు తైకొని పెంచిన ధరను తగ్గించే ఏర్పాటు తై కృషి చేయ విజ్ఞప్తి చేయుచున్నాను.

జెకాతా గుంటూరు జిల్లాలోవలె ఇక్కడ కూడా కిలో బియ్యం 69 పైసలకే అమ్మించుటకు యీ నెలఖరు లోగా తగిన చర్యలు తైకొనని యెడల ప్రజా ప్రతిఘటనకు ప్రజా అసంతృప్తిని తీవ్రస్థాయిలో ఎదుర్కొనవలసి ఉంటుందని హెచ్చరించు చున్నాను".

జిల్లా ఆహారకమిటీ సభ

ఖమ్మం, అక్టోబరు 27

ఖమ్మంజిల్లా ఆహార సలహాకమిటీ సమావేశం నవంబరు 3వ తేదీన సాయంత్రం 3 గంటలకు ఖమ్మంజిల్లా కలెక్టరు ఆఫీసులో జరుగుతుంది. (వి. వి.)

గిద్దలూరు తా॥ లో ధాన్యంపంపిణీలో పాలు

అధికారులతో చర్చలకు ఐక్యకమిటీ ఏర్పాటు

గిద్దలూరు, అక్టోబరు 27

కర్నూలుజిల్లా గిద్దలూరు పట్టణ ప్రముఖులు,ఎన్.జి.ఓ. రిజర్వేషన్‌కార్యాలయంలో 21 వ తేదీన ఆహారసమస్యపై చర్చించుటకు ఒకసభనుఏర్పాటుచేసారు. సమావేశమునకు శ్రీ విశదల రంగారెడ్డి (యం. యస్. సి.) అధ్యక్షత వహించారు. సమావేశ ప్రాముఖ్యం గురించి శ్రీ పూల సుబ్బయ్య (యం. యస్. ఏ.) పలువురు ప్రముఖులు ఉపన్యసించిన తదనంతరం ఈ క్రింది తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఈ తాలూకాలో ముంగారువంటలు వర్షాభావంవల్ల దెబ్బతిన్నందున ఆహార సమస్య అత్యంత క్లిష్టంగా వున్నది. ఇది రాబోవు మాసములందు మరింత తీవ్రము కాగలదని ఈ సభవారు ఆందోళన చెందుతున్నారు. ఆహార ధాన్యముల పంపిణీ విధానము ఈ తాలూకాలోను ప్రత్యేకంగా గిద్దలూరు పట్టణమందు లోపభూయిష్ఠంగా యున్నదని భావించుచూ ఆహారధాన్యములు దిగుమతులు పంపిణీ విధానము హోల్‌సేల్, రీటైల్ డీలర్ల ప్రవర్తన సక్రమముగా లేదని అభిప్రాయము జనాయున్నది. స్థానిక అధికారుల పంపిణీ అజమాయిషీ విధానము సక్రమముగా లేదని అభిప్రాయపడుతున్నాము. స్థానిక అవసరములకు తగిన రీతిగా తేలాంపుట ఈ సమయములో జరుగుటలేదు గనుక పై పుహరించిన సమస్యలను యిందుకు సంబంధించిన అధికారులతో సంప్రతింపులు జరిపి సంతృప్తికరమైన ఆహార విధానమును రూపొందించుటకు ఈ దిగువ సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేయుటకు తీర్మానించడమైనది.

శ్రీ ముత్తుముల భాస్కరరెడ్డి (గిద్దలూరు పంచాయతీ సమితి అధ్యక్షులు), శ్రీ కె.రంగస్వామి(కస్పినరు), శ్రీదస్పురి రంగస్వామిరెడ్డి (గిద్దలూరు పంచాయతి అధ్యక్షులు), శ్రీ జాటి శెట్టి సంజీవరాయుడు (గిద్దలూరు పట్టణ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి) శ్రీ ఓ. నారాయణరెడ్డి (అడ్వొకేట్). (వి.వి.)

ద్రోణాచలం సమితి ఉపాధ్యాయ సభ

ద్రోణాచలం, అక్టోబరు 23

అక్టోబరు నెల 16 వ తేదీన సమితి అధ్యక్షులు శ్రీ వి యస్. రామకృష్ణారెడ్డి అధ్యక్షతన కర్నూలుజిల్లా ద్రోణాచలం సమితి ప్రాథమికోపాధ్యాయ 5 వ మహాసభ జరుపబడింది. సభకు శ్రీ వి విజయరామరాజు ఎం. యస్. సి. శ్రీ కె వి. సుబ్బయ్య, (కార్యదర్శి జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘం) శ్రీ ఎం. మద్దులేటి (అధ్యక్షులు జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘం) మొదలగువారు, సమితి అధికారులు హాజరయ్యారు

ఉదయం 9 గంటలకు శ్రీ జొన్నలగడ్డ ధర్మనాభయ్యచేతకావిష్కరణజరిగింది. తర్వాత శ్రీ విజయరామరాజు అధ్యక్షతన ప్రతినిధుల సమావేశం జరిగింది.

ఆయన ఫెడరేషన్ విధాన ప్రకటనను, ఉపాధ్యాయులసమస్యలను, కొఠారికమిషన్, పే కమిషన్ విషయాలను, భవిష్యత్ పోరాట కార్యక్రమమునుగూర్చి మాట్లాడారు.

నూతన సంవత్సరమునకుగాను క్రింది వారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

ఎస్. ఇబ్రహీం సాహెబ్ అధ్యక్షులుగాను, ఎం. డి. ఇబ్రహీం, శ్రీ జి. స్వామిదాసు ఉపాధ్యక్షులుగాను, శ్రీ కె. కర్రెన్న ప్రధాన కార్యదర్శిగాను, శ్రీ ఎస్. వీరసుబ్బయ్య, శ్రీ జి. గోవిందప్పలను సహాయకార్యదర్శులుగాను, మరికొందరిని సభ్యులుగాను ఎన్నుకొన్నారు.

తర్వాత జరిగిన సమావేశములో ఆ మోదించారు.

పోలవరం వైద్యోద్యోగ సంఘ కార్యవర్గం

పోలవరం, అక్టోబరు 23

ఎటిపు గోదావరిజిల్లా పోలవరం మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్‌కు ఈ క్రింది వారిని కార్యవర్గంగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైనది.

అధ్యక్షులు శ్రీ అక్కిన వీరుకొండలు, కార్యదర్శి శ్రీ కె మోహనరావు, కోశాధికారి - శ్రీ పి' సాంబశివరావు.

అమలాపురంలో బంద్ నిర్వహణకై కమిటీ ఎన్నిక

అమలాపురం, అక్టోబరు 27

అమలాపురంలో అఖిలపక్ష సదస్సు రిపబ్లికన్ పార్టీ నాయకులు శ్రీ వి. వి. రమణయ్య అధ్యక్షతన శెట్టిబలిజ సంఘ కార్యాలయంలో 24 న జరిగినది. సమావేశములో జిల్లా సమర సమితి కమిటీ సభ్యులు శ్రీ ఇసుగంటి నారాయణరావు హాజరై బంద్ వుద్యమ ప్రాముఖ్యతపైన బక్క ఆంధ్రోళన ప్రాముఖ్యతపైన వివరించారు. శ్రీయుతులు చింతలపల్లి కృష్ణమూర్తి, నరెళ్ల రామారావు రెడికొండలరావు అంగాని వెంకటేశ్వరరావు వనవర్లనుబ్బారావు. వి.ఆశీర్వాదం ఎ.వి.ఎస్. నుప్రహ్మణ్యం. యస్. సూర్యనారాయణ మాట్లాడారు. తొలుత ఇంతవరకు సాగించిన కార్యకలాపాలపై శ్రీ మేడిదచిన సుబ్బారావు వివరించారు. అమలాపురం తాలూకాలోబంద్ నిర్వహణకుగాను 15 మందితో కార్యాచరణ సమితిని ఎన్నుకొన్నారు. సమితి కన్వీనర్లుగా శ్రీ మేడిదచిన సుబ్బారావు, శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి శ్రీ నరెళ్ళ రామారావు, శ్రీ వి. ఆశీర్వాదంలను ఎన్నుకొన్నారు. (ఎ.వి.)

మద్రాసులో సోవియట్ విద్యావేత్తలు

మద్రాసు, అక్టోబరు 24

ఈ నెల 19వ తేదీన భారత దేశానికి వచ్చిన ముగ్గురు సభ్యులగల సోవియట్ అజర్‌బైజాన్ విద్యావేత్తల ప్రతినిధివర్గం ప్రస్తుతం మద్రాసులోని విద్యా సంస్థలను సాంస్కృతికంగా ముఖ్యమైన ప్రదేశాలను సందర్శిస్తున్నారు.

అజర్ బైజాన్ విద్యామంత్రిత్వ శాఖలో విజ్ఞాన శాస్త్ర బోధన సంస్థల అధికారి, అజర్ బైజాన్ విద్యామంత్రిత్వ కమిటీ సభ్యులు అయిన ఆర్. ఎ. రజబోవ్ ఈ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తున్నారు. తాము ఇంతవరకు చూచినవాటిలోబట్టి భారతదేశం ఒక గొప్ప ప్రాచీన సంస్కృతిగల దేశమని తెలుసుకున్నామని; భారత ప్రజలు చాలా కష్టపడి పనిచేస్తారని ఆయన అన్నారు.

తమ దేశంలో విద్యాబోధన ఉచితమని అన్ని విషయాలూ అయా జాతీయ భాషలలోనే బోధించబడతాయని, దానివల్లనే తమ దేశం గొప్ప ప్రగతిని సాధించ గల్గిందని హాజీ రజబోవ్ చెప్పారు.

ఆ ప్రతినిధి వర్గంలో సభ్యులుగా వున్న మిగతా ఇరువురి పేర్లు ఎమ్. జె. బెర్తాషి. ఎస్.జడ్. ఇబ్రగిమోవ్. బెర్తాషి, నకిచెవాన్ అటానమస్ రిపబ్లిక్‌లో విద్యామంత్రి. ఇబ్రగిమోవ్ అజర్‌బైజాన్ ఉన్నత పెడాగాజీ హాలు ప్రిన్సిపాల్. ఒక నూతన పారిశ్రామిక కేంద్రంలోవున్న ఈ పాఠశాలలో దాదాపు వెయ్యిమంది విద్యార్థులున్నారు

ఈ ప్రతినిధివర్గం [illegible] బొంబాయి రాష్ట్రానికి వెళతారు. [illegible] సోవియట్ సాంస్కృతిక ఆదానప్రదాన కార్యక్రమాన్ని అనుసరించి వారు ఈదేశంలో రెండు నెలపాటు యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ అతిథులుగా వుంటారు.

బ్లాక్‌మార్కెట్‌లోకి వెళ్లనున్న 15 బస్తాల యూరియా పట్టివేత

ఒంగోలు, అక్టోబరు 23

గుంటూరుజిల్లా ఒంగోలు తాలూకా తట్టుం ఎల్లపాలెం కోఆపరేటివ్ సొసైటీలోకి 15 బస్తాల యూరియా సొసైటీ గోదాములనుండి ఒంగోలు బ్లాక్‌మార్కెట్‌కు రవాణా చేయుచుండగా పట్టుబడ్డాయి. క్రొత్త పట్టుం గ్రామవాసియైన శ్రీ కె లక్ష్మీనారాయణ, శ్రీ ఎం. సుబ్బారావు శ్రీ పి. యానాదిరెడ్డిగార్లు ఆ సమయమున అల్లూరు దగ్గరపట్టుకొని గ్రామస్థులనబడు స్వాధీనము చేసినగుంటూరు జిల్లా కలెక్టరు. ఒంగోలు డిప్టీ సూపరింటెండెంటు మొదలగు అధికారులకు తెలియజేశారు. సొసైటీవారు తమమీద కేసు లేకుండా చేసుకొనుటకు ప్రయత్నించుతున్నట్లు తెలుస్తున్నది.

చల్లపల్లిరాజా షష్టిపూర్తుత్సవంలో ప్రమాదం

ఒకరి మృతి

చల్లపల్లి, అక్టోబరు 27

చల్లపల్లిరాజా షష్టిపూర్తి పుత్సవం పూర్తి గింపుతో రాజాగారి ఎస్టేటులో ఒకటి జెడిపి జనంమీద పడ్డది, ఆ సందర్భంలో రైను మిల్లుమంచి ఇంటికి తిరిగివస్తూ పూరేగింపుకు పర్యాంగుదూరంలో నడచివస్తున్న కాటాఆమాని శ్రీ వాకా నాంచారయ్య అనే 45 ఏండ్ల వ్యక్తి, ఎద్దు తొక్కివేసినందున, అక్కడికక్కడే మరణించాడు. మరో ముగ్గురిని ఆసుపత్రికి సంపాదకేసు మాపికి ప్రయత్నం జరుగుతున్నది.

టీచర్ల పెన్షన్‌పై మరికొన్ని వివరాలు

ప్రొద్దుటూరు, అక్టోబరు 23

జానపమండలి సభ్యుడు 'ఉపాధ్యాయ' పత్రికా సంపాదకుడు శ్రీ వి.విజయరామరాజు ఎం. ఎల్. సి. క్రింది ప్రకటన చేయుచున్నారు.

"1-4-1961 ముందు రిటైర్ అయిన టీచర్ల పెన్షన్ మంజూరు విషయంలో కొద్దిరోజుల క్రితం నేను ఒక ప్రకటన యిచ్చి వుంటిని. అందులో విద్యాశాఖ డైరెక్టరు నిర్దేశించిన 31-3-66 తేదీగా దరఖాస్తులు పెట్టుకున్న వారికి మాత్రమే, ప్రభుత్వం ఆర్థిక సహకారం చేస్తుందని వ్రాసియుండెను. కాని విజ్ఞప్తుల తర్వాత ప్రభుత్వం తేదీ నిమిత్తం లేకుండా, ఎప్పుడు దరఖాస్తు చేసినారనే 1-4-'61 ముందు రిటైర్ అయిన టీచర్ల కందరకు ఆర్థికసహాయము చేయుటకు 17-10-'66 నాడు ఉత్తర్వు [illegible] కాన మనం. దరఖాస్తు చేయువారు కూడా దరఖాస్తు ఫారాలను పూర్తిచేసి జిల్లా విద్యాశాఖాధికారులకు సంపుకొనవచ్చును' అట్టివారికికూడా తప్పక ఆర్థిక సహాయం లభిస్తుంది." (వి. వి.)

45 లక్షల జనాభాగల అజర్ బైజాన్‌లో 15 యూనివర్శిటీలు

మద్రాసు పత్రికా గోష్ఠిలో రజబోవ్ వెల్లడి

మద్రాసు, అక్టోబరు 27

"అక్టోబరు విప్లవానికి పూర్వం అజర్ బైజాన్ వెనుకబడిన దేశంగావుండేది. కాని, అత్యల్పకాలంలోనే అది, ఆధునిక పరిశ్రమలతోనూ, ఆధునిక వ్యవసాయంతోనూ కూడిన దేశంగానూ, చేలాది జాతీయ మేధావులతో కూడినదేశంగానూ తయారైంది. విద్యాబోధన ఉచితంగానూ, స్థానిక, జాతీయ భాషలనూనొసాంధవబడింది"అని అజర్‌బైజాన్ విద్యామంత్రిత్వశాఖ విద్యాకమిటీ అధ్యక్షులు ప్రస్తుతం భారతదేశంలో పర్యటిస్తున్న అజర్‌బైజాన్ విద్యావేత్తల ప్రతినిధివర్గ నాయకులు అయిన రజబోవ్ నిన్న మద్రాసు విశ్వవిద్యాలయ అతిథి గృహంలో జరిగిన పత్రికా విలేకరుల గోష్ఠిలో చెప్పారు. ఈ ప్రతినిధివర్గం భారత - సోవియట్ సాంస్కృతిక, వైజ్ఞానిక ఆదాన ప్రదాన కార్యక్రమాన్ని అనుసరించి భారత విశ్వవిద్యాలయ గ్రాంట్స్ కమిషన్ అతిథులుగా మన దేశానికి వచ్చింది.

ఆయన ఇలా అన్నారు:

45 లక్షల జనాభామాత్రమేగల అజర్‌బైజాన్ రిపబ్లిక్‌లో నేను 15 విశ్వ విద్యాలయాలు, ఉన్నత విద్యాసంస్థలు వున్నాయి, ఆ రిపబ్లిక్‌కు ఒక ప్రత్యేక విజ్ఞానశాస్త్ర పరిషత్తుకూడా వుంది. దాని అధ్యక్షుడు క్రింద 61 పరిశోధక సంస్థలు పనిచేస్తున్నాయి ఆ రిపబ్లిక్‌లో 80 సాంకేతిక కళాశాలలు, 60 సాంకేతిక పాఠశాలలు వున్నాయి. పదవ తరగతి వరకూ విద్యాబోధనచేసే పాఠశాలలు 4,500 వున్నాయి. వాటిలో 2 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఆ రిపబ్లిక్‌లో నేను 60 వేల మంది ఉపాధ్యాయులు, 10 వేల మంది డాక్టర్లు వున్నారు.

23 విదేశాలకు చెందిన 50 మంది విద్యార్థులను అజర్‌బైజాన్ ఉన్నత విద్యాబోధన చేస్తోంది అజర్‌బైజాన్ ముఖ్య పట్టణమైన బకూలోని చదువు ఎక్కడమో వారా మంది భారతీయ విద్యార్థులు, సాంకేతిక విషయాలలో శిక్షణ పొందుతున్నారు. అజర్‌బైజాన్ సెకండరీ పాఠశాలలో భారతదేశపు చరిత్ర, భూగోళం అర్థశాస్త్రంగూడా బోధించబడుతున్నాయి అని రజబోవ్ వివరించారు.

ఉన్నత విద్య, సామాన్య పౌరునికి వారా ఎలా అందుబాటులోకి వచ్చింది అన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ ఆయన, విద్యాబోధనను ఉచితం చేయడం, అన్ని సాయిలలోనూ స్థానిక భాషలోనే విద్యాబోధన చేయడం అందుకు సహాయ పడిందని చెప్పారు.

ఈ ప్రతినిధివర్గంలోనే మరొక సభ్యులైన ఎమ్. జె. బెర్తాషి. ఒక రష్యన్ కుటుంబంనుంచి వచ్చారు. స్థానిక భాషలోనే విద్యాభ్యాసం చేశారు. నేను ఆయన సహచరిని మన రిపబ్లిక్ విద్యామంత్రిగా వున్నారు.

అజర్‌బైజాన్ పాఠశాలల్లో 2 వ తరగతి నుండి రష్యన్ భాషకూడా నేర్పబడుతుంది. అందువల్ల స్థానిక భాషలోనే విద్యాభ్యాసం చేసినవారికి ఇతర రిపబ్లిక్‌లలో ఉన్నతవిద్య నభ్యసించడానికికూడా వీలవుతోంది.

అజర్‌బైజాన్ పాఠశాలల్లో 900 మంది విద్యార్థులు చదివేవికూడా వున్నాయి. ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు చొప్పున వుంటారు.

సోవియట్ యూనియన్‌లో విద్యాబోధన నామమాత్రం కాదు. పాఠశాలలు, కాలేజీలు బయటికివెళ్ళి - అంటే పరిశ్రమలతోనూ వ్యవసాయంతోనూ - సన్నిహిత సంబంధం కలిగివుంటాయి" అని ఆయన చెప్పారు.

భీమవరం కాలేజీలో కలతలు

భీమవరం, అక్టోబరు 23

భీమవరం కాలేజీలో ఈ మధ్య చెప్పరానంత కలతత్వం, గ్రూపులు బలంగా ఏర్పడినవనీ దీనివల్ల విద్యార్థులకు నష్టమంగా పరిణమిస్తుందు లేదని తెలియుచున్నది ఇటీవల కాలేజీలో కొందరు విద్యార్థులు అధ్యాపకులను అల్లరిచేయడం దాదాపు కాలేజీలో అశాంతి వాతావరణం బయలుదేరడం, కాలేజి ప్రిన్సిపాల్ అడ్డగించి విద్యార్థులను సస్పెండు చేయడం జరిగింది

విద్యార్థులు అడుగుతున్నారు కాలేజీ పోషకులు కాబట్టి నమ్మి చేసి ప్రిన్సిపాల్‌చే సస్పెండ్ ఆర్డరును రద్దుచేయించుకొన్నారు: ప్రిన్సిపాల్ అసమర్థతవల్ల భీమవరం కాలేజీలో కొందరు అధ్యాపకులను సరిఅయిన రక్షణ లేకుండా పోయిందని చెప్పుచుంటున్నారు. (వి. వి)

కైఫియత్తులు

శ్రీ చంద్ర పుల్లారెడ్డికి కొన్ని ప్రశ్నలు

అయ్యా,

'విశాలాంధ్ర' పత్రికా ముఖంగా నా పాత స్నేహితులైన శ్రీ చంద్ర పుల్లారెడ్డిగారికి కొన్ని ప్రశ్నలడగదలచాను.

జనశక్తి దినపత్రిక ప్రారంభోత్సవ సందర్భంలో శ్రీ చంద్రయ్యగారు మాట్లాడుతూ అంతర్జాతీయ కమ్యూనిస్టు వివాదం పాలా తీవ్రమౌతూన్నదనీ సోవియట్ చైనా పార్టీలలో ఏ ఒక్క పార్టీపైనా గుడ్డిద్వేషంగానీ గుడ్డిభక్తిగానీ తమవిధానం కాదనీ తమ పత్రిక అలాగే నిర్వహింపబడుతుందనీ అన్నారు. ఎన్నికల అనంతరం ఈ వివాదంలో తమ వైఖరేమిటో నిర్ణయించుకోగలమన్నారు.

అయితే తమ వైఖరేమిటో ఆ పత్రికలోనే శ్రీ చంద్ర పుల్లారెడ్డిగారి 'ప్రపంచ కార్మికులారా ఏకంకండి' అన్న వ్యాసం నిరూపించింది. అయినప్పు నేను వ్రాస్తించే దేమంటే మీ వైఖరేమిటో స్పష్టంగా ప్రజలముందర పెట్టవలెని గతి ఎందుకొచ్చినట్లు? అంతర్జాతీయంగా తామొక నిర్ణయానికి రాలేదనే దాగుడుమూత లెందుకని? మీపత్రికల్లో వ్రాసేవాన్ని నోటితో చెప్పవలెని దుస్థితిలోనిద్దారనేది వాస్తవం కాదా? స్వచంగా చైనా పిదానం మాది అని చెప్పుకొనే ధైర్యంలేని కమ్యూనిస్టులు మీరు విప్లవం సాధిస్తారా?

వారిది చైనావిధానంఅని ఎవరన్నా అంటే వారిని ప్రభుత్వ ఏజంటు అనేది మీమార్గం. స్పష్టంగా చైనానాయకత్వాన ప్రపంచకార్మిక వర్గం నడవబడే రోజు అనన్నమైందని శ్రీ పుల్లారెడ్డివ్రాశారు.

మీపార్టీలోనే ఇంకా అనేకమందిముఖులు జ్యోతిబాసు,నిరంజనసేన్ వంటివారు ఇందుకు తయారుగా లేకపోవడమేనేది, స్పష్టంగా అగుపడుతూవుంది. జ్యోతిబాసు, నిరంజనసే

కాంగ్రెసును ఓడించటం కమ్యూనిస్టుపార్టీప్రధానలక్ష్యం

శ్రీ రాజేశ్వరరావు పత్రికాగోష్ఠి

గుంటూరు అక్టోబరు 21

అన్ని ప్రతిపక్ష పార్టీలకు సహాయ సంపత్తులను అందజేస్తూ, ఎన్నికలలో కాంగ్రెస్‌ను ఓడించడమే భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన లక్ష్యమని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావు నేడిక్కడ అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చి 19సంవత్సరాలు గడచినా, సామాన్య మానవుని సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించలేక వైఫల్యం చెందింది కాగా బ్రిటన్ పాలన అవశేషాలైన, నిరంకుశ చర్యలనే అనుసరిస్తూన్నది అందువల్ల దేశాన్ని పరిపాలించే నైతిక అధికారం కాంగ్రెస్‌ప్రభుత్వానికి లేదు" అని నేడిక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ అన్నారు

కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో కనీస కార్యక్రమంపై వామపక్షపార్టీలు సమకృత పరుచుతున్న దృష్ట్యా ఆ రెండు రాష్ట్రాలలో కాంగ్రెసు గద్దె దింపగలమని విశ్వసిస్తున్నామని అన్నారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీలకు భారత కమ్యూనిస్టుపార్టీ వైఖరిని గురించి ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ అన్ని ప్రతిపక్షపార్టీలకు సహాయాన్ని అందచేస్తూ, ఎన్నికలలో కాంగ్రెసును ఓడించాలన్నదే భారత కమ్యూనిస్టుపార్టీ ముఖ్య లక్ష్యమని శ్రీ రాజేశ్వరరావు అన్నారు

కాంగ్రెస్‌లోని ప్రగతిశీల అభ్యర్థులపట్ల భారత కమ్యూనిస్టుపార్టీ వైఖరి గురించి అడిగినప్పుడు కమ్యూనిస్టుపార్టీ చర్చించలేదని అన్నారు.

బొంబాయి జౌళికార్మికుల నిరసన

బోనసు నిర్ణయానికి వ్యతిరేకంగా

బొంబాయి, అక్టోబరు 29

బొంబాయి జౌళిమిల్లు యజమానులు, ఐ.ఎన్.టి.యు.సి ఆధ్వర్యానగల రాష్ట్రీయ మిల్లు మజ్దూర్ సంఘం నిర్ణయించిన బోనసు మొత్తాలను నిరసనగా మిల్లు యజమానులు యిచ్చిన బోనసు బోనెన్సను గిర్నికాంగార్ యూనియన్‌కు చెందిన జౌళి కార్మికులు తిరస్కరించారు.

నిరసన సూచకంగా బోనసు బోనెన్సను తీసుకోనుటకు నిరాకరించ వలసిందిగా యూనియన్ చేసిన విజ్ఞప్తి మేరకు కార్మికులు పైవిధంగా నిరాకరించారు

సుమారు 80 మిల్లులలో పనిచేసే ఎనభైవేల జౌళికార్మికుల్లో 19 మిల్లులకు చెందిన వారు మాత్రమే బోనసు బోనెన్సు తీసుకున్నారనీ, వారు అందివచ్చిన తీసుకునే బోనసు కంటె ఎక్కువగా బోనసు ముట్టిందని గిర్నీ కాంగార్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. జి పాట్కర్ చెప్పారు.

ఎదికొండు మిల్లుల చెందిన కార్మికులకు బోనసు అంటే ఒక్కటెలకు 30 మిల్లులకు చెందిన 70 వేల మంది కార్మికులు బోనెన్సు తీసుకోడానికి నిరాకరించారనీ ఆయన తెలియజేశారు

ప్రభుత్వం నిర్ణయించిన మిల్లులో కార్మికులకు బోనసు ప్రకటించవలసిందే అందువల్ల ఆ మిల్లులోని కార్మికులు హోం మంత్రి దేశాయి వద్దకు ప్రదర్శన జరుపుతూంటా రాయబారం పెట్టారనీ చెప్పారు మిల్లుమంత్రి ఎట్టకేలకు లేనందున హోం మంత్రి వద్దకు రాయబారం పెట్టుతున్నారని కూడా ఆయన చెప్పారు

రేపు నిరసనగా ఒకరోజు కార్మికులు సమ్మెచేస్తారని కూడా ఆయన తెలియజేశారు

90 శాతం కార్మికులు బోనసు బోనెన్సును తీసుకుని, బోనసు యిచ్చినందువల్ల సంతృప్తిని వెల్లడించినట్లు రాష్ట్రీయ మిల్లుమజ్దూర్ సంఘం అత్మ సంతృప్తికోసం ప్రచారం చేసుకుంటోంది

సోవియట్ ప్రధాని కోసిగిన్ భారత

పర్యటనసమా హాలు

త్వరలో తేదీ ప్రకటన

కాబూల్, అక్టోబరు 21

సోవియట్ ప్రధాని కోసిగిన్ భారత దేశంలో పర్యటించే తేదీని త్వరలోనే ప్రకటిస్తారని ఇక్కడి భారతీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది

వచ్చే నవంబరులోగాని లేక డిసెంబరులోగాని ఆయన భారతదేశంలో పర్యటించవచ్చునని మాత్రం తెలుస్తున్నది ప్రధాని మంత్రియిచ్చిన నివేదికను తర్వాత భారత రాష్ట్రపతి జవహర్‌లాల్ నెహ్రూకు పంపించారని

భారత రాయబారి కేవల్‌సింగ్‌తో కోసిగిన్ క్రెమ్లిన్ భవనంలో నేడు సమావేశం జరిపారు

నర్సారావుపేట హోటళ్ల మూసివేత

నిరసనగా హోటల్ కార్మికుల నిరాహారదీక్ష

(విశాలాంధ్ర విలేకరి)

నరసరావుపేట, అక్టోబరు 30

ధరల పెరుగుదలకు అనుగుణంగా వెతనాల హెచ్చింపు నష్ట ప్రకారం 8 గంటలు పని, సెలవులు, ప్రావిడెంట్‌ఫండు వగైరాలు అమలుజరిపేటటం వంటి కోర్కెలతో హోటల్ కార్మికులు చేస్తున్న ఆందోళనను హోటల్ యజమానులు లక్ష్యపెట్టకుండా, నోటీసు కూడా ఇవ్వకుండా హోటళ్లను మూసివేశారు. సుమారు 100 మంది హోటల్ కార్మికులను నిరుద్యోగులుగా చేశారు

ఈ వివాదం పరిష్కారానికి స్వతంత్ర పార్టీ, జనసంఘం, సంయుక్త సోషలిస్టు పార్టీ, కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ ప్రముఖులు జరిపిన రాజీ ప్రయత్నాలు హోటల్ యజమానులు మొండివైఖరి వలిలంగా విఫలమయ్యాయి

ఆర్. టి. టి. డి వై. ఎస్. సి., తదితర అనుబంధాలు ఈ విషయంలో జరిపిన రాజీ ప్రయత్నాలను కూడా హోటల్ యజమానులు నిష్ఠురం చేశారు

తమ న్యాయమైన కోర్కెల సాధనకు మరొక మార్గంలేక హోటల్ వర్కర్స్ యూనియన్ కార్యకర్తలు శ్రీయుతులు కన్నన్, ఎస్. పాండురంగారావు, ఎస్ మణి ఇ నారాయణరావు, సి. హెచ్. వెంకటేశ్వరరావు, పి ధాన్ వృష్ణ ఎం నారాయణ, పూర్తోను దాయన్న నిన్నటినుంచి డిప్యూటీ కలెక్టరు కార్యాలయం ఎదుట నిరాహారదీక్ష సాగిస్తున్నారు.

పెల్లుబుకుతున్న మహోద్యమం

(1 వ పేజీ తరువాయి)

300 మంది అమృతరావు నిరాహార దీక్షకు సానుభూతి తెలుపుతూ సమ్మెచేశారు

వారు కళాశాల వద్దనుండి నినాదాలు చేసుకుంటూ ఏలూరోడు, తదితర ప్రధాన వీధులలో ఊరేగింపు జరిపారు.

నిర్ణయంలో జాప్యంజరిగితే ఆంధ్రరాష్ట్ర సాధన పోరాటం నాటి పరిస్థితి పునరావృతం

కాంగ్రెస్ శాసనసభ్యుని హెచ్చరిక

నాదెండ్లపోట అక్టోబరు 21

విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పే నిర్ణయాన్ని కేంద్రం సత్వరం తీసుకోవాలని డిమాండ్ చేసేందుకు నేడిక్కడ ఎడిసే శాసన సభా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను వెంటనే ఏర్పాటుచేయవలసినదిగా కోరుతూ కాంగ్రెస్ శాసనసభ్యులు మహమ్మద్ ఇస్మాయిల్ నేడిక్కడి ఎత్తికా ప్రకటనద్వారా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఇస్మాయిల్ తన పత్రికా ప్రకటనలో ఈవిధంగా పేర్కొన్నారు

"విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పే విషయమై కేంద్రప్రభుత్వం సత్వర నిర్ణయాన్ని గైకొనాలని డిమాండ్‌చేస్తూ శ్రీ అమృతరావు ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించిన కారణంగా రాష్ట్రంలో ఏర్పడిన తీవ్ర ఎరిస్థితిని ఎరిగించేందుకు రాష్ట్ర శాసనసభా కాంగ్రెస్‌పార్టీ అల్పసంఖ్యాక సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతున్నాము విశాఖకు ఉక్కుఫ్యాక్టరీవంటి ప్రధాన సమస్యపై ఇక ఎటువంటి జాప్యం లేకుండా, శాసనసభా కాంగ్రెస్‌పార్టీ ఏకగ్రీవ నిర్ణయానికి రావలసివుంది ఆంధ్రప్రదేశ్‌కో ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పే విషయంలో జాప్యం జరిగిన ఎడలో ఆంధ్రరాష్ట్ర సాధనకు పొట్టి శ్రీరాములు నిరాహారదీక్ష జరిపి నట్టివలె ఎరిస్థితులు ప్రమాదకరంగా ఎరిణ మించగలవని భావిస్తున్నాను

ఆవసరమైతే, పార్లమెంటులోని శాసన సభలోని కాంగ్రెసు సభ్యులంతా మూకుమ్మడిగా రాజీనామాలు పెట్టేందుకు సంసిద్ధంగా ఉండాలని కోరుతున్నాను ఆంధ్రప్రజల న్యాయమైన కోర్కెను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఆమోదించగలరని భావిస్తున్నాను

ప్రదేశ్ మార్క్సిస్టు కమ్యూనిస్టు కమిటీ ప్రకటన

విజయవాడ, అక్టోబరు 21

విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పే విషయమై కేంద్రప్రభుత్వం సత్వర నిర్ణయాన్ని గైకొనాలని డిమాండ్‌చేస్తూ శ్రీ అమృతరావు ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించిన కారణంగా రాష్ట్రంలో ఏర్పడిన తీవ్ర ఎరిస్థితిని ఎరిగించేందుకు రాష్ట్ర శాసనసభా కాంగ్రెస్‌పార్టీ అల్పసంఖ్యాక సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతున్నాము విశాఖకు ఉక్కుఫ్యాక్టరీవంటి ప్రధాన సమస్యపై ఇక ఎటువంటి జాప్యం లేకుండా, శాసనసభా కాంగ్రెస్‌పార్టీ ఏకగ్రీవ నిర్ణయానికి రావలసివుంది ఆంధ్రప్రదేశ్‌కో ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పే విషయంలో జాప్యం జరిగిన ఎడలో ఆంధ్రరాష్ట్ర సాధనకు పొట్టి శ్రీరాములు నిరాహారదీక్ష జరిపి నట్టివలె ఎరిస్థితులు ప్రమాదకరంగా ఎరిణ మించగలవని భావిస్తున్నాను

ఆవసరమైతే, పార్లమెంటులోని శాసన సభలోని కాంగ్రెసు సభ్యులంతా మూకుమ్మడిగా రాజీనామాలు పెట్టేందుకు సంసిద్ధంగా ఉండాలని కోరుతున్నాము ఆంధ్రప్రజల న్యాయమైన కోర్కెను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఆమోదించగలరని భావిస్తున్నాను

ఆంధ్రప్రదేశ్ ఫ్యాన్సీ వర్తకుల మహాసభ ప్రారంభం

విజయవాడ, అక్టోబరు 29

ఆంధ్రప్రదేశ్ స్టేషనరీ అండ్ ఫ్యాన్సీ వర్తకుల సమాఖ్య ఆధ్వర్యంలో నేడిక్కడ రైల్‌మిల్లర్సు అసోసియేషన్ హాలులో ఆంధ్రప్రదేశ్ ఎరిశమల, వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ ఎ. యస్. రాజగోపాల్ అధ్యక్షతన ప్రారంభమయింది.

ఈ మహాసభకు భీమవరం వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీ బంగారురాజు ప్రారంభిస్తూ వ్యాపారస్థులకు ప్రభుత్వం న్యాయం కలిగించాలని కోరుతూ, దరలబట్టీని ప్రకటించడం అవరణ సాధ్యంకాని విషయమని అన్నారు.

ఈ మహాసభలో విజయవాడ వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీ వచ్చిపులుసు వెంకటరత్నంరావు మాట్లాడుతూ, ఎభుత్వం వ్యాపారస్థులకు తక్కువ లాభాన్ని, అధికాలాభాన్ని కట్టబెడుతున్నదని. విజయవాడలో కిలో బియ్యం ధర 63 పైసలకు కమ్యూనిస్టులు ఆందోళన చేస్తేనేగాని తగ్గని పరిస్థితి యేర్పడిందని అన్నారు.

ఈ సభలో స్థానిక శాసనసభ్యులు శ్రీ టి వి యస్, చలసానిరావు ఆంధ్రప్రదేశ్ వాణిజ్య మండలి కార్యదర్శి శ్రీ రెబెల్లాలు ప్రసంగించారు.

ప్రథమంలో అహ్మద్ సంఘ కార్యదర్శి శ్రీ కె వి సుబ్బారావు స్వాగతం చెప్పారు.

మహాసభకు వచ్చిన సందేశాలను శ్రీ యం. దొరైకణ్ణన్ చదివారు.

శ్రీ వై. విరింజీరావు వందన సమర్పణతో సభ ముగిసింది

ఈ మహాసభ రేపుకూడ నాగుతుంది

(సి.వి.)

మలేషియాలో జాన్సన్ వ్యతిరేక ప్రదర్శకులపై పోలీసు కాల్పులు

ఒక యువకుని మృతి, 60 మంది అరెస్టు:

వియత్నాంలో అమెరికా దురాక్రమణకు ప్రజల నిరసన

కౌలాలంపూర్, అక్టోబరు 30

అమెరికన్ అధ్యక్షుడు జాన్సన్ నేడిక్కడికి వచ్చిన సందర్భంగా వియత్నాంలో అమెరికా దురాక్రమణయుద్ధాన్ని ఖండిస్తూ వామపక్ష పార్టీలు జరిపిన ప్రదర్శనపై పోలీసులు కాల్పులు జరిపి ఒక యువకుణ్ణి ఆహుతి తీసుకొన్నారు 62 మంది ప్రదర్శకులను అరెస్టు చేశారు.

అమెరికా అధ్యక్షులు జాన్సన్ మలేషియా పర్యటన నిమిత్తం బ్యాంకాక్‌నుండి నేడిక్కడికి వచ్చారు ప్రభుత్వ నైతికులు పిరంగి వందనం సమర్పించి విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు. ఈసందర్భంలో అమెరికా వ్యతిరేక ప్రదర్శనలను నివారించే నిమిత్తం ప్రభుత్వ బలగాలు గత వారం రోజులుగా ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపై అనునిత్యమూ దాడులు కొనసాగిస్తూనే వున్నాయి నిన్న 70 మందిని పోలీసులు అరెస్టుచేశారు.

పోలీసులు పారిశాలలతోసహా అనేక ప్రాంతాలను గాలించి అమెరికా వ్యతిరేక పోస్టర్లనూ, బ్యానర్లనూ కరఎత్తారు వ్యతిరేకం చేసినవారు పిమానాశ్రయం నుండి ఎట్టుంటోకి గల 18 మైళ్ళ బాట పొడవునా రక్షణ వర్యాను కట్టుదిట్టం చేశారు

ఎన్ని రక్షణపేర్పాట్లుచేసినప్పటికీ, దమన కాండ కొనసాగించినప్పటికీ పీపుల్స్ ప్రోగ్రెసివ్‌పార్టీ తదితరవామపక్షపార్టీల నాయకత్వాన కౌలాలంపూర్‌లో నేడు బ్రహ్మాండమైన నిరసన ప్రదర్శన జరిగింది ఈప్రదర్శకులపై నగరపరిధ్యంలోనే పోలీసులకాల్పులు జరిపి ఒక యువకుణ్ణి పొట్టనపెట్టుకొన్నారు. 60 మంది ప్రదర్శకులను అరెస్టుచేశారు

ఆల్జీరియాలో బొమిదిన్‌కు ప్రతిఘటన

నానాటి పెరుగుతున్న సూచన

పారిస్, అక్టోబరు 30

ఆల్జీరియాలో బొమిదిన్ ప్రభుత్వ విధానాలకు నానాటా ప్రజలలోనూ, ప్రభుత్వ వర్గాలలోనూ ప్రతిఘటనహెచ్చుతూవుంది

ఒక ఏడాదిక్రితం బొమిదిన్, బెన్‌బెల్లా ప్రభుత్వాన్ని సైనిక తిరుగుబాటుద్వారా బలవంతాన అధికారంచేజిక్కించుకొని,బెన్‌బెల్లాను బందీచేసి, అభ్యుదయ శక్తులపై అనేక ఆంక్షలు విధించిన విషయం పాఠకులకు విదితమే.

ప్రస్తుతం ఆల్జీరియాలోని వార్తా పత్రికలపై సైతం బొమిదిన్ ప్రభుత్వం పోలీసు అజమాయిషీ తీవ్రతరం చేసింది.

దీనితో ఈ విధానాన్ని నిరసిస్తూ ఆల్జీరియా దినపత్రికల వ్యవహారాలను చూస్తే ప్రభుత్వ ప్రచారదారి అబ్దుల్ అజీజ్ బౌతాలెబ్ నిన్న ఒక ప్రకటన చేశారు బొమిదిన్ ఎదుత్వాన్ని వ్యతిరేకించే ప్రగతిశీల శక్తులతో తాము చేయుట కలుపుతున్నట్లు ప్రకటించారు.

ఈ ప్రకటనను ప్రెంచి వార్తా సంస్థ ప్రకటించింది. 'ఆల్జీరియాలో స్వేచ్ఛా స్వాతంత్ర్యాల విజయం కోసం పోరాడే వారికో చేయుట కలుపుటానికి నేను నిర్ణయించుకొన్నాను' అని అబ్దుల్ అజీజ్ ఈ ప్రకటనలో స్పష్టం చేశారు

అబ్దుల్ అజీజ్ బౌతాలెబ్ ఆల్జీరియా ప్రభుత్వ పత్రికాశాఖ డైరెక్టర్ మరియు ఆల్జీరియా వార్తాకేంద్రం సంఘప్రధాన కార్యదర్శిగాను ఉన్నారు

పత్రికలలో వచ్చే అన్నిరకాలవార్తలపై గత కొద్ది వారాలుగా పోలీసుల ప్రత్యక్ష యాజమాన్యం వహిస్తున్నారు, ఇది ఈ ప్రభుత్వ నిజ స్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నది 'అని ఆయన ప్రకటించారు

తాము ఆల్జీరియాను తిరిగివాదులుకోలేదని సైతం ఆయన ప్రకటించారు అయితే ఆయన ప్రస్తుతం ఎక్కడ ఉన్నదీ ఈ వార్తా సంస్థ పేర్కొనలేదు ఇటీవలనే చూస్తు జర్మనీలోజరిగిన అంతర్జాతీయ వాత్రికేయుల సమావేశంలో ఆయన పాల్గొనారు.

మిహిర్ సేన్ పనామా కాల్వ ఈత నిలిపివేత

కడుపులో నొప్పి కారణంగా

పనామా అక్టోబరు 30

36 మైళ్ళ పొడవుగల పనామా కాలువ ఈదటానికి 13 మైళ్ళవరకు పూర్తిచేసిన భారతీయ గజ ఈతగాడు మిహిర్ సేన్‌కు కడుపు నొప్పి వచ్చిన కారణంగా మధ్యలో తన సాహసయాత్రను నిలిపివేయవలసి వచ్చింది శ్రీ మిహిర్ సేన్‌కు ఆస్పత్రిలో చికిత్సలు చేస్తారు.

అతడు తిరిగి తన ఈతను ప్రారంభించే లేదని తెలుస్తోంది ఈరోజు నిర్ణయించుకుంటానని తెలియజేశాడు అతడు ఇప్పటికే 18 మైళ్ళు పైగా ఈదాడు

తొలి వార్తలు

పనామా, అక్టోబరు 31

పనామా కాలువను ఈదుతానని చేసిన ప్రకటన ప్రకారం భారత గజ ఈతగాడు మిహిర్ సేన్ ఈరోజు పసిఫిక్ మహాసముద్రం అట్లాంటిక్ సముద్రం వైపుకు ఈదుతూ ఈతను ప్రారంభించాడు.

అతడు మొత్తం 50 మైళ్ళు పైగా ఈదవలసి వున్నది రేపు సాయంత్రానికి ముగించే సంకల్పం అతడు భావించాడు.

పేర్ ఈత ప్రారంభించేముందు కాలువ ఉద్యోగి ఒకరు అతనికొలతలు తీసుకున్నారు.

అతని ఈతను సందర్శిస్తున్న వారిలో భారత రాయబారి నిహాల్‌సింగ్ గిల్‌కూడా వున్నారు వసిఫిక్ చేలకు మొత్తం 16 గంటల కాలం ఎక్కువలో ఎక్కువ తీసుకుంటుందని మిహిర్ సేన్ తెలియజేశారు

10½ రెండుకు మిహిర్ సేన్ 18 మైళ్ళు ఈదాడు.

ఆంధ్ర కార్మికులకు ఎపిటియు సిద్ధాన కార్యదర్శి పిలుపు

హైద్రాబాద్, అక్టోబరు 29

విశాఖ ఉక్కు ఫ్యాక్టరికై 16 రోజులుగా నిరవధిక నిరాహారదీక్ష కొనసాగిస్తున్న శ్రీ అమృతరావు దీక్షను బలపరుస్తూ ఎ. పి. టి. యు. సి. సంఘానికి చెందిన కార్మికవర్గం మొత్తంగా ప్రదర్శనలు, ఊరేగింపులు జరుపాలని ఎ. పి. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీయస్.సత్యనారాయణరెడ్డి ఒక ప్రకటనలో విడుదల చేశారు

పారిశ్రామికంగా వెనుకబడివున్న ఆంధ్రప్రదేశ్‌వంటి రాష్ట్రంతో ప్రభుత్వరంగం తరపున ఒక ఎరిశ్రమను నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యధోరణికి తన తీవ్ర నిరసనను తెలియజేశారు

ఆంధ్రరాష్ట్ర ఆవతరణ కొరకు ఆమరణ దీక్షచేసిన పొట్టి శ్రీరాములు కాలం నుండి నేటి కేంద్ర ప్రభుత్వం చూపుతున్న వ్యతిరేక విధానాన్ని అయన తన ప్రకటనలో ఖండించారు.

ఉక్కు ఫ్యాక్టరీ విషయమై ప్రధాని తదితరులకు తంతి

విజయవాడ, అక్టోబరు 30

విశాఖలో ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణాన్ని వెంటనే ప్రకటించాలని, శ్రీ అమృతరావు ప్రాణాన్ని కాపాడాలని విజయవాడ కోఆపరేటివ్ సెంటల్ బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నిన్న ప్రధానమంత్రి, రాధాకృష్ణన్, కామరాజ్ నాడార్, అశోక్‌మెహతా, శరీరాదారి, టి. ఎన్. సింగ్, సంజీవరెడ్డి కె. యల్ రావు కె రఘురామయ్య, వి యస్ మూర్తి, కాసు బ్రహ్మానందరెడ్డి, విశాఖపట్నం ఉక్కు కర్మాగార కార్యవరణసమితికి టెలిగ్రాములు పంపారు.

5వ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం విశాఖలోనే జరగాలని కోరుతూ నిర్మాణం చాలని నిరాహారదీక్ష చేస్తున్న అమృతరావు ఆరోగ్యం ఎట్లా తమ తీవ్ర ఆందోళనను కూడా టెలిగ్రామ్‌లలో తెలియజేశారు.

శాసనసభల్లో ప్రతిపక్షాల పట్ల స్పీకర్ల వైఖరి

యుద్ధరంగంలో శత్రువుతో పోరాడినట్లే వుండాలంటూ హుకుంసింగ్ హెచ్చరిక

న్యూఢిల్లీ, అక్టోబరు 29

నేడిక్కడ వివిధ రాష్ట్రాల శాసనసభల స్పీకర్ల, అధ్యక్షుల సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశం రెండు రోజులు జరుగుతుంది. పార్లమెంటులోను, రాష్ట్ర శాసనసభల్లోను క్రమబద్ధతని కాపాడ్డంపై యీ సమావేశం చర్చిస్తుంది

శాసన సభ నిబంధనలపట్ల విముఖత ప్రదర్శించేవారిపట్ల, రాజకీయ పార్టీలకు చెందిన సభ్యులు శాసనసభలకు హాజరు కాకుండా, అనిశ్చిత ఎద్దతుల్లో శాసన సభలను హోజుకొని సభ్యులపట్ల వర్తించి తీసుకోవలసిన చర్యలు తీసుకోడానికి సభలో స్పీకర్లకు గల అధికారంపై చర్చలు జరిగాయి.

రెండు జరిగే సమావేశంలో పార్లమెంటు సమావేశాలన్ని నిర్వహించేటప్పుడు స్పీకర్ల అధికారం, అలాగే ప్రభుత్వ, ప్రతిపక్షాల అధికారాలపై చర్చ జరుగుతుంది

శాసనసభల్లో తరచుగా గందరగోళాలు జరుగుతున్న దృష్ట్యా వాటిని యెదుర్కోడానికి ప్రభుత్వం స్వంత పార్లమెంటరీ విధానాన్ని రూపొందించుకోవాలని నేడు సమావేశ ప్రారంభంలో ప్రసంగిస్తూ లోక్‌సభ స్పీకరు హుకుంసింగ్ చెప్పారు, అందుకు అవసరమైన సలహాలను యివ్వవలసిందిగా సభ్యులను విజ్ఞప్తి చేశారు

దేశంలో రాజకీయ వాతావరణం త్వరితగతిని మారిపోతోందని "అది యింతకంటె మాత్రం అధికసంఖ్యాక బలంపై ఆధారపడి వుండదు 'ని చెప్పారు.

పార్లమెంటరీ ప్రతిపక్షాలను ఎదుర్కోడానికి తీవ్రమైన ఎత్తుకం ఏదీ అవసరం లేదనీ యుద్ధరంగంలో శత్రువుతో పోరాడిన ఎదుట్లోనే శాసనసభల్లోను, పార్లమెంటులోను ప్రతిపక్షాలతో పోరాడాలని అందుకు క్రియాశీలమైన సన్నాహాలు చెయ్యాలనీ హుకుంసింగ్ హెచ్చరించారు. ప్రభుత్వం సరియైనదని చెయ్యడం మాత్రమేకాక తాము పంచినదని చెప్తున్నట్లు ప్రచారం చేసుకోగల పరిస్థితిలో వుండాలని అన్నారు. ప్రతిపక్షాల్ని నిందించి ప్రయోజనం లేదన్నారు.

సభలు-సమావేశాలు

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన సమావేశం 1966 నవంబరు 5 న విజయవాడలో ఉదయం గం 10 నుండి సాయంత్రం గం 6 వరకు జరుగుతుందని ఎన్నాళ్లనుండో ఒక గంటసేపటికి ఎలా సంఘటన జరిపారు కేంద్ర కార్యదర్శి శ్రీపాదమాధవరావు ప్రకటిస్తున్నారు

ఎలాంటా జిల్లాలోని వివిధ నియోజకవర్గాలలో కమ్యూనిస్టు అభ్యర్థుల తుది నిర్ణయం ఉక్కు ఫ్యాక్టరీ ఆందోళన

4 వ తేదీ సాయంత్రం గం. 3 నుండి కార్యక్రమాలు జరుగుతుంది

* * * *

నెల్లూరుజిల్లా కమ్యూనిస్టు పార్టీ జిల్లా సమావేశం 1966 నవంబరు 5 న నెల్లూరులో జరుగుతుంది.

విశాలాంధ్ర

అమృతరావు ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

నిరుద్యోగులను అభివృద్ధి పరచడం, విశాఖ ఉక్కుఫ్యాక్టరీ పనులను ఎరిశీలించడానికి, మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించటానికు ప్రధానికి కృతజ్ఞత తెలుపుతున్నాను.

కేంద్రమంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం వినడానికి నేను అఖిలాంధ్ర ప్రజాభీష్టంతో పాటు నేను ఆత్రుతగా యెదురు చూస్తున్నాను. ఆ నిర్ణయం విన్నాక దీక్ష విరమణను ఎరిశీలించగలిగుతాను'

కేంద్రమంత్రివర్గ ఉపసంఘ నియామకానికి సంబంధించి విశాఖ ఉక్కుకర్మాగారం అఖిలపక్ష కార్యావరణ సమితి ప్రధానికి యీ క్రింది విధంగా తంతిచ్చాయి.

విశాఖ ఉక్కుఫ్యాక్టరీ సమస్యను ఎరిశీలించడానికి మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించడం అనవసరం

1968లోనూ 1965 లోనూ, దూరదృష్టితో నిర్వివాదమైన నిర్ణయాలు చేశారు అందువల్ల యింకొకసారి యీ సమస్యను ఎరిశీలించవలసిన ఉపసంఘం యేర్పాటు చేయడం అవసరంలేదు.

విశాఖపట్నంలో ఉక్కుఫ్యాక్టరీ యేర్పాటు చేస్తామని ప్రకటన యిస్తేనే అమ్మారావు జీవితాన్ని రక్షించగలరు, లేకపోతే ఎరిస్థితిని రక్షించలేరు.

విద్యార్థుల నిరవధికసమ్మె

నేటికి మూడురోజులుగా విద్యార్థులు నిరవధిక సమ్మె కొనసాగుతున్నది.

అన్ని విద్యా సంస్థలు, కుకాణాలు, హోటళ్లు, సినిమా హాళ్లు మూసివేశారు కేంద్ర ప్రభుత్వం యీ విషయమై స్వేచ్ఛంతమైన ప్రకటన యిచ్చేంతవరకు నిరవధిక సమ్మె కొనసాగించాలని విద్యార్థులు కృష్ణా జిల్లా సంఘటన నిశ్చయించింది.

20 పౌనుల బరువు తగ్గుదల

అక్టోబరు 15 నుండి నిరాహారదీక్ష జరుపుతున్న శ్రీ అమృతరావు 20 పౌనులు బలం కోల్పోయారు

ఆయన చాలా బలహీనంగా వున్నారని అధికారులు విశాఖపట్నంలో ప్రకటించారు.

ప్రధానికి విద్యార్థుల శ్రీముఖం

ఈ నెల చివరకల్లా ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించే విషయమై నిర్ద్వంద్వమైన ప్రకటన యివ్వకపోతే, తర్వాత జరిగేసంఘటనలకు తాము బాధ్యులమౌతామని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి, రాష్ట్రపతి ముఖ్య మంత్రికి శ్రీముఖాలు జారీ చేశారు.

రాష్ట్ర మంత్రివర్గ రాజీనామా

ఎస్.ఎస్.వి.డిమి-లు

హైద్రాబాద్, అక్టోబరు 29

ఆంధ్రప్రదేశ్‌కు ఆయిదవ ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పటంలో వాస్తవికంగా ఎదురైన రాష్ట్ర మంత్రివర్గం ఆంధ్ర రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు వెంటనే రాజీనామా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్ర యస్. యస్ పి. అధ్యక్షులు, శాసనసభ్యులూ అయిన శ్రీయుత కె.ఆర్ శర్మ, అఖిలభారత యస్. యస్ పి. కార్యవర్గ సభ్యులు శ్రీ బద్రివిశాల్ పిట్టీ నేడిక్కడ సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

ఎరిస్థితులు తీవ్ర రూపం ధరిస్తున్నాయనే నాస్తికాన్ని ఇప్పుడైనా కేంద్ర ప్రభుత్వం గుర్తించడం చేయవలసిందని వారు అమ్మప్రకటనలో పేర్కొన్నారు సమస్య ఎరిశీలనకు ప్రధానిమంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించటం సమస్యా పరిష్కారాన్ని వాయిదా వేసేందుకు ఉద్దేశించింది మాత్రమేనని వారు ఆ ప్రకటనలో స్పష్టం చేశారు

ఇటువంటి రాష్ట్రాల పట్టికి కారణంగా ఈ సమస్యను గత మీటింగ్ సంవత్సరాలుగా దాటవేయటం జరుగుతున్నదని వారా సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి ప్రకటన

హైద్రాబాద్, అక్టోబరు 29

విశాఖలో ఉక్కు ఫ్యాక్టరిని నిర్మించాలన్న నిర్ణయానికి సంబంధించి నేటి సాయంత్రం 6 గంటలకు మిత్రి ప్రధాన మంత్రితో టెలిఫోన్ సంభాషణ జరిపినట్లు ప్రధాన మంత్రి యీ విషయమై చాలా సానుభూతిగా వున్నారనీ ఊరుగా ఈ రోజు రాత్రి తాము ఒక ప్రకటన యిస్తానని అనగు తెలియజేశారని ఆ నిర్ణయం అనుకూలంగానే వుండగలదని, తాను ఆశిస్తున్నానని రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడొక ప్రకటన యిస్తూ తెలిపారు తాము రేపు ఢిల్లీ వెళుతున్నానని కూడా తెలిపారు.

కామరాజ్‌తో ఆంధ్ర మంత్రుల మంతనాలు

మద్రాసు, అక్టోబరు 29

కేంద్ర పరిశ్రమలమంత్రి డి సంజీవయ్య నిన్న కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్‌నాడార్‌తో కలిసి ఒక గంటసేపటికి పైగా సంభాషణ జరిపారు కేంద్ర కాంగ్రెస్ అధ్యక్షుడు గత రాత్రి ఆంధ్ర మంత్రి కె రఘురామయ్య, ఆంధ్ర మంత్రులు ఎమ్మెల్యే పి సి సుబ్బారెడ్డి వీరి వెంట వున్నారు

తాము ఆంధ్రరాష్ట్రంలో ఎదుర్కొన్న బాధలను కామరాజ్‌తో పంచుకున్నారు శ్రీ సంజీవయ్య విలేకరులకు చెప్పారు

తిరువంతపురంలో ఆదివారం కేరళ రాష్ట్రపతి పాలన వి

భారత-రష్యా వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

కలకత్తా, అక్టోబరు 21

నవంబరు 27 వ తేదీన భారత - రష్యా వెయిట్ లిఫ్టింగ్ పోటీ బొంబాయిలో జరుగుతుందని భారత వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ కార్యదర్శి కలిగాంగ్లే నిన్న ఇక్కడ ప్రకటించాడు.

భారతదేశం తరపున ఈక్రింది ఏడుగురు సభ్యులు పాల్గొంటారు.

దాన్‌టమ్-యస్. కె. పాల్ (రైల్వేస్), వీరర్ - యమ్. యల్. ఘోష్ (సర్వీసెస్), లైట్-యల్. కె. దాస్ (రైల్వేస్), మిడిల్-ఎస్ ఎల్. సార్కస్ (రైల్వేస్), లైట్-హెవీ-పి. ఎస్. ఘోష్ (రైల్వేస్), మిడిల్ హెవీ-యం. సిల్‌వీర (మహారాష్ట్ర), హెవీ-బాల్‌బీర్‌సింగ్ (ఢిల్లీ).

భారతజట్టు మేనేజరుగా రైల్వేలకుచెందిన ఎ. డి. డెలాంగ్ ఉంటాడు. రష్యన్‌జట్టు నవంబరు 22 వ తేదీన వస్తుంది.

జూనియర్ నేషనల్ ఫుట్‌బాల్ చాంపియన్ షిప్ పోటీలు

బెంగుళూరు, అక్టోబరు 21

జూనియర్ నేషనల్ ఛాంపియన్ షిప్ ఫుట్‌బాల్ పోటీలో ఈ రోజు ఆంధ్రజట్టు క్వార్టర్ ఫైనల్సులో మధ్యప్రదేశ్ జట్టును 4.0 గోల్సుతో ఓడించి సెమీఫైనలుకు చేరింది.

12 వ నిమిషంలో పెరిమడిన్ మొదటి గోలును సంపాదించాడు. ఆట సగభాగానికి తర్వాతచేసిన మరొక గోలుతో స్కోరు 2.0 అయింది. ఆటముగియనికి వెంటర్-పార్శ్వపు పెరిమడిన్ ఒకగోలు. లెఫ్టు-అవుట్ మోహన్ చేసిన మరొక గోలుతోస్కోరు 4.0 అయింది.

పశ్చిమ జర్మనీ డెవిస్ కప్పు జట్టురాక

న్యూఢిల్లీ, అక్టోబరు 21

పశ్చిమ జర్మనీ డెవిస్ కప్పు జట్టులోని 5 గురు సభ్యులలో బన్‌జెల్ప, వీన్‌మాన్, హీనకెస్ (నాన్-ప్లేయింగ్ కెప్టన్) ఈ రోజు ఇక్కడికి వచ్చారు.

ఇర్డింగ్, ఎల్‌టెన్‌బ్రోట్ కొద్ది రోజులలో వస్తారని అనుకుంటున్నాడు.

నవంబరు 12, 13, 14 తేదీలలో ఇక్కడ జరుగనున్న డెవిస్‌కప్పు ఇండర్‌డోర్ సెమీ-ఫైనల్ పోటీలో వచ్చిన జర్మనీ - భారత దేశంతో ఆడవలసియుంది.

జాతీయ జూనియర్ వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ పోటీలు

కలకత్తా, అక్టోబరు 21

5 వ జాతీయ షిప్ జూనియర్ వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్, "భరత్‌కుమార్" దేహతత్వ పోటీలు నవంబరు 23 నుండి 27 వ తేదీ వరకు జరుగనున్నవని గాంగ్లే నిన్న ఇక్కడ ప్రకటించాడు.

సోవియట్ యూనియన్ వాలీబాల్ జట్టు భారత్ రాక

న్యూఢిల్లీ, అక్టోబరు 29

వచ్చేనెలలో సోవియట్ యూనియన్ వాలీబాల్‌జట్టు భారతదేశ సందర్శనార్థమై వస్తున్నారు. వారు నవంబరు 16 న భారత దేశంలో ఇక్కడ ప్రదర్శ పోటీ ఆడతారు.

పురుషుల, స్త్రీల జూనియర్స్ జాతీయ వాలీబాల్ చాంపియన్ షిప్ పోటీలు

హైద్రాబాద్, అక్టోబరు 27

పురుషుల, స్త్రీల మరియు జూనియర్స్ 15 వ జాతీయ వాలీబాల్ చాంపియన్‌షిప్ పోటీలు నవంబరు 2వ తేదీ నుండి ఇక్కడ లాల్‌బహదూర్‌శాస్త్రి స్టేడియంలో ప్రారంభం కానున్నవి.

పురుషుల పోటీలలో 18 రాష్ట్రాలకుగాను 15 రాష్ట్రాలు, స్త్రీల పోటీలలో 10 రాష్ట్రాలు, జూనియర్స్ పోటీలలో 7 జూనియర్ జట్లు ఈ చాంపియన్‌షిప్‌పోటీలలో పాల్గొంటున్నవి.

ఇంతవరకు మైసూరు రాష్ట్రంనుండి ఏ ఒక్కజట్టు ఈ పోటీలలో పాల్గొనలేదు. గత సంవత్సర పురుషుల పోటీలలో హైద్రాబాదుజట్టు, స్త్రీల పోటీలలో పంజాబ్ జట్టు గెలుచుకున్నవి.

జూనియర్స్ పోటీలు గత మూడు సంవత్సరముల నుండి జరపబడుటలేదు. అప్పాం ఈ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనుట యిదే ప్రథమం.

స్త్రీల, పురుషుల టెన్నిస్ పోటీలు

బ్యూనాస్, అక్టోబరు 21

టెన్నిస్ డబుల్స్ ఫైనల్సు స్త్రీలపోటీలలో నాన్‌సీరిబ్బి (అమెరికా) నార్మన్ చేలన్ (అర్జెంటీనా) అమెరికాకు చెందిన రోడ్‌మెరీ కాన్‌స్టన్స్, స్పీడన్‌కు చెందిన ఇన్‌గ్రిడ్ లాఫ్‌డాల్‌యార్న్‌ను 6-4 స్కోరుతో ఓడించారు.

కుమారి రిబ్బీ, కుమారి చేలన్‌లు రేపు జరుగనున్న సింగిల్స్ పోటీలో పాల్గొంటారు.

పురుషుల సెమీ-ఫైనల్స్ సింగిల్స్ పోటీలో అమెరికాకు చెందిన క్లిఫ్‌రిబ్బీ, టెన్నిస్ రాల్‌స్టన్‌ను 7-9: 0-6: 6-4. 6-1: 7-5 స్కోరుతో ఓడించాడు.

అమెరికన్ టెన్నిస్‌కప్పు ఆటగాడు ఆర్థర్ ఆష్, బ్రెజిల్‌కు చెందిన జాన్‌సాక్‌కు జరుగుతున్న పోటీ చీకటివడి వెలుతురు లేనందువలన ఆట ఆగిపోయింది. ఆట ఆగినప్పటికి కాక్ 4-0. 4-6. 6-4, 6-4. 5-3 స్కోరును సంపాదించాడు.

కచ్చులూరు హత్యకేసు

రాజమండ్రి, అక్టోబరు 23

తూర్పుగోదావరిజిల్లా రంపచోడవరం తాలూకా కచ్చులూరు గ్రామం కొట్లాట సంబర్భంలో శ్రీ పొడివిరెడ్డి సత్యమూర్తి 26 తేదీన చోడవరం మేజస్ట్రేటు వద్ద ఒక కేసులో హాజరైన సందర్భంలో అర్జీపు చేశాడు. అదే తేదీన రెండవవార్డు సీటుహాదా చోడవరం మేజస్ట్రేటువద్ద హాజరుచేసినట్లు తెలిసింది. (వి. పి)

రేపు కార్మికులకు ప్రభుత్వం చేసిన ఘోర అన్యాయం

ఇంద్రజిత్‌గుప్తా విమర్శ

మద్రాసు, అక్టోబరు 27

బోనస్ చట్ట పరిధిసుంచి. పోర్టు, డాక్ కార్మికుల్ని మినహాయించటంద్వారా కేంద్ర ప్రభుత్వం వారికి ఘోర అన్యాయం చేసిందని పార్లమెంటు సభ్యులు శ్రీ ఇంద్రజిత్‌గుప్తా ఈరోజు విమర్శించారు.

పోర్టు, డాక్, వాటర్ ట్రాంట్ కార్మికుల అఖిలభారత సమాఖ్య రెండవ మహాసభల శ్రీ గుప్తా అధ్యక్షతవహిస్తూ, మాట్లాడుతూ ప్రణాళిక చివరకు దేశంలోని వివిధ రేవుల్లో 5.9 కోట్ల టన్నుల సరకులు ఎగుమతి దిగుమతి సాధ్యమయితే 1970-71 నాటికి 9.5 కోట్ల టన్నులకు పెంచాలనే లక్ష్యమని. కార్మికులపై ప్రభావంగా పనిభారాన్ని హెచ్చించటం ద్వారానే ఈలక్ష్యసాధన సాధ్యం గావించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లున్నదని అన్నారు. కార్మికులపై పనిభారాన్ని పెంచితే అందుకు తగ్గప్రతిఫలాన్ని రాబట్టకుండా ఉండకోవటం జరిగిందని, ఆయన స్పష్టం చేశారు.

వేలాది కార్మికుల్ని క్యాజువల్ పనివారుగానో, తాత్కాలిక పనివారుగానో ఏండ్లతరబడిపుంచటం జరుగుతున్నదని చెప్పారు.

ఎగుమతి, దిగుమతి పనుల నిర్వహణకు ఆటోమేషన్ పద్ధతిని ప్రవేశపెట్టడం వేలాది కార్మికుల నిరుద్యోగం పాలు కాగలదని చెప్పారు.

కార్మికుల్ని, పోర్టుట్రస్టు, డాక్ ప్రయివేటు స్టీవడోర్సు - యిలా విభజించటం అక్రమమని పేర్కొన్నారు.

పోర్టు డాక్ కార్మికులకు ఇటీవల ఇచ్చిన 4 రూపాయల తాత్కాలిక భృతి ఏ మాత్రం చాలదని మహాసభను ప్రారంభిస్తూ శ్రీమతి పార్వతీకృష్ణన్ అన్నారు.

సమాఖ్యను కేంద్ర ప్రభుత్వం గుర్తించాలని కోరారు.

సైగాన్ మంత్రివర్గ సంక్షోభం

మరొక మంత్రి నిష్క్రమణ

సైగాన్, అక్టోబరు 29

దక్షిణ వియత్నాం ఆర్థిక మంత్రి ట్రాంగ్‌థాన్ నేడు మంత్రివర్గం నుండి నిష్క్రమించడంతో సైగాన్ మంత్రివర్గంలో గత మాసం రోజులుగా ఏర్పడిన సంక్షోభం పరాకాష్టకు చేరుకుంది.

థాన్ రాజీనామాతో ఈమాసం రోజుల్లోనే ఇద్దరు మంత్రులు సైగాన్ మంత్రివర్గానికి ఉద్వాసన చెప్పారు.

థాన్‌సైగాన్‌మంత్రివర్గంలోమూడుపదవులు ఆర్థికమంత్రిత్వశాఖను నిర్వహించారు. 10 రోజులక్రితం ఈయన మరో అరుగురు మంత్రులతోపాటు రాజీనామా యిచ్చారు. వియత్నాం సమస్యపై పనిలేని సభ ముగిసే వరకూ పదవిలో వుండవలసినదని ఒత్తిడి తెచ్చిన వలితంగా ఆయన తన పదవిలో వున్నారు.

ప్రస్తుతం ఆయన స్థానంలో ప్రధానికి సహాయపడుగా వున్న ట్రాంగ్‌థైటూన్ నియమింపబడ్డారు.

బొంబాయి నగరంలో వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాదాలపై దర్యాప్తు జరిపించేందుకు రాష్ట్ర హోం మంత్రి ఉత్తరువు జారీ చేశారు.

సైనిక చర్యలవల్లనే శాంతి సాధ్యమట

పరాకాష్ఠకు చేరిన జాన్సన్ యుద్ధోన్మాదం

కౌలాలంపూర్, అక్టోబరు 30

సైనిక చర్యలద్వారానే శాంతి సాధించబడుతుందంటూ అమెరికా అధ్యక్షుడు జాన్సన్ తన యుద్ధోన్మాదాన్ని నేడిక్కడ మరొక పర్యాయం నగ్నంగా ప్రదర్శించుకొన్నారు.

"సైనికవర్యకమ్యూనిస్టు దురాక్రమణను నిరోధించినప్పుడు యుద్ధంలో విజయం పొందడంతోపాటు శాంతి నైతం సాధించబడగలదని మలేషియా రుజువు చేసిందని జాన్సన్ నేడిక్కడ అన్నారు.

మలేషియా అనుసరించిన ఆదర్శం రష్యత్తువర్గులపట్ల అమెరికాకు ఆశకల్పిస్తున్నదని ఆయన అన్నారు.

మూడు రోజులపాటు థాయ్‌లాండ్ పర్యటనను ముగించుకొని జాన్సన్ నేడిక్కడికి వస్తున్న సందర్భంలో ఉపన్యసించడానికి జాన్సన్ తయారు చేసుకున్న ప్రకటనలో పై విధంగా పేర్కొన్నారు.

"మేము దేశంలో కమ్యూనిస్టు తిరుగుబాటును మీరు వీరోచితంగా అణచివేశారు. మీరు యుద్ధానికి సన్నకాలు వేసుకున్న తీరులోనే శాంతి కృషికి పథకం వేసుకున్నారు," అని ఆయన అన్నారు. దారిద్ర్యంనుండి విముక్తి చేయగల స్వేచ్ఛా, సౌభ్యవంతమైన దేశాన్ని నిర్మించడానికి మలేషియా ప్రారంభించిందని ఆయన ప్రశంసించారు.

" ఈ విషయంలో మీరు సాధించినది, నేడు వియత్నాంలో మేము కొనసాగిస్తున్న పోరాటానికి అత్యధిక ప్రాధాన్యం గలదిగా వుంటుంది" అని అన్నారు.

అమెరికాలాగే మలేషియా పైతం అనేక రాష్ట్రాల సమాఖ్య అనీ. ఇవి అన్ని ఒక వ్యక్తుల బ్రిటన్ పలనలుగానే వున్నవనీ, అనాడే అమెరికాలాగే మలేషియా విభిన్న జాతులు, వివిధ మత సంప్రదాయాలు, వివిధ సాంస్కృతుల సమ్మేళనంగల దేశమని అందువల్ల మలేషియాను గురించి జాన్సన్ పూర్తిగా అర్థం చేసుకొన్నట్లు భావిస్తున్నవని ఆయన అన్నారు.

థాయ్‌లాండ్‌కు అమెరికా సైనిక సాయం హెచ్చింపు

బ్యాంకాక్, అక్టోబరు 27

థాయ్‌లాండ్‌కు అమెరికా సైనిక సాయాన్ని ఈ ఆర్థిక సంవత్సరంలోనే మూడో వంతు పెంచుతున్నట్లు జాన్సన్ ఇక్కడ ప్రకటించారని ఆయన సన్నిహిత వర్గాలవారు చెప్పారు.

ఇక్కడ ప్రభుత్వభవనంలో థాయ్‌లాండ్ ప్రధానితోనూ తదితర మంత్రులతోనూ ఒక గంటపాటు జరిపిన సమావేశంలో జాన్సన్ ఈ విషయాన్ని ప్రకటించారని వారు చెప్పారు.

అమెరికా సైనిక సహాయం హెచ్చించడానికి అంగీకరించినదని థాయ్ ప్రధాని పాత్రికేయులకు వెల్లడించారు. కాని వివరాలు చెప్పడానికి ఆయన నిరాకరించారు. ఈ హెచ్చింపుతో థాయ్‌లాండ్‌కు అమెరికా అందచేస్తున్న సైనిక సాయం 6 కోట్ల డాలర్ల మేరకు ఉండగలదని భావించబడుతున్నది.

థాయిలాండ్ వర్యలన ముగింపు సందర్భంగా జాన్సన్ నేడు అనేకమంది థాయ్ ప్రభుత్వ నాయకులను కలుసుకొన్నారు. థాయ్‌లాండ్ విశ్వవిద్యాలయం ఆయనకు గౌరవ పట్టం సమర్పించింది.

యుద్ధోన్మాది శాంతి ప్రవచనం

ఈ సందర్భంలో జాన్సన్ ప్రసంగిస్తూ వియత్నాంలో యుద్ధాన్ని విరమించి శాంతి సంప్రదింపులకు రావలసిందిగా హానోయ్‌కు విజ్ఞప్తి చేశారు. వియత్నాంలో యుద్ధాన్ని అంతం చేయాలని ప్రకటించారు.

"మన ఆయుధాలను క్రిందపెట్టి శాంతి సంభాషణలకు ఉపక్రమిద్దాం అని నేను హానోయ్ నాయకులకు విజ్ఞప్తిచేస్తున్నాను.

మారణ హోమాన్ని విసర్జిద్దాం. జీవన లక్ష్యాలను చేపడదాం. ఈ మారణగొందాలు మానవ సంతతికి సౌభాగ్యాన్ని చేకూర్చే కృషిప్రారంభిద్దాం." అంటు దయ్యాలు చేదాలువల్లింపని రీతిగా జాన్సన్ శాంతిప్రవచనాలు చేశారు.

వియత్నాం సమస్యపై శాంతి సభకు బర్మాఆహ్వానం

మనీలా, అక్టోబరు 29

వియత్నాం శాంతిసమస్యపై మరో సభను రంగూన్‌లో జరపడానికి బర్మా ఆహ్వానించిందని పిలిప్పీన్సు విదేశాంగ మంత్రిత్వశాఖ కార్యదర్శి నేటిరాత్రి ఇక్కడ చెప్పారు.

వియత్నాం సమస్యపై అఖిలపక్ష సభను రంగూన్‌లో జరపవలసినదిగా జర్మనీ ఆహ్వానించిందన్న వార్తలపై వ్యాఖ్యానించవలసినదిగా పాత్రికేయులు కోరగా ఆయన ఈ విధంగా చెప్పారు.

ఆయన ఈ విషయంలో బర్మా, అమెరికా దాని ఉపగ్రహ రాజ్యాలనూ, ఉత్తర వియత్నాం ప్రభుత్వానికి మధ్య నిష్పాక్షికమైన మధ్యవర్తి పాత్రను వహించడానికి సిద్ధంగా లేదని పిలిప్పీన్సు ప్రభుత్వ వర్గాలవారు భావిస్తున్నారు.

సోవియట్‌కు మద్రాసు "ఇస్కాన్" ప్రతినిధివర్గం

మద్రాసు, అక్టోబరు 21

భారత-సోవియట్ సాంస్కృతికసంఘం మద్రాసుశాఖ తరపున మద్రాసులో కూడిన ఒక ప్రతినిధివర్గం సోవియట్ - భారత సాంస్కృతిక సంబంధాలసంఘం తుర్కుమెనిస్తాన్‌శాఖ ఆహ్వానాన్ని పురస్కరించుకొని నిన్న ఇక్కడనుండి బయలుదేరింది.

ఈ ప్రతినిధివర్గంలో మద్రాసు నగరశాఖ తరపున శ్రీ యం. కృష్ణమాచారి తిరుపూరు శాఖనుండి శ్రీ ఎస్. ఆర్. కృష్ణన్, సేలం శాఖనుండి శ్రీ జి. దేశికన్‌గార్లు వున్నారు.

వీరు ఢిల్లీనుండి నవంబరు 4 వ తేదీన బయల్దేరి మాస్కోకు వెళతారు. మాస్కోలో నవంబరు 7 వ తేదీన జరుగనున్న మహత్తర అక్టోబరు విప్లవం 41 వ వార్షికోత్సవాలను ఈ ప్రతినిధివర్గం తిలకిస్తుంది.

ఈ ప్రతినిధివర్గ సభ్యులు మాస్కోలోని ముఖ్యప్రదేశాలను సందర్శించిన తరువాత తుర్కుమెనిస్తాన్‌కు వెళ్లతారు. అక్కడ వీరు వివిధ ప్రాంతాలను సందర్శించడమేగాక, పలువార్యక్రమాలకు హాజరవుతారు.

వియత్నామ్‌లో

అమెరికా సైనికులపై గెరిల్లా దాడుల ఉధృతి

3 హెలీకాప్టర్ల విధ్వంసం; అమెరికన్ సైనికబలగాలకు భారీనష్టం

సైగాన్, అక్టోబరు 29

దక్షిణ వియత్నాం మధ్య పీఠభూముల్లో కొత్తగా దిగిన అమెరికా సైనిక బలగాలపై వియత్నాం గెరిల్లా దళాలు భారీ ఎత్తున దాడులు జరిపి తీవ్రనష్టం కలిగించాయి.

ఈ పోరాటంలో గెరిల్లాలు కాల్పులు జరిపి మూడు అమెరికా హెలీకాప్టర్లను కూల్చివేశారు

ఈ హెలీకాప్టర్లలోఉన్న అమెరికా సైనికులు భారీఎత్తున మరణించారని చెప్పబడుతున్నవి.

అమెరికా 4 వ డివిజన్‌కు చెందిన కొత్త సైనికబలగాలు గత 24 గంటల్లో ఈ ప్రాంతంలోమోహరించాయి. వీరిపైగెరిల్లాలు మరణపాశములు, గ్రెనేడ్లు, మోర్టార్లతో బదు పార్లు భారీఎత్తున దాడులు జరిపి విపరీతనష్టం కలిగించారు.

ఈ దాడులుచేసినవి ఉత్తర వియత్నాం సైనికులైనట్లు అమెరికన్ సైనిక ప్రతినిధి చిత్రిస్తున్నారు.

దీనిలో హతులైన అమెరికా సైనిక బలగాలు "గామ్" సైనిక స్థావరంలోని బి-52 యుద్ధ విమానాలను హడావుడిగా ఈ ప్రాంతానికి తరలిస్తున్నారు.

సైగాన్ మధ్యంలో గెరిల్లా దాడి

సైగాన్ సమీపంలో నిన్న గెరిల్లాలు మందు పాతరలను ప్రేల్చివేసిన పతంగా ఇద్దరు అమెరికా సైనికులు మరణించారని అమెరికా సైనిక ప్రతినిధి చెప్పారు

ఈ ప్రేలుళ్ళు సైగాన్ నగర మధ్యంలో జరిగిందని, దనిపోయిన వారు గాక మరో 18 మంది అమెరికన్ సైనికులు గాయపడ్డారనీ ఈ ప్రతినిధి చెప్పారు. ఈ ప్రేలుళ్ళ వల్ల ఆయుధ శకలాలు ఒక మైలు దూరం పాటు వ్యాపించాయని ఆయన అన్నారు.

బాన్ ప్రభుత్వ పతనం తప్పదా?

బాన్, అక్టోబరు 21

పశ్చిమ జర్మనీ మిశ్రమ ప్రభుత్వంలో వచ్చిన చీలికలను గురించి చర్చించడానికి ఛాన్సలర్ ఎర్హార్డు నాయకత్వానగల క్రిస్టియన్ [illegible] సమావేశం జరుగింది.

ఎర్హార్డు ప్రభుత్వానికి దేశంలో రాజకీయంగా విషమ పరిస్థితి ఎదురైంది. ఎర్హార్డు ప్రభుత్వం ప్రతిపాదించిన బడ్జెట్‌ను పార్లమెంటు ఎగువసభ నిన్న తిరస్కరించిన విషయం పాఠకులకు విదితమే. ఈ బడ్జెట్‌కు విరసనగా ప్రభుత్వంలోని నలుగురు డెమొక్రటిక్‌పార్టీ మంత్రులు నైతిక వాకౌట్ చేశారు. ఈ బడ్జెట్ పార్లమెంటు ఆమోదం పొందుతుందనే ఆశలేదు. ఏమైనప్పటికీ ఛాన్సలర్ ఎర్హార్డు తన ప్రభుత్వాన్ని కొనసాగించాలనే తలపుతోనే వున్నట్లు తెలుస్తున్నది.

నేడు జరిగిన క్రిస్టియన్ డెమొక్రటిక్ పార్టీ పార్లమెంటరీ నాయకుల సమావేశానికి ఎర్హార్డ్ హాజరుకాలేదు. నవంబరు 6 వ తేదీన రాష్ట్రాల్లో జరిగే ఎన్నికలలో తన పార్టీకి మెజారిటీ సంపాదించాలనే ఉద్దేశంతో నేటి ఉదయమే ఎన్నికల ప్రచారానికై బాన్‌నుండి బయలుదేరి వెళ్ళారు.

అలీన రాజ్యత్రయసభ ప్రకటనలో బహిరాసత

శ్రీ సంబూద్రిపాద్ విమర్శ

కండీమండీ, అక్టోబరు 21

అలీన రాజ్యత్రయ వాయకుల సభ విడుదలచేసిన సంయుక్త ప్రకటనలో, వియత్నామునుండి విదేశ సైన్యాల ఉపసంహరణ అనే భాగం యేమంత సంతృప్తికరంగాలేదు అని మార్క్సిస్టుకమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ సంబూద్రిపాద్ నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో విమర్శించారు.

వియత్నాంలో ప్రస్తుత పరిస్థితికి బాధ్యత యాదృచ్ఛా అమెరికాదేనని నిశ్చర్యగా చెప్పవుండవలసింది అని ఆయన అన్నారు.

ఒక విలేకరి అడిగిన మరో ప్రశ్నకు జవాబిస్తూ, భారతదేశం అణుబాంబు తయారు చేసుకోవడానికి సూత్రప్రాయంగా తమపార్టీకి ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. అయితే అందుకోసం విదేశాలపై ఆధారపడవలసే స్థితి పూర్తిగా అంతంకావాలని ఆయన అన్నారు.

చైనామీద రెడ్‌గార్డులను తయారు చేయాలని తమపార్టీ అనుకోవడం లేదుఅనీ అలాంటిది భారతదేశంలో జరిగేది కాదని ఆయన అన్నారు.

వచ్చే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్‌సు అధికారంనుంచి వైదొలగించేందుకు ప్రతిపక్షాల ఐక్యసంఘటన ఒక్కటే మార్గమని ఆయన చెప్పారు. స్వతంత్ర, జనసంఘంతో మినహా మిగతా అన్ని పక్షాలతో మా ఎన్నికల సర్దుబాట్లు తమ పార్టీ సిద్ధమే నన్నారు.

పంజాబ్ ప్రత్యేకత

పంజాబ్‌లో కాంగ్రెస్‌ను ఎదుర్కొవాలంటే కేవలం వామపక్ష పార్టీల ఐక్య సంఘటనకు బలం సరిపోదు. అందుకని అక్కడ ఐక్యసంఘటనలో సంత్ ఫతేసింగ్ అకాలీదళాన్ని కూడా చేర్చుకోవలసి వుంటుంది. అని శ్రీ సంబూద్రిపాద్ వివరించారు.

కేరళలో ఐక్యసంఘటన ప్రగతి

శ్రీ గోపాలన్ వివరణ

అమృతసర్, అక్టోబరు 21

కాంగ్రెస్‌ను ఓడించేందుకు కమ్యూనిస్టు పార్టీతో ఎన్నికల సర్దుబాట్లు చేసుకోవడానికి తమకు అభ్యంతరం ఏమీలేదు మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

అయితే తాము వారిని నిజమైన కమ్యూనిస్టులనుకోమనీ, రివిజనిస్టులనే భావిస్తామని ఆయన అన్నారు.

కేరళలో కాంగ్రెస్ ఓటమి భాయం. రాష్ట్రశాసనసభస్థానాల విషయం 7 ప్రతిపక్ష పార్టీల మధ్య సర్దుబాట్లు యిందుమించు పూర్తిఅయినవి. పార్లమెంటరీ స్థానాల విషయం నవంబరు 7 వ తేదీన తిరిగి సమావేశములు జరుగనున్నవి అని ఆయన వెల్లడించారు.

దినేశ్‌సింగ్‌తో నాగా ప్రతినిధివర్గాల చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబరు 23

దుదాసీలు లేనందున ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకు రహస్య నాగా ప్రతినిధివర్గానికి ఈరోజు జరగవలసిన సమావేశం జరగలేదు. ఈ ప్రతినిధివర్గం ప్రధాన మంత్రిని రేపటిసాయంత్రం కలుసుకుంటారు.

ఈ ప్రతినిధి వర్గంలోని ముగ్గురు విదేశాంగ మంత్రులు సహాయమంత్రి దినేష్ సింగ్‌ను, దేశీయ వ్యవహారాల సహాయ మంత్రి జైపాల్ రెడ్డిని కలుసుకున్నారు ఈ రోజు పురుషుల ఈసమావేశం 90 నిమిషాలపాటు జరిగింది. ఈసమావేశం నిష్కపటమైన, స్నేహపూరిత వాతావరణంలో జరిగిందని, ఉపయోగకరమైన అభిప్రాయ మార్పిడి జరిగిందని అధికార ప్రతినిధి తెలియజేశారు.

నాగా ప్రతినిధివర్గం ఈ సాయంత్రం గాని లేక రాత్రికిగాని మరి ఇద్దరి మంత్రులను కలుసుకోవచ్చు.

కాన్సర్‌గోడ్ సమస్య

శోకదినానికి కేరళ విద్యార్థి కాంగ్రెస్ పిలుపు

ఎర్నాకుళం, అక్టోబరు 23

మైసూర్, మహారాష్ట్ర సరిహద్దు వివాదంతోపాటు కాసర్‌గోడ్ సమస్యపైగూడా ఏక వ్యక్తి కమిషన్‌ను ఏర్పాటుచేయాలన్న కేంద్రప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా కేరళ విద్యార్థి కాంగ్రెస్ నవంబరు 1 వ తేదీన శోకదినం జరుపుటకు పిలుపు నిచ్చింది.

కాలేజీలు, పాఠశాలలకు హాజరవుతున్న విద్యార్థులు, ప్రభుత్వ కార్యాలయాలలోను యితర సంస్థలలోను పనిచేయుచున్న ఉద్యోగులు, మిగతా ప్రజానీకం మొత్తం నల్ల బాడ్జీలను ధరించాలని, పబ్లిక్ రవాణా వాహనాలమీద, వ్యాపార సంస్థలమీదను, పబ్లిక్ ప్రైవేటు భవనాల మీదను నల్లజెండాలను కట్టాలని ఈరోజు యిక్కడ జరిగిన రాష్ట్ర విద్యార్థికాంగ్రెసు కార్యవర్గం కోరింది.

కేరళ విద్యార్థి కాంగ్రెస్ అధ్యక్షుడు వి. కె. సోమసుందర్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.

నవంబరు 1 వ తేదీన కేరళబంద్ జరపవలసినదిగా రాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ కార్యవర్గము లోగడ పిలుపునిచ్చింది. మాతృభూమి ప్రధాన సంపాదకులు ఐక్య కేరళ కమిటీ అధ్యక్షులు అయిన శ్రీ కె. పి. కేశవమేనన్ సంతోషాన్ని ఆ బంద్‌ను విరమించి అదేరోజున శోకదినం జరుపుటకు కార్యవర్గ సమావేశము నిర్ణయించింది.

ఈ సమస్యపై నిర్మాణయుతమైన చర్యలను తీసుకొనుటకై నవంబరు 12 వ తేదీన ఎర్నాకుళంలో అన్ని ప్రజాతంత్ర శక్తుల సభ్యుల ఏర్పరచాలని కేరళమేనన్ కోరారు.

ఈ సభ్యులు దుందుడుగానే నవంబరు 11 వ తేదీన రాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ కార్యకర్తల సభ్యులు జరిపి ఈ సమస్యపై విద్యార్థులపై ఇరిగి తెలియజేయాలని విద్యార్థి కాంగ్రెస్ తన ప్రకటనలో తెలియజేసింది.

విదేశాలకు ఏనుగుల ఎగుమతి

ఎర్నాకుళం, అక్టోబరు 29

అధిక విదేశమారక ద్రవ్యాన్ని సంపాదించుటకు మార్గంగా స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ తరపున విదేశాలకు దుసదేశం నుండి ఏనుగులను ఎగుమతి చేయబోతున్నట్లుగా ఇక్కడ అధికారరీత్యా ప్రకటించబడింది.

అక్టోబరు 31వ తేదీన కొచ్చిన్ రేవునుండి జెకోస్లొవేకియాకు స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌వారు 'లీనా' అనే ఒక ఏనుగును ప్రత్యేకంగా ఎగుమతి చేయబోతున్నారు.

కేరళ ప్రాంతీయ అడవులకు చెందిన ఈ 'లీనా' ఏనుగును రాష్ట్ర అటవీశాఖనుండి స్టేట్ ట్రేడింగ్‌కార్పొరేషన్‌వారుతీసుకున్నారు. కేరళ ప్రభుత్వ సహకారంతో ఎక్కువ ఏనుగులను విదేశాలకు ఎగుమతి చేయనున్నట్లు స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఈరోజు ఒక పత్రికా ప్రకటన విడుదల చేసింది.

మహారాష్ట్రలో కాంగ్రెస్‌తో ఎలాంటి పొత్తుపెట్టుకోం

రిపబ్లికన్‌పార్టీ నాయకుని ప్రకటన

నాగపూర్, అక్టోబరు 21

వచ్చే ఎన్నికల్లో రిపబ్లికన్‌పార్టీ మహారాష్ట్రలో కాంగ్రెస్‌తో ఎలాంటి ఎన్నికల పొత్తుగాని, కనీసం ఎన్నికల సర్దుబాటైనా నానరే చేసుకోబోదని అఖిలభారత రిపబ్లికన్‌పార్టీ పదవ కార్యకర్తల శ్రీ బి. డి. ఖోబ్రా నేడిక్కడ ప్రకటించాడు.

సాధ్యమైతే ప్రతిపక్షాలతో స్థానిక సర్దుబాట్లుచేసుకోవటంద్వారా ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ స్వతంత్రంగా పోటీ చేస్తుందని ఆయన చెప్పారు.

గత సోమవారం నాడు బొంబాయిలో రిపబ్లికన్‌పార్టీ, కేంద్ర పార్లమెంటరీబోర్డు సమావేశమైనప్పుడు పై విధంగా నిర్ణయం తీసుకోబడినట్లు ఆయన తన ప్రకటనలో తెలియజేశారు.

కేరళ ఎలక్ట్రిసిటీ బోర్డు యస్. యం. ఆర్ కార్మికుల సమ్మెయత్న విరమణ

తిరువనంతపురం, అక్టోబరు 23

ఎలక్ట్రిసిటీబోర్డు అధికార ప్రతినిధులకు, కార్మిక ప్రతినిధులకు మధ్య ఒప్పందం కుదిరిన కారణంగా, కేరళ ఎలక్ట్రిసిటీబోర్డు క్రింద పనిచేస్తున్న 2 వేల మంది యస్. యం. ఆర్. కార్మికులు తమ సమ్మె సంకల్పాన్ని విరమించుకున్నారు.

కార్మికుల ప్రతినిధులకు, కేరళ ఎలక్ట్రిసిటీ బోర్డు అధికారులకు మధ్య కుదిరిన ఒప్పందాన్నను సరించి ప్రతి యస్. యం. ఆర్. కార్మికునికి ఈ సంవత్సరం అక్టోబరు మాసం నుండి రు 22-50 పైసలు కరువు భత్యం చెల్లించ బడుతోందని. కరువుభత్యం జీవనవ్యయ సూచితో కలిపివేయబడుతుందని కార్మిక నాయకులు ప్రకటించారు.

ప్రమోషన్, దనిపోయిన కార్మికుని కుటుంబంలోని ఒకరికి ఉద్యోగవసతి కల్పించే సమస్య, పర్మనెంట్ ఉద్యోగులకు యిస్తున్న సౌకర్యాల కొనసాగింపు మొదలుగా గల సమస్యలపై బోర్డు అధికారులనుండి హామీలు లభించాయని కార్మిక నాయకులు ప్రకటించారు.

విద్యార్థి నాయకుల సమావేశం

బీహార్‌లో

నవంబరు 6, 7 తేదీల్లో

రత్నమ్ (మధ్యప్రదేశ్) అక్టోబరు 30

దేశంలోని వివిధ ప్రాంతాలలోని విద్యార్థి నాయకుల సమావేశం నవంబరు 6. 7 తేదీల్లో బీహార్‌లోని పూసాలో జరుగుతుందని. ఈ సభలో ఆచార్య వినోబాభావే ప్రసంగిస్తారని, సర్వోదయ వర్గాలద్వారా నేడిక్కడ తెలియవచ్చింది.

ఈ సమావేశంలో విద్యార్థి సమస్యలను చర్చించి, ఆరుసూత్రాల పరిష్కారానికి అవలంబించవలసిన పద్ధతులను గురించి యోచిస్తారని, ఈసమావేశాన్ని అఖిలభారత షాహ్‌పే